**అరటి రైతు దిగాలు**
- నిరాశాజనకంగా ధర
- దసరా, దీపావళి పైనే ఆశలు

3

PRAJASAKTI Regd.No. 15795/68

# ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 63 | విజయవాడ, గురువారం 3 అక్టోబర్2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Thursday 3 October 2024 | Rs

**నేటి నుంచి మహిళల టి20 టోర్నీ**

బంగ్లాదేశ్ x స్కాట్లాండ్ మ్యాచ్‌తో ప్రారంభం

మధ్యాహ్నం 3.30 గం॥ల నుంచి

8

స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో చీపురుపట్టి శుభ్రం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

# చెత్త పన్ను రద్దు

**మార్చి నాటికి ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి**

**మచిలీపట్నం వైద్య కళాశాలకు పింగళి వెంకయ్య పేరు**

**వచ్చే ఏడాది అక్టోబర్ నాటికి బందరు పోర్టు పూర్తి : సిఎం చంద్రబాబు**

**ప్రజాశక్తి- కలెక్టరేట్ (కృష్ణా)**

రాష్ట్రంలో గత ప్రభుత్వం విధించిన చెత్త పన్ను రద్దు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. వచ్చే మార్చి నాటికి మరుగుదొడ్లు లేని ఇళ్లకు మరుగుదొడ్లు నిర్మిస్తామన్నారు. మచిలీపట్నం వైద్య కళాశాలకు పింగళి వెంకయ్య పేరు పెడతామని తెలిపారు. బందరు పోర్టును వచ్చే ఏడాది అక్టోబర్ నాటికి పూర్తి చేస్తామన్నారు. కృష్ణా జిల్లాలో బుధవారం ఆయన పర్యటించారు. జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మచిలీపట్నం ఎజె కళాశాల ఆవరణలో జరిగిన 'స్వచ్ఛతా హి సేవా' కార్యక్రమంలో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పారిశుధ్య కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారితో కలిసి రోడ్డు ఊడ్చారు. మచిలీపట్నంలోని డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. కోనేరు సెంటర్ వద్ద డివైడర్లకు రంగులు వేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. బందరు పోర్టు నిర్మాణ పనులను పరిశీలించారు. టిటిడి కల్యాణ మండపంలో నిర్వహించిన ప్రజావేదిక సభలో, ఎజె కళాశాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు చెత్త పన్నును రద్దు చేస్తూ వచ్చే మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇకపై రాష్ట్రంలో ఏ మున్సిపాల్టీలోనూ చెత్త పన్ను వసూలు చేయొద్దని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం చెత్తపై పన్ను వేసింది తప్ప, చెత్తను సరిగా తొలగించలేదన్నారు. రాష్ట్రంలో 85 లక్షల టన్నులకుపైగా చెత్త పేరుకుపోయిందని, దీనిని ఏడాదిలో తొలగించాలని మంత్రి నారాయణను ఆదేశించామని తెలిపారు. చెత్త నుండి విద్యుత్తును ఉత్పత్తి చేసే ప్లాంట్లు మరిన్ని ఏర్పాటు మిగతా 7లో

## ఐరాస చీఫ్‌పై 'అవాంఛనీయ' ముద్ర

- దేశంలో ప్రవేశంపై నిషేధం
- ఇజ్రాయిల్ బరితెగింపు

**జెరూసలెం :** అమెరికా అండ చూసుకుని ఫాసిస్టు హిట్లర్‌లా చెలరేగిపోతున్న నెతన్యాహు ఇప్పుడు ఏకంగా ఐక్యరాజ్యసమితినే టార్గెట్ చేశారు. ఆ ప్రపంచ సంస్థ అధిపతిగా ఉన్న ఆంటానియో గుటెరస్‌ను 'పర్సనో నాన్ గ్రాటా' గా ప్రకటించి, తన దేశంలోకి ప్రవేశించడానికి వీల్లేదని హుకుం జారీ చేసింది. గుటెరస్‌ను అవాంఛనీయ వ్యక్తిగా పేర్కొంటూ ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి కాట్జ్ బుధవారం ఈమేరకు ఎక్స్‌లో ఒక పోస్ట్ పెట్టారు. తమ దేశంపై ఇరాన్ 'అసహ్యకరమైన దాడి'ని గుటెరస్ ఖండించలేదని, అందువల్ల ఆయనకు ఇజ్రాయిల్ గడ్డపై అడుగుపెట్టే అర్హత లేదు అని ఇరాన్ విదేశాంగ మంత్రి పేర్కొన్నారు. ఇది ఒక రకంగా ఐరాస చీఫ్‌ను అవమానించడమే.. మంగళవారం సాయంత్రం ఇజ్రాయిల్‌పై ఇరాన్ క్షిపణులతో దాడి చేయడాన్ని గుటెరస్ ఖండించలేదని అందుకే ఈ నిర్ణయం తీసుకున్న ట్లు తెలిపారు. మంగళవారం సాయంత్రం ఇరాన్ దాదాపు 180 బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. హమాస్ నేత హనియె, హిజ్బుల్లా చీఫ్ నస్రల్లా, ఇరాన్ అనుకూల సంస్థలను, వ్యక్తులను, అమాయక పౌరులను దారుణంగా ఊచకోత కోస్తున్న ఇజ్రాయిల్ ఇప్పుడీ యుద్ధంలోకి ఇరాన్‌ను లాగడం ద్వారా దీనిని ప్రాంతీయ యుద్ధంగా మార్చాలని చూస్తోంది. ఈ దుష్ట పన్నాగానికి ఐరాస చీఫ్ సహకరించడం లేదన్న ఆక్రోశంతో ఇజ్రాయిల్ ఈ నిషేధాన్ని విధించిందని పరిశీలకులు భావిస్తున్నారు. ఇష్టానుసారంగా చెలరేగుతున్న నెతన్యాహు దురాగతాలపై గుటెరస్ ఆందోళన వ్యక్తం చేయడం, కాల్పుల విరమణ గురించి పదే పదే నొక్కి చెప్పడం ఇజ్రాయిల్‌కు సుతరామూ ఇష్టం లేదు. గుటెరస్‌ను టార్గెట్ చేయడం ద్వారా ఈ ప్రపంచ సంస్థ ఉనికినే అది సవాల్ చేస్తోంది. మరో వైపు నెతన్యాహు లెబనాన్‌పై తీవ్ర స్థాయిలో దాడులకు తెగబడుతున్నాడు. తదుపరి లక్ష్యం ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీయేనని ప్రకటించాడు. ఇజ్రాయిల్‌పై క్షిపణుల దాడికి దిగడం ద్వారా ఇరాన్ పెద్ద తప్పిదమే చేసిందని నెతన్యాహు వ్యాఖ్యానించాడు. అమెరికా, ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధ విస్తరణ యత్నాలపై అరబ్బు దేశాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఇది ప్రాంతీయ యుద్ధానికి దారి తీసే ప్రమాదముందని హెచ్చరించాయి.

# కార్మిక విజయం

- దిగొచ్చిన విశాఖ ఉక్కు యాజమాన్యం
- కాంట్రాక్టు సిబ్బందిని తొలగించబోమని హామీ
- లేబర్ కమిషనర్ సమక్షంలో ఒప్పందం

కూర్మన్నపాలెం కూడలిలో జాతీయ రహదారిపై ఆందోళన నిర్వహిస్తున్న ఉక్కు కాంట్రాక్టు కార్మికులు

**ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)**

ఐక్యంగా పోరాడిన విశాఖ ఉక్కు కార్మికులు కీలక విజయం సాధించారు. ప్రైవేటీకరణలో భాగంగా కాంట్రాక్టు కార్మికులను భారీగా తగ్గించడానికి యాజమాన్యం చేసిన కుట్రను అడ్డుకున్నారు. వేలాదిమంది కాంట్రాక్టు సిబ్బందితో పాటు రెగ్యులర్ కార్మికులు రెండు రోజుల పాటు కదం తొక్కారు. వీరికి మద్దతుగా వివిధ కార్మిక, ప్రజా సంఘాలు కదిలాయి. కార్మికుల నినాదాలు, ఆందోళనలు, రాస్తారోకోలతో బుధవారం ఉక్కు నగరం మారుమ్రోగింది. వీరిని అదుపుచేయడానికి పోలీసుల సహాయంతో యాజమాన్యం చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఆందోళన మరింత తీవ్రమయ్యే సంకేతాలు కనిపించడంతో యాజమాన్యం బుధవారం సాయంత్రం దిగివచ్చింది. కార్మిక సంఘాలతో చర్చలకు సిద్ధపడింది. 'ఎవరినీ తొలగించం. అందరినీ విధుల్లో కొనసాగిస్తాం' అని లేబర్ కమిషనర్ సమక్షంలో రాతపూర్వకంగా ఒప్పుకుంది. దీంతో కార్మికుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఇదే స్ఫూర్తితో ప్రైవేటీకరణను అడ్డుకుంటామని, సెయిల్‌లో విలీనాన్ని సాధిస్తామని కార్మికసంఘాలు, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రకటించాయి.

**దిగొచ్చిన యాజమాన్యం ...**

కార్మికుల ఆందోళనలు పెద్దఎత్తున జరుగుతుండటంతో కార్మిక సంఘాలను యాజమాన్యం చర్చలకు పిలవక తప్పనిస్థితి ఏర్పడింది. బుధవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకూ లేబర్ కమిషనర్ సమక్షంలో స్టీల్‌ప్లాంట్ యాజమాన్యానికి, కాంట్రాక్టు కార్మిక సంఘాలకు మధ్య సుదీర్ఘ చర్చలు నడిచాయి. చివరకు దిగివచ్చిన యాజమాన్యం ప్రస్తుతానికి కాంట్రాక్టు కార్మికులను ఎవరినీ తొలగించబోమని, ఇప్పటివరకు ఆన్‌లైన్‌లో తొలగించిన 3700 మంది కాంట్రాక్టు కార్మికుల లేబర్ పాస్‌లను తిరిగి పునరుద్ధరిస్తామని, అలాగే సిస్టంలో బయోమెట్రిక్ డేటాబేస్‌ను కూడా పునరుద్ధరిస్తామని చెప్పింది. పాత పద్ధతిలోనే గేట్ పాస్‌లను కొనసాగించడానికి అంగీకరించింది. ఏడు రోజులలో అన్‌లైన్‌లో పునరుద్ధరణ ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపింది. ఈ చర్చల సందర్భంగా కార్మిక నేతలు మాట్లాడుతూ ఎవరికి అన్యాయం జరిగినా ఊరుకోబోమన్నారు. లేబర్ కమిషనర్ మహంతి మాట్లాడుతూ కార్మికుల ఉపాధి పరిరక్షణ, స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తి పెంపుదల వంటి అంశాలపై యాజమాన్యం దృష్టి సారించాలన్నారు. ఈ చర్చల్లో స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం నుంచి జిఎం (హెచ్‌ఆర్ )ఎన్.భాను, డిజిఎం ఎస్‌కె.కర్, కార్మిక సంఘాల తరుపున జి.శ్రీనివాస్, ఒబి.రావు కెపి.సుబ్రహ్మణ్యం, చట్టి నర్సింగరావు, మంత్రి రవి, నగేష్, శశిభూషణ్, ధనలక్ష్మి, బొడ్డు శివరాజేష్, యు.అప్పారావు, రామిరెడ్డి, పద్మనాభం పాల్గొన్నారు.

**ఉదయం నుండి ఉధృతంగా**

అంతకుముందు బుధవారం ఉదయం నుంచి కార్మికుల ఆందోళనలు ఉధృతంగా సాగాయి, . కూర్మన్నపాలెం కూడలిలో ఉదయం 10 గంటల నుంచి కార్మికులు జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. రోడ్డుపై బైఠాయించి పెద్దపెట్టున నినాదాలు చేశారు. దీంతో మూడు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు వచ్చి కార్మికులను తొలగించాలని చూసినా ఎవరూ వెనక్కితగ్గలేదు. ఈ క్రమంలో తోపులాట చోటు చేసుకుంది. కాంట్రాక్టు కార్మికులను మిగతా 7లో

# వరదలతో కరువు వెనక్కి!

- మండలాల ప్రకటనపై చర్చే లేదు
- సెప్టెంబర్‌తో ముగిసిన ఖరీఫ్
- ఉత్తరాంధ్ర, గ్రేటర్ రాయలసీమలో తీవ్ర వర్షాభావం
- లక్షల ఎకరాల్లో ఎండిన పంటలు

**ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి**

ఖరీఫ్ సీజన్ సెప్టెంబర్ నెలాఖరుతో ముగిసిన తరుణంలో కరువు మండలాల ప్రకటనాంశం ముందుకొచ్చింది. ఆగస్టు-సెప్టెంబర్‌లో అనూహ్య స్థాయిలో భారీ వర్షాలు, వరదలు ముంచెత్తడంతో కరువు విషయంపై ప్రభుత్వం ఇంకా దృష్టి సారించలేదని సమాచారం. వరద సాయంపై మల్లగుల్లాలు పడుతున్నందున ఇప్పుడప్పుడే కరువు వైపు సర్కారు చూసే పరిస్థితి లేదని చెబుతున్నారు. పై స్థాయిలో స్పందన లేకపోవడంతో జిల్లాలు, మండలాలు, క్షేత్ర స్థాయిలో అసలు చర్చే ఉత్పన్నం కాలేదని తెలుస్తోంది. కరువు మాన్యువల్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ నెలాఖరుకల్లా కరువు మండలాలను ప్రకటించాల్సి ఉంది. నిరుడు రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర వర్షాభావం ఉన్నప్పటికీ వైసిపి ప్రభుత్వం సకాలంలో స్పందించలేదు. చివరికి నెత్తిమీదికొచ్చాక అక్టోబర్ 31న ఆదరాబాదరగా కొన్ని మండలాలను ప్రకటించి చేతులుదులుపుకొంది. ఈ సంవత్సరం కూడా ఖరీఫ్ పంటల సాగు చేపట్టే కీలక దశలో పలు జిల్లాలు, మండలాల్లో తీవ్ర వర్షాభావం ఏర్పడింది. ప్రకాశం నుంచి రాయలసీమ వరకు జులై, ఆగస్టు మాసాల్లో చినుకు పడక, డ్రైస్పెల్స్ (వర్షానికి వర్షానికి మధ్య అంతరం) ఏర్పడి వేసిన పంటలను మాడ్చేశాయి. ఆగస్టు చివరిలో, సెప్టెంబర్ మొదట్లో భారీ వర్షాలు కురిసినప్పటికీ అంతకుముందే పరిస్థితి చేయిదాటిపోయి పంటలు చేతికి రాలేదు. కొత్తగా సాగు చేపట్టడానికి అవకాశం చిక్కలేదు.

**వారాలపాటు చినుకు లేదు**

ఈ తడవ నైరుతి రుతుపవనాలు కాస్త ముందే రాష్ట్రానికొచ్చినప్పటికీ జులై, ఆగస్టులో వాటి కదలిక స్తంభించింది. అల్పపీడనాలు, ద్రోణులు సైతం అంతగా ప్రభావం చూపలేదు. జులైలో రాష్ట్రంలో సగటున కురవావల్సిన సాధారణ వర్షం కంటే 61 శాతం ఎక్కువ కురిసింది. జులైలో 12.9 శాతం ఎక్కువ వర్షం పడినప్పటికీ 113 మండలాల్లో డ్రైస్పెల్స్ నెలకొన్నాయి. శ్రీకాకుళం 16, విజయనగరం 1, మన్యం 5, అల్లూరి 2, అనకాపల్లి 1, ఎన్‌టిఆర్ 1, గుంటూరు 3, బాపట్ల 3, పల్నాడు 4, ప్రకాశం 5, కర్నూలు 1, నంద్యాల 4, అనంతపురం 17, శ్రీసత్యసాయి 9, కడప 19, అన్నమయ్య 7, చిత్తూరు 5 మండలాల్లో డ్రైస్పెల్స్ వచ్చాయి. ఆగస్టులో రాష్ట్రంలో సగటున 3 శాతం ఎక్కువ వర్షం కురిసినప్పటికీ ఆ నెలలో 234 మండలాల్లో సింగిల్ డ్రైస్పెల్, పది మండలాల్లో డబుల్ డ్రైస్పెల్ ఏర్పడ్డాయి. శ్రీకాకుళం 15, విజయనగరం 9, మన్యం 5, అల్లూరి 3, విశాఖ 8, అనకాపల్లి 10, తూర్పుగోదావరి 1, మిగతా 7లో

## పూణెలో కూలిన హెలికాప్టర్

- ముగ్గురు మృతి

**పుణె :** మహారాష్ట్రలోని పూణేలో ఒక హెలికాప్టర్ కూలిన ఘటనలో ముగ్గురు చనిపోయారు. ముంబయిలోని జుహుకు వెళ్లడానికి పూణేలోని ఆక్స్‌ఫర్డ్ గోల్ఫ్‌కోర్సు హెలిప్యాడ్ నుంచి బుధవారం ఉదయం 6:45 గంటలకు టేకాఫ్ అయిన క్షణాల్లోనే బవ్దాన్‌లోని కొండల ప్రాంతంలో సదరు హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో భారత వాయుసేనకు చెందిన రిటైర్డ్ పైలెట్లు పరంజీత్ సింగ్, గిరీష్‌కుమార్ పిళ్లై, నావికా దళానికి చెందిన రిటైర్డ్ ఇంజనీర్ ప్రీతమ్ చంద్ భరద్వాజ్ మరణించినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. విపరీతమైన పొగ మంచు కారణంగానే ప్రమాదం జరిగి ఉంటుందని అనుమానిస్తున్నారు. ప్రమాదంలో హెలికాప్టర్ పూర్తిగా దగ్ధమైంది. కాగా షెడ్యూలు ప్రకారం ఇదే హెలికాప్టర్ ముంబయికి వెళ్లి నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) అధ్యక్షులు సునీల్ థాకరేని పికప్ చేసుకొని రాయిగడ్‌లోని సుతార్‌వాడీలోని ఆయన నివాసానికి తీసుకెళ్లాల్సివుండేది.

# సర్దుబాటు ఛార్జీలు ఉపసంహరించాలి

- వ్యవసాయ పంప్ సెట్లకు స్మార్ట్‌మీటర్లు తొలగించాలి
- హామీలు అమలు చేయాలని ముఖ్యమంత్రికి సిపిఎం లేఖ

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

విద్యుత్ ఇంధన సర్దుబాటు ఛార్జీల ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించాలని, వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు తొలగించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు బుధవారం లేఖ రాశారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో వివిధ రూపాల్లో మోపిన విద్యుత్, ఇతర భారాలను తగ్గిస్తామని, ఛార్జీలు పెంచబోమని 2024 ఎన్నికల్లో హామీ ఇచ్చి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. కానీ ఆ హామీకి భిన్నంగా విద్యుత్ ఇంధన సర్దుబాటు ఛార్జీలు (ఎఫ్‌పిపిసిఎ) 2022-23 సంవత్సరానికి రూ.8,114 కోట్ల భారం వేస్తూ మూడు విద్యుత్ పంపిణీ సంస్థల ప్రతిపాదనలతో విద్యుత్ నియంత్రణ మండలి నోటిఫికేషన్ జారీ చేసిందని పేర్కొన్నారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి మరో రూ.11 వేలకోట్లకు పైగా సర్దుబాటు ఛార్జీలు భారం మోపుతున్నారని వార్తలు వస్తున్నాయని తెలిపారు. మొత్తం దాదాపు రూ.20 వేల కోట్లు భారం విద్యుత్ వినియోగదారులు, రాష్ట్ర ప్రజలపై పడుతోందని వివరించారు. ప్రైవేటు విద్యుత్ కంపెనీల దోపిడీ, అధికరేట్లకు పవర్ ఎక్స్ఛేంజిలో స్వల్పకాలిక విద్యుత్ కొనుగోలు, వివిధ స్థాయిల్లో అవినీతి, అపసవ్య విధానాల వల్ల విద్యుత్ వ్యయం పెరుగుతోందని తెలిపారు. ఆ భారాన్ని సర్దుబాటు ఛార్జీల రూపంలో జనం నెత్తిన వేయడం అసమంజసమని పేర్కొన్నారు. ఇప్పటికే వివిధ పేర్లతో విద్యుత్ ఛార్జీలు అధిక భారంగా ప్రజలు భావిస్తున్నారని, వారికి ఉపశమనం కలిగించాల్సింది పోయి ఇలాంటి అదనపు భారాలు మోపడం సరికాదని పేర్కొన్నారు. తక్షణమే నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలని కోరారు. ఏనాడో వాడుకున్న విద్యుత్‌కు ఆ తర్వాత కాలంలో అదనంగా వేసే సర్దుబాటు మిగతా 7లో

# ప్రవీణ్ ప్రకాశ్‌కు జైలుశిక్ష

- ఇంటర్ బోర్డు గత కార్యదర్శికి కూడా..

**ప్రజాశక్తి-అమరావతి**

కోర్టు ధిక్కార కేసులో పాఠశాల విద్యాశాఖ గత ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్‌కు హైకోర్టు జైలుశిక్ష, జరిమానాను విధించింది. ఆయనతోపాటు ఇదే కేసులో ఇంటర్ బోర్డు గత కార్యదర్శి ఎంవి శేషగిరిబాబుకు కూడా శిక్ష విధించింది. వీరిద్దరికీ నెల రోజుల జైలుశిక్ష, రూ.2 వేల చొప్పున జరిమానా విధిస్తూ జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు తీర్పు చెప్పారు. తీర్పుపై అప్పీల్ దాఖలు చేసుకునేందుకు వీలుగా తీర్పు అమలును నాలుగు వారాలపాటు నిలిపేశారు. వాయిదా వేయాలన్న అధికారుల అభ్యర్థనను ఆమోదించారు. తీర్పుపై ధర్మాసనం స్టే ఇవ్వని పక్షంలో జైలుశిక్ష నిమిత్తం ఈ నెల 21న రిజిస్ట్రార్ (జ్యుడీషియల్) ముందు లొంగిపోవాలని వారిద్దరినీ ఆదేశించారు. ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచిన నేపథ్యంలో తనకు కూడా ఆ అవకాశం కల్పించాలని కోరుతూ ఇంటర్ బోర్డులో పాలనాధికారిగా పనిచేస్తున్న ఎం విజయలక్ష్మి దాఖలు చేసిన కేసులో హైకోర్టు ఆమె వాదనను ఆమోదించింది. ఆమె ఉద్యోగ విరమణ వయసు పెంపుదల చేయకపోవడంతో దాఖలైన కోర్టు ధిక్కారణ కేసులో వారిద్దరికీ పై విధంగా శిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది.

## మార్కెట్లపై యుద్ధ మేఘాలు

**ముంబయి :** పశ్చిమసియా దేశాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాలు భారత స్టాక్ మార్కెట్లను తీవ్ర ఒత్తిడికి గురి చేసే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. గాంధీ జయంతి సందర్భంగా బుధవారం స్టాక్ మార్కెట్లకు సెలవు కావడంతో ఒక్క పూట ఉపశమనం లభించింది. ఈ నెల 3న మాత్రం భారత స్టాక్ మార్కెట్లలో పెద్ద కల్లోలాన్ని సష్టించే వీలుందని నిపుణులు చెబుతున్నారు. సమీప భవిష్యత్తులో 10-15 శాతం వరకు దళాల్ మార్కెట్లు పతనాన్ని చవి చూసే వీలుందని డిఆర్ చోక్సీ ఫిన్‌సర్వ్ మేనేజింగ్ డైరెక్టర్ దేవన్ చోక్సీ తెలిపారు. హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ రిటైల్ రీసెర్చ్ హెడ్ దీపక్ జసానీ ఇదే ఆందోళన వ్యక్తం చేశారు. స్వల్పకాలంలో క్షీణత 5-6 శాతం వరకు ఉండవచ్చు అని తెలిపారు. మరోవైపు ముడి చమురు ధరల పైపైకి ఎగబాకుతున్నాయి. ఒక్కరోజులోనే బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధరలు దాదాపు 4 శాతం మేర ఎగిశాయి. ఇదేరీతిలో పెరుగుతూపోతే బ్యారెల్ ధర 85 డాలర్లకు చేరవచ్చునని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజిస్ట్ వికె విజయకుమార్ పేర్కొన్నారు. చమురు ధరల పెరుగుదలతో పెయింట్స్, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు, విమానయాన కంపెనీల షేర్లు ప్రతికూల ప్రభావాన్ని చవి చూడొచ్చని మోతీలాల్ ఓస్వాల్ అంచనా వేసింది.

**నేటి నుండి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు**

- విద్యుద్దీపాలతో దుర్గగుడి అలంకరణ
- 3,500 మంది పోలీసులతో బందోబస్తు
- 250 సిసి కెమెరాలతో నిఘా

2

# నూతన మద్యం విధానాన్ని సవరించండి

**షాపుల సమయాన్ని కుదించండి • మహిళా సంఘాల ఐక్య వేదిక డిమాండ్**

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

నూతన మద్యం విధానాన్ని సవరించాలని, మద్యం షాపులు తెరిచి ఉంచే సమయాన్ని కుదించాలని మహిళా సంఘాల ఐక్య వేదిక డిమాండ్ చేసింది. గాంధీ జయంతి సందర్భంగా విజయవాడ లెనిన్ సెంటర్‌లో బుధవారం మహిళా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నూతన మద్యం పాలసీకి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. మద్యాన్ని ఆదాయ వనరుగా ఎంచుకోవడం హేయమని ఈ సందర్భంగా వివిధ మహిళా సంఘాల నేతలు అన్నారు. ఎన్‌ఎఫ్‌డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి దుర్గాభవానీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ మద్యం వల్ల ప్రతి నిత్యం మహిళల మీద అత్యాచారాలు, అకృత్యాలు జరుగుతున్నట్లు నేషనల్ క్రైం బ్యూరో రిపోర్టు వెల్లడిస్తోందన్నారు. గుజరాత్, నాగాలాండ్, మణిపూర్, బీహార్‌ల్లో కూడా మద్యపాన నిషేధం అమల్లో ఉందన్నారు. రాష్ట్రంలో కూడా మహిళా సంఘాల అభిప్రాయాలు తెలుసుకుని ఆ దిశలో చర్యలు తీసుకోవాలని అన్నారు. ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలోనే బార్‌లు నడపాలన్నారు. ప్రైవేట్ సంస్థలకు, వ్యక్తులకు వీటిని అప్పజెప్పడంతో నియంత్రణ లేకుండా పోతుందన్నారు. వారానికి ఒక్క రోజైనా డ్రై డేగా నిర్వహించాలని ముఖ్యమంత్రిని కోరుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. పిహెచ్‌సి సెంటర్లలో డి-ఎడిక్షన్ సెంటర్లు పెట్టాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయవాడ మేయరు, వైసిపి నాయకులు రాయన భాగ్యలక్ష్మీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మంచి పరిపాలన అందిస్తామని మహిళలకు అండగా ఉంటామని నమ్మబలికి అధికారంలోకి వచ్చిందన్నారు. నేడు ప్రజలను మోసం చేస్తోందన్నారు. ప్రైవేట్ వ్యక్తులకు షాపుల ఇవ్వడం వల్ల 15వేలమంది ఉద్యోగుల కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు సుంకర పద్మశ్రీ మిగతా 7లో

ధర్నాలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు

# పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు
- రాజకీయ తొలగింపులు ఆపాలని ఎండిఎం సదస్సు తీర్మానం

సదస్సులో మాట్లాడుతున్న దయా రమాదేవి, వేదికపై ఉమామహేశ్వరరావు తదితరులు

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. వేతనాలు పెంపు, ఇతర సమస్యల పరిష్కారానికి అందరూ ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన కార్మికులపై రాజకీయ కారణాలతో వేధింపులు, తొలగింపులు ఆపాలని ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన విజయవాడలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సు బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. పిల్లలపై ప్రేమతో కేవలం అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వానికి ఆక్సిజన్ ఇచ్చి కాపాడుతోంది రాష్ట్ర ప్రభుత్వమేనన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరును సూచించిన ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్.. కార్మికుల వేతనాలు పెంచేందుకు చొరవ చూపాలని కోరారు. సమస్యలు పరిష్కారం కోసం కార్మికులు చేసే పోరాటాలకు సిఐటియు అండగా ఉంటుందని చెప్పారు. యూనియన్ మాజీ కార్యదర్శి కె స్వరూపరాణి మాట్లాడుతూ.. ధరలు పెరుగుదలకు అనుగుణంగా పిల్లలకు ఇచ్చే మెనూ ఛార్జీలు పెంచాలని కోరారు. మెనూ ఛార్జీలకు సంబంధం లేకుండా రోజుకో ఐటెంతో ప్రభుత్వాలు మెనూ తయారు చేసి వర్కర్లపై భారాన్ని మోపుతున్నాయని పేర్కొన్నారు. ఒకపక్క పనిభారం, మరోపక్క ధరల భారంతో కార్మికులు పథకం నిర్వహించటం కష్టసాధ్యంగా మారిందని తెలిపారు. స్వచ్ఛంద సంస్థలకు పథకాన్ని అప్పగించొద్దని డిమాండ్ చేశారు. స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న ప్రాంతాల్లో కూడా కార్మికులకు అప్పగించాలని కోరారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి దయా రమాదేవి మాట్లాడుతూ.. కార్మికుల వేతనాలు పెంచాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు వినతిపత్రం అందిస్తే గత ప్రభుత్వం పేరు చెప్పి తప్పించుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, ప్రతినెలా 5వ తేదీలోపు వేతనాలు, బిల్లులు ఇవ్వాలని కోరారు. మెనూ ఛార్జీలు కనీసం రూ.20 ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేసి, పథకం అమలుకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. గుర్తింపు కార్డులిచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పాఠశాలల్లో ప్రథమ చికిత్స కిట్లు ఏర్పాటుచేసి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. వంట సమయంలో అగ్ని ప్రమాదానికి గురైన వారికి నష్ట పరిహారం రూ.20 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులపై రాజకీయ వేధింపులు, తొలగింపులు ఆపాలని సదస్సు తీర్మానం చేసింది. యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్‌సిహెచ్ సుప్రజ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ, యూనియన్ నాయకులు ఎం నాగమణి, విజయమ్మ, ఈశ్వరి, సుధా, మంగశ్రీ, తులసి, శ్రీదేవి, భాస్కర్‌రావు, మురళి తదితరులు పాల్గొన్నారు.

గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎపి భవన్ అధికారులు

## ఎపి భవన్‌లో మహాత్మా గాంధీ జయంతి

**ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ భవన్‌లో మహాత్మా గాంధీ 155వ జయంతి జరిగింది. బుధవారం నాడిక్కడ ఎపి భవ్‌లో బిఆర్ అంబేద్కర్ ఆడిటోరియంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను రెసిడెంట్ కమిషనర్ (ఆర్‌సి) లవ్ అగర్వాల్, అడిషనల్ రెసిడెంట్ కమిషనర్ (ఎఆర్‌సి) హిమాంశు కౌశిక్‌ల ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌సి లవ్ అగర్వాల్ జ్యోతి ప్రజ్వలన చేసి, మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. శాంతి, అహింస, సత్యాగ్రహం ఆచరించి, ప్రబోధించిన మహాత్మా గాంధీ జీవితం అందరికీ ఆదర్శమని అన్నారు.

**టిడిపి కార్యాలయంలో ..**

జాతిపిత మహ్మాతా గాంధీజీ, మాజీ ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని టిడిపి కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఆ పార్టీ ఎమ్మెల్సీ పి అశోక్ బాబు, మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి ఇరువురి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి స్వాతంత్ర్యం కోసం గాంధీజీ అనుసరించిన మార్గం అందరికీ ఆదర్శమని నేతలు కొనియాడారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు నిర్వహించిన 'వస్తున్నా- మీకోసం' పాదయాత్ర 12 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన కేకును పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, అశోక్‌బాబు కట్ చేశారు.

**ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006**

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501**కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

## నేటి నుంచి టెట్

- 4.27 లక్షల మంది దరఖాస్తు

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)-2024 గురువారం నుంచి ప్రారంభం కానుంది. ఈ నెల 21 వరకు జరిగే ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 4,27,300 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, వీరిలో 4,10,000 మంది హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారు. మొత్తం 108 పరీక్ష కేంద్రాలను పాఠశాల విద్యాశాఖ ఏర్పాటు చేసింది. వీటిల్లో రాష్ట్రంలో 95 కేంద్రాలు, ఇతర రాష్ట్రాల్లో 13 కేంద్రాలను ఏర్పాటు చేసింది. ప్రతిరోజూ రెండు పూట్లా పరీక్ష ఉంటుంది.

మొదటిది ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, రెండో పూట మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనుంది. అభ్యర్థులు పరీక్ష సమయానికి గంటన్నర ముందుగానే కేంద్రాల్లోకి అనుమతిస్తామని పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది. అభ్యర్థులు తప్పనిసరిగా గుర్తింపు కార్డు (ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ వంటివి)లు తీసుకెళ్లాలని ప్రకటించింది. అభ్యర్థి ఒకంటి కంటే ఎక్కువ హాల్ టికెట్లు పొందితే ఏదో ఒక పరీక్షా కేంద్రంలో మాత్రమే పరీక్షకు హాజరు కావాలి.

## వైష్ణవి మిల్క్ లారీ ఎందుకు దారి మళ్లింది?

- ఆనం వెంకటరమణారెడ్డి

**ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి**

తిరుమలకు రావాల్సిన వైష్ణవి మిల్స్ ప్రొడక్ట్స్ లారీ ఎందుకు దారి మళ్లిందని? టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి ఆనం వెంకటరమణారెడ్డి ప్రశ్నించారు. నెల్లూరు టిడిపి కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ..

తిరుమలకు నెయ్యి సరఫరా చేసే సామర్థ్యం ఎఆర్ ఫుడ్స్‌కు లేదన్నారు. టెండర్ నిబంధనలను గత పాలకమండలి ఎందుకు మార్చిందని ప్రశ్నించారు. నిజాలు నిగ్గు తేల్చేందుకు టిడిపి కూటమి ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసిందని చెప్పారు. చంద్రబాబు రాజీనామా చేయాలని కోరే వాళ్లు ఆయన ఎందుకు రాజీనామా చేయాలో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉన్నత న్యాయస్థానాన్ని తాము గౌరవిస్తున్నామని, న్యాయస్థానం వ్యాఖ్యలపై తాము స్పందించడం లేదని తెలిపారు.

## కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటాలు

- కెవిపిఎస్ ఆవిర్భావ సభలో ప్రధాన కార్యదర్శి మాల్యాద్రి

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

జెండా ఆవిష్కరణ అనంతరం మీడియాతో మాట్లాడుతున్న మాల్యాద్రి

కుల వివక్షకు వ్యతిరేకంగా ప్రతిఘటన పోరాటాలు జరగాలని కెవిపిఎస్ ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవటంతోపాటు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు సాధించుకునే బాధ్యత అందరిపైనా ఉందన్నారు. వీటి కోసం ఐక్య పోరాటాలను ఉధృతం చేయాలని కోరారు. కెవిపిఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవ సభ విజయవాడలోని ఆ సంఘం కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జెండాను మాల్యాద్రి ఆవిష్కరించి మాట్లాడారు. ఆత్మగౌరవం, సమానత్వం, కులనిర్మూలన, పోరాట లక్ష్యాలతో 1998లో సంఘం ఏర్పడిందని చెప్పారు. దళితుల పక్షాన నిలబడి రాజీలేని పోరాటాలు చేసిందని తెలిపారు. ప్రపంచంలో ఎక్కడా లేని కుల వ్యవస్థ భారతదేశంలోనే ఉందని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు దాటినా దళితులపై కులవివక్ష, అసమానతలు, అంటరానితనం, దాడులు, హత్యలు, అత్యాచారాలు నిత్యం కొనసాగుతున్నాయన్నారు. కేంద్రంలో మూడోసారి బిజెపి ప్రభుత్వం దుర్మార్గమైన పాలన చేస్తోందని విమర్శించారు. మనువాద మతోన్మాదంతో దళితులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు, సాంఘిక బహిష్కరణలు చేస్తున్న అధిపత్య పెత్తందార్లను కాపాడేందుకు రక్షణగా ఉన్న చట్టాలను మారుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం దళితులకు సంబంధించిన పథకాలపై నోరుమెదపటం లేదని, దాడులపై చర్యలు తీసుకోవటం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు జి శ్యాంబాబు, జి క్రాంతికుమార్, నాయకులు పి కిరణ్, కె విజయ్, అంటోని తదితరులు పాల్గొన్నారు.

## 10 న కేబినెట్ సమావేశం

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం ఈనెల 10వ తేది ఉదయం 11 గంటలకు సిఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో జరుగనుంది. ఈ మేరకు బుధవారం సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ వివిధ శాఖలకు జారీ చేసిన సర్క్యులర్‌లో హెచ్‌ఓడిలు 8వ తేది సాయంత్రం 4 గంటలలోగా ప్రతిపాదనలు పంపాలని సూచించారు. మంత్రివర్గ సమావేశంలో మచిలీపట్నంపోర్టు అభివృద్ధి, చెత్త పన్ను రద్దుకు ఆమోదం, పోలవరం, అమరావతి నిర్మాణాలు, ఇంటింటికీ మంచినీటి కుళాయిలు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, డ్వాక్రా సంఘాల తరహాలో స్వచ్ఛ సేవకుల కోసం ప్రత్యేక గ్రూపులు ఏర్పాటు, సూపర్ సిక్స్ పథకాల అమల్లో సంక్రాంతి నుంచి పి-4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం, పేదరికంలేని సమాజం ఏర్పాటు దిశగా ఈ కార్యక్రమాన్ని తీసుకెళ్లడం లాంటి అంశాలపె కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశమున్నట్లు తెలిసింది.

# 4 నెలల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత

- వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి
- పార్టీ అనుబంధ విభాగాలతో సమావేశం

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేని టిడిపి కూటమి ప్రభుత్వం నాలుగు నెలల్లోనే వ్యతిరేకతను మూటగట్టుకుందని వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వైసిపి కేంద్ర కార్యాలయంలో అనుబంధ విభాగాల అధ్యక్షులతో ఆయన సమావేశం నిర్వహించారు. వ్యవసాయం, విద్య, వైద్య రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి వైఫల్యం చెందిందని, మూడు నెలల్లో లక్షన్నర పెన్షన్లు కట్ చేశారని వివరించారు. విజయవాడ వరదల్లో ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందిందని, నష్టాన్ని అంచనా వేయలేకపోయారని పేర్కొన్నారు. ఇప్పటికీ బాధితులు కలెక్టర్ ఆఫీసు చుట్టూ తిరుగుతున్నారని వివరించారు. పరిహారం చెల్లింపులోనూ స్వార్థరాజకీయాలు నడుస్తున్నాయని, టిడిపి, జనసేనకు చెందిన వారికే పరిహారం ఇస్తున్నారని చెప్పారు. ప్రతిపక్షంపై అదే పనిగా కేసులు, డైవర్షన్ పాలిటిక్స్ రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో వైసిపి నాయకులు ప్రజలకు అండగా నిలవాలని కోరారు. కష్టపడే వారికి ప్రాధాన్యత ఇవ్వాలని, నష్టపోయిన వారికి తోడుగా ఉంటామని చెప్పారు. సూపర్‌సిక్స్ హామీ అమలు చేయలేదని, అబద్ధాలు, మోసం ప్రజల్లో కోపంగా మారుతున్నాయని అన్నారు. స్కూళ్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆస్పత్రులు, ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా అన్ని పోయాయని తెలిపారు. వ్యవసాయానికి పెట్టుబడి సాయం, ఆర్‌బికెలు పోయాయని పేర్కొన్నారు. వ్యవసాయం, చదువులు, వైద్యం మూడు రంగాల్లో ప్రభుత్వం పూర్తిగా తిరోగమనంలో ఉందన్నారు. ఇష్టం వచ్చినట్లు కేసులు పెడుతున్నారని అన్నారు. తిరుమలలో టిడిపి హయాంలో ఏర్పాటుచేసిన ఇఒ చెప్పిన మాటలు, సిఎం చెప్పిన మాటలు వేర్వేరుగా ఉన్నాయని పేర్కొన్నారు. చంద్రబాబు చెప్పిన మాటలు అబద్ధాలని తేలిపోయిందని వివరించారు. నోటీసులు ఇవ్వలేదని, అడ్డుకోలేదని చెప్పారని, నోటీసులు చూపిస్తే మాట్లాడటం లేదని అన్నారు. పార్టీలో 24 అనుబంధ విభాగాలను యాక్టివేట్ చేస్తున్నామని, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఇవి పోషించే పాత్ర చాలా కీలకమైందని తెలిపారు. కాళ్లూ, చేతులూ ఆర్గనైజేషన్లేనని చెప్పారు. అందరినీ కలుపుకుపోయే విధంగా నాయకత్వం ఉండాలన్నారు.

ప్రవాసాంధ్ర టిడిపి నేతలతో మంత్రి కొండపల్లి శ్రీనివాస్

## రాష్ట్రంలో పెట్టుబడులకు ఇదే మంచి తరుణం

- డల్లాస్ ఇన్వెస్టర్స్ మీట్‌లో మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి ఇదే మంచి తరుణమని రాష్ట్ర ఎంఎస్ఎంఇ, ఎన్ఆర్ఐ సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. డల్లాస్‌లో జరిగిన ఇన్వెస్టర్స్ మీట్‌లో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. పెట్టుబడుల కోసం త్వరలోనే ప్రభుత్వం ఆధ్వర్యాన ఒక పోర్టల్ ప్రారంభిస్తున్నామని తెలిపారు. దీని ద్వారా పెట్టుబడులు పెట్టేవారు అన్ని రకాల అనుమతులు పొందడం సులభతరం అవుతుందని వివరించారు. దీనికోసం ఎన్ఆర్ఐలు తగిన ప్రతిపాదనలతో రావాలన్నారు. వారికి కావాల్సిన అన్ని రకాల అనుమతులూ ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఔత్సాహిక పెట్టుబడిదారులు తమ ప్రతిపాదనలతో ప్రభుత్వాధికారుల చుట్టూ తిరిగే రోజులకు ఈ ప్రభుత్వంలో కాలం చెల్లిందని తెలిపారు. యాప్‌లో పెట్టుబడిదారులు రిజిస్టరయితే అధికారులే నేరుగా అందుబాటులోకి వస్తారని పేర్కొన్నారు. ఫార్మా, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, హెల్త్‌కేర్ తదితర రంగాల్లో పెట్టుబడులకు రాష్ట్రం స్వర్గధామమని మంత్రి సూచించారు. రాష్ట్రంలో సంవత్సరానికి 50 వేల మంది విద్యార్థులకు చివరి సెమిస్టర్ నుండి ఐటి శిక్షణ కూడా అందివ్వబోతున్నామని ప్రభుత్వ ప్రణాళికలను వివరించారు. ఇందుకోసం ఐబిఎం ఇతర ఐటి కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంటున్నట్లు తెలిపారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో కెపాసిటీ బిల్డింగ్ సెంటర్లు పెడుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమానికి ఎన్ఆర్ఐ టిడిపి కన్వీనర్ కోమటి జయరాం అధ్యక్షత వహించారు.

## పడిపోతున్న పత్తి ధరలను నియంత్రించండి

- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండు

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో పత్తిధరలు క్వింటాలుకు రూ.8000 నుండి రూ.6000కు పడిపోయాయని, పత్తి మార్కెట్‌కు వస్తున్న తరుణంలో ధరల తగ్గుదలను ప్రభుత్వం నియంత్రించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండు చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.కృష్ణయ్య. కె.ప్రభాకరరెడ్డి బుధవారం ప్రకటన విడుదల చేశారు. బోరుబావుల కింద సాగుచేసే పత్తి ప్రస్తుతం మార్కెట్‌కు వస్తోందని తెలిపారు. పత్తి దిగుబడి ప్రారంభం కావడంతోనే మార్కెట్లో వ్యాపారులు ధరలు తగ్గించి రైతులకు గిట్టుబాటు కాకుండా చేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది పత్తికి క్వింటాలుకు రూ.7521 మద్దతు ధరగా ప్రకటించిందని తెలిపారు. పెరిగిన పెట్టుబడి వ్యయంతో పోల్చుకుంటే ఇది ఏ మాత్రమూ చాలదని, కనీసం క్వింటాలుకు రూ.10 వేలు ఇస్తేనే గిట్టుబాటు అవుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకంటే తగ్గించి కొనుగోలు చేస్తున్న పత్తి వ్యాపారులపై ఎందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ కమిటీల ద్వారా పత్తి ధరలు పడిపోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రేట్లు తగ్గించి రైతు నుండి వ్యాపారులు చౌకగా పత్తి కొనుగోలు చేయకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తక్షణమే మార్కెట్లో ప్రవేశించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుండి క్వింటాలు రూ.10 వేలకు తక్కువగాకుండా కొనుగోలు చేయాలని కోరారు. రైతు సంక్షేమం గురించి కబుర్లు చెప్పే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పత్తిధరలు తగ్గించి పత్తి వ్యాపారులు రైతులకు అన్యాయం చేస్తుంటే చూస్తూ ఊరుకోవడం ఏ రకమైన సంక్షేమమో పాలకులు సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలో కర్నూలు, నంద్యాల, పల్నాడు, గుంటూరు, బాపట్ల, ఎన్‌టిఆర్, పార్వతీపురం జిల్లాల్లో 10 లక్షల ఎకరాలకుపైగా పత్తి పంటను రైతుల సాగు చేశారని తెలిపారు. అన్ని రకాల ఇబ్బందులు, ఆటంకాలు అధిగమించి తెగుళ్ల నుండి కాపాడి పత్తి పండించిన రైతుకు అన్యాయం జరగకుండా ప్రభుత్వాలు తక్షణమే చర్యలు తీసుకోవాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ తరుపున డిమాండు చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఎక్కడికక్కడ జిల్లాల్లో రైతులను కదిలించి మార్కెట్ కమిటీలను ముట్టడించాల్సి వస్తుందని హెచ్చరించారు.

## చెత్త పన్ను రద్దుపై మంత్రి సవిత హర్షం

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

చెత్త పన్నును రద్దు చేస్తున్నట్లు సిఎం చంద్రబాబు ప్రకటించడంపై బిసి సంక్షేమశాఖ మంత్రి ఎస్ సవిత హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. దేశం యావత్తూ అవాక్కయ్యేలా చెత్త పన్ను నిర్ణయం తీసుకున్న జగన్ ప్రభుత్వం.. అన్ని రకాల పన్నులు, ఛార్జీలు పెంచి ఐదేళ్ల పాలనలో ప్రజలను పీల్చిపిప్పి చేశారని ఆరోపించారు. చివరికి పెన్షన్ చెల్లింపుల్లోనూ చెత్త పన్ను మినహాయించుకుని లబ్ధిదారులకు నగదు ఇచ్చే వారన్నారు. చెత్త పన్ను రద్దుతో ప్రజలపై ముఖ్యంగా పేదలపై భారం తగ్గుతుందని పేర్కొన్నారు.

## గాజాలో దాడులు ఆపాలని 7న పాలస్తీనా సంఘీభావ దినం

- 10 వామపక్ష పార్టీల పిలుపు

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

గాజాలో ఇజ్రాయిల్ ఆటవిక దాడులు మొదలుపెట్టి ఏడాది అవుతున్న సందర్భంగా తక్షణమే వాటిని ఆపాలని, కాల్పుల విరమణ జరిపి ఘర్షణలకు స్వస్తి పలకాలని కోరుతూ ఈ నెల 7న సంఘీభావ దినంగా పాటించాలని 10 వామపక్ష పార్టీలు ప్రజలకు పిలుపునిచ్చాయి. ఈ మేరకు బుధవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, సిపిఐఎంఎల్ న్యూడెమొక్రసీ రాష్ట్ర నాయకులు వై సాంబశివరావు, చిట్టిపాటి వెంకటేశ్వర్లు, సిపిఐఎంఎల్ నాయకులు జాస్తి కిషోర్‌బాబు, ఎంసిపిఐయు నాయకులు కాటం నాగభూషణం, సిపిఐఎంఎల్ లిబరేషన్ నాయకులు ఎన్ మూర్తి, ఎస్‌యుసిఐసి నాయకులు బిఎస్ అమర్‌నాథ్, ఫార్వార్డ్ బ్లాక్ నాయకులు పివి సుందరరామరాజు, ఆర్‌ఎస్‌పి నాయకులు జానకిరాములు ఉమ్మడిగా ప్రకటన విడుదల చేశారు. గతేడాది అక్టోబరు ఏడున ఇజ్రాయిల్ హమాస్ దాడికి ప్రతీకార దాడి పేరుతో పాలస్తీనాపై విచక్షణారహితంగా క్రూరమైన దాడులకు దిగిందని తెలిపారు. ఫలితంగా 42 వేల మందికిపైగా పాలస్తీనియులు మరణించారని పేర్కొన్నారు. వీరిలో మహిళలు, చిన్నారులు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. వాస్తవానికి ఈ సంఖ్య ఆగస్టు ఆరు నాటికి 85 వేలకుపైగా ఉండొచ్చని ప్రముఖ మెడికల్ జర్నల్ లాన్సింగ్ అంచనా వేసిందన్నారు. ఇందులో ప్రత్యక్ష, పరోక్ష మరణాలు రెండూ ఉన్నాయని, ఇజ్రాయిల్ యుద్ధోన్మాద చర్యలు జాతి నిర్మూలనకు దారితీస్తుందని జనవరిలో అంతర్జాతీయ న్యాయస్థానం వ్యాఖ్యానించిందని తెలిపారు. కాల్పుల విరమణ కోసం జరుగుతున్న అర్థవంతమైన అన్ని చర్యలనూ ఇజ్రాయిల్ తొక్కేస్తూ మరోవైపు ఏడాది పొడవునా దాడి కొనసాగిస్తోందని వివరించారు. గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న ఊచకోత రాక్షసత్వాన్ని నిరసిస్తూ తక్షణమే యుద్ధాన్ని ఆపాలని, కాల్పుల విరమణ అమలు చేయాలని 10 వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలో పాలస్తీనాకు సంఘీభావంగా ఈ నెల 7న రాష్ట్ర వ్యాప్తంగా ప్రదర్శనలు, సభలు, సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చాయి. ఈ పిలుపును జయప్రదం చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

కెనాల్ రోడ్డు వినాయకుడి గుడివద్ద ఏర్పాటు చేసిన క్యూ లైన్లు, ఉత్సవాల స్వాగత ద్వారం

## నేటి నుండి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు

- విద్యుద్దీపాలతో దుర్గగుడి అలంకరణ
- 3,500 మంది పోలీసులతో బందోబస్తు
- 250 సిసి కెమెరాలతో నిఘా

**ప్రజాశక్తి - వన్‌టౌన్ (విజయవాడ)**

విజయవాడలోని శ్రీ దుర్గా మల్లేశ్వరసామి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. అక్టోబర్ 3 నుండి 12వ తేదీ వరకు జరిగే ఈ మహోత్సవాలకు ఇంద్రకీలాద్రిని విద్యుద్దీపాలతో అలంకరించారు. దుర్గమ్మను రోజుకో అలంకారంతో అలంకరించనున్నారు. 13 శాఖలకు చెందిన అధికారులు ఉత్సవాల నిర్వహణలో నిమగ్నమయ్యారు. ప్రత్యేక క్యూలైన్లు, స్నానఘాట్లు, వాహనాల పార్కింగ్, కేశఖండనశాల తదితర ఏర్పాట్లు పూర్తయ్యాయి. సందర్శకుల రద్దీకి తగ్గట్లుగా క్యూలైన్ల సమీపంలోనే లగేజీ, పాదరక్షలు భద్రపర్చుకునేందుకు క్లాక్ రూములను దేవస్థానం అధికారులు ఏర్పాటు చేశారు. దుర్గమ్మ సందర్శకులకు నగరంలోని కెనాల్ రోడ్డు వినాయకుని గుడి వద్ద నుండి ఘాట్ రోడ్డు మీదుగా రెండు కిలో మీటర్ల మేర నడుకుంటూ ఇంద్రకీలాద్రిపైకి వెళ్లేందుకు రూ.300, రూ.100 ఖరీదు గల క్యూలైన్లతోపాటు ఉచిత క్యూలైన్లు ఏర్పాటు చేశారు. కృష్ణానదిలో నీరు అధికంగా ఉండడంతో దుర్గా ఘాట్, పద్మావతి ఘాట్ల వద్ద ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. హైదరాబాద్ నుంచి వచ్చే వారి కోసం పున్నమి ఘాట్ల వద్ద జల్లు స్నానాల కోసం 700 షవర్లు ఏర్పాటు చేశారు. కనకదుర్గానగర్‌లో అన్నదానం, ప్రసాదం కౌంటర్లు సిద్ధం చేశారు. దర్శనానికి వచ్చే వారిని ఎక్కడికక్కడ అప్రమత్తం చేసేందుకు ప్రతిచోటా హెచ్చరిక బోర్డులను, సమాచారం ఇచ్చే సూచికలను ఏర్పాటు చేశారు. 250 సిసి కెమెరాలను నిఘా కోసం ఏర్పాటు చేశారు. సుమారు 25 లక్షల లడ్డూలు సిద్ధం చేస్తున్నారు. దర్శనానికి వచ్చే వివిఐపిలకు ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు అనుమతిస్తారు. వృద్ధులు, వికలాంగులకు సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు అవకాశం కల్పిస్తారు. దసరా బందోబస్తుకు సుమారు 3,500 మంది పోలీసులను వినియోగిస్తున్నారు. ఉత్సవాల సందర్భంగా దేవాదాయ శాఖ నిర్వహించే సాంస్కృతిక కార్యాక్రమాల వేదికను కనకదుర్గానగర్ ప్రవేశ ద్వారం వద్ద ఏర్పాటు చేశారు.

నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న ధనలక్ష్మి, తదితరులు

## సిఐటియు ఆధ్వర్యంలో నిత్యావసరాలు పంపిణీ

**ప్రజాశక్తి-భట్టిప్రోలు (బాపట్ల జిల్లా)**

వరద బాధితులకు జరిగిన అపార నష్టాన్ని పూడ్చటానికి ప్రభుత్వం అన్ని విధాలుగా ముందుకు రావాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శులు కె.ధనలక్ష్మి, కె.ఉమామహేశ్వరరావు, ఆర్‌వి.నరసింహారావు కోరారు. బాపట్ల జిల్లా భట్టిప్రోలులో వరద బాధితులకు సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. 200 మంది కార్మిక కుటుంబాలకు నిత్యావసరాలు అందజేశారు. పెసర్లంక గ్రామంలో వరద బాధితులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కృష్ణానది తీర ప్రాంతమైన లంక గ్రామాల్లో వరద ముంపునకు సర్వం కోల్పోయిన వరద బాధితులకు సిఐటియు అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం, అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇంతటి విపత్తును చవిచూడాల్సి వచ్చిందని అన్నారు. వరద బాధితులను తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## విజయవాడలో దంచికొట్టిన వాన

- నేడు 9 జిల్లాల్లో భారీ వర్షాలు
- విపత్తుల నిర్వహణ సంస్థ

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

వరదలతో విలవిల్లాడిన విజయవాడలో మరోమారు వర్షం బెంబేల్తించింది. బుధవారం పలుచోట్ల గంటల పాటు వర్షం దంచికొట్టింది. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. కాగా రాష్ట్ర వ్యాప్తంగా 9 జిల్లాల్లో ఈ నెల 3న గురువారం మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకాశం, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపారు. అల్లూరి సీతారామరాజు, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 4న అల్లూరి సీతారామరాజు, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశంతోపాటు పల్నాడు జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశముందని పేర్కొన్నారు.

## యువకుడు దారుణ హత్య

ప్రజాశక్తి - తెనాలి (గుంటూరు జిల్లా)

కోటేశ్వరరావు ( ఫైల్)

గుంటూరు జిల్లా తెనాలి శివారులో ఓ యువకుడిని గొంతు కోసి హత్య చేశారు. ఈ ఘటన బుధవారం కలకలం రేపింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రూరల్ గ్రామం బుర్రిపాలెంకు చెందిన పేరిపోగు కోటేశ్వరరావు (34) హైదరాబాదులో ఉంటున్నారు. బ్యాంకు పనులపై కొద్ది రోజుల క్రితం గ్రామానికి వచ్చారు. ఈ క్రమంలో బుర్రిపాలెం రోడ్డు కూడలిలో చెట్ల పొదల్లో కోటేశ్వరరావు నిర్జీవంగా పడి ఉండడాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.

మంగళవారం రాత్రి మద్యం మత్తులో ఉన్న వ్యక్తిని బీరు బాటిల్‌తో గొంతు కోసి హతమార్చినట్లు పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. పోలీసులు ప్రాథమిక విచారణ అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నారు. వ్యక్తిగత పనుల మీద మంగళవారం ఉదయం తెనాలి వెళ్లిన కోటేశ్వరరావు తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. సినీ ప్రముఖుల వద్ద బౌన్సర్‌గా, కోటేశ్వరరావు గతంలో పనిచేశారు. కొంతకాలం తెనాలి ప్రాంతంలో పోలీస్ అధికారుల వాహనాలకు డ్రైవర్‌గా ఉన్నారు.

# ఉపాధ్యాయులు లేక వలస

- దేవర పొదిలాం జడ్‌పి పాఠశాల నుంచి టిసి తీసుకున్న 98 మంది విద్యార్థులు
- శ్రీకాకుళం జిల్లాలోని వివిధ స్కూళ్లల్లో చేరిక
- ప్రభుత్వం నమ్మకం కల్పించలేకపోవడమే కారణం!

దేవర పొదిలాం జడ్‌పి పాఠశాల

ప్రజాశక్తి- విజయనగరం ప్రతినిధి

తగినంత మంది ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు పొరుగు జిల్లాలోని వివిధ పాఠశాలలకు వలసపోయిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇప్పుడు ఆ పాఠశాల ఉనికికే ప్రమాదం వాటిల్లింది. విద్యార్థులు తక్కువగా ఉన్నారనే నెపంతో పాఠశాల స్థాయిని తగ్గించడం లేదా ఉన్న పోస్టులను కుదించే ప్రమాదం కనిపిస్తోంది. విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం దేవర పొదిలాం ప్రాథమిక పాఠశాల రెండేళ్ల క్రితమే జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ అయింది. అప్పటి వరకు 50 మంది విద్యార్థులకు పరిమితమైన ఈ స్కూల్లో గత విద్యా సంవత్సరం నాటికి విద్యార్థుల సంఖ్య 120 పెరిగింది. దీంతో, అప్పటికే ఉన్న నలుగురు ఉపాధ్యాయులకు తోడు మరో నలుగురిని వర్కు అడ్జస్ట్‌మెంట్ పద్ధతిలో ప్రభుత్వం నియమించింది. ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య 130కు చేరింది. ఈ దృష్ట్యా గతేడాది మాదిరిగా కనీసం ఎనిమిది మంది ఉపాధ్యాయులు పనిచేయాల్సి ఉంది. కానీ, ప్రభుత్వం అడ్జస్ట్‌మెంట్ పద్ధతిలో ఉపాధ్యాయులను సకాలంలో నియమించలేదు. దీంతో, తెలుగు, ఇంగ్లీష్, లెక్కలతో పాటు ఒక ఎస్‌జిటి టీచరు మాత్రమే ఉన్నారు. సైన్స్, సోషల్, హిందీ ఉపాధ్యాయులు లేరు. పిఇటి, డ్రాయింగ్ పోస్టుల ఊసే లేదు. మిగిలారు. సబ్జెక్టు టీచర్లు లేకపోవడంతో వారిని నియమిస్తారో లేదోనని తల్లిదండ్రుల్లో అనుమానం పెరిగింది. ఇలా సుమారు నెలరోజులపాటు వేచి చూసినప్పటికీ ప్రభుత్వంలో స్పందన లేకపోవడంతో జులై నెలాఖరు వరకు పిల్లలు పాఠశాలలకు వెళ్లడం తప్ప, ఆ సబ్జెక్టుల్లో పాఠాలు బోధించేవారు కరువయ్యారు. దీంతో, ఆందోళన చెందిన కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలను ఇతర స్కూళ్లకు పంపాలనే నిర్ణయానికి వచ్చారు. ఇలా కొంతమందిలో మొదలైన భావన క్రమంగా ఎక్కువమందికే పాకింది. ఈ ఏడాది జూన్ చివరి వారంలో మొదలైన టిసిలు తీసుకునే పర్వం ఆగస్టు మొదటివారం వరకూ కొనసాగింది. దేవర పొదిలాం, నిమ్మలవలస, చొక్కరపాలెం, గునిదాం తదితర గ్రామాలకు చెందిన పర్ల వరలక్ష్మి (10వ తరగతి), కురమాన వాణి (10వ తరగతి), నాస మహేష్ (10వ తరగతి, దనదాసి జయలక్ష్మి (9వ తరగతి), పినిపిల్లి గుణశేఖర్ (9వ తరగతి), చొక్కర తనూజ (8వ తరగతి) సహా మొత్తం 98 మంది విద్యార్థులు టిసిలు తీసుకొని శ్రీకాకుళం జిల్లా లావేరు మండలం వెంకటాపురం ప్రభుత్వ పాఠశాల సహా ఆ చుట్టు పక్కల ఉన్న ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో చేరిపోయారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో 50 మంది మాత్రమే మిగిలారు. ప్రభుత్వం ఆగస్టులో నిర్వహించిన బడిబాట జరిగే నాటికే విద్యార్థులు ఇతర స్కూళ్లకు వెళ్లిపోవడంతో అధికారులు ఏమీ చేయలేకపోయారు. ఆ తర్వాత వర్కు అడ్జస్ట్‌మెంట్ పేరిట నలుగురు ఉపాధ్యాయులను నియమించినప్పటికీ, అప్పటికే విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండడంతో దాన్ని ఉపసంహరించుకున్నారు. ఇదే సంఖ్య కొనసాగితే హైస్కూల్ స్థాయిని కూడా కోల్పోయే ప్రమాదం ఉంది.

### నచ్చజెప్పినా వినిపించుకోలేదు

విషయం నా దృష్టికి వచ్చిన వెంటనే దేవర పొదిలాం జడ్‌పి హైస్కూల్‌ను సందర్శించి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడాను. అదనంగా నలుగురు ఉపాధ్యాయులను నియమిస్తామని చెప్పాం. అయినా, ఫలితం లేకపోయింది. నేను వెళ్లి వచ్చాక కూడా 30 మందికిపైగా విద్యార్థులు వెళ్లిపోయారు.

-ప్రేమ్‌కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి, విజయనగరం

## రేపటి నుంచి శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు

- నేడు అంకురార్పణ
- 4న సిఎం పట్టువస్త్రాలు సమర్పణ

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 4 నుంచి 12వ తేదీ వరకూ 9 రోజుల పాటు వేడుకగా జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని ఇఒ శ్యామలరావు తెలిపారు. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాలకు గురువారం అంకురార్పణ జరగనుంది. బ్రహ్మోత్సవాల ప్రారంభం రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలను సమర్పించనున్నారు. బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 4 వేల మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నారు. రవాణా నిమిత్తం ఆర్‌టిసి 1200 బస్సులను ఏర్పాటు చేసింది. బెంగళూరు, చెన్నై, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్ సుదూర ప్రాంతాల నుంచి యాత్రికులు వచ్చేందుకు ఆర్‌టిసి సేవలందించనుంది. ప్రతి నిమిషానికి ఓ బస్సు తిరుమలకు వెళ్లేలా ఆర్‌టిసి ఆర్‌ఎం చెంగల్‌రెడ్డి చర్యలు తీసుకున్నారు.

**బ్రహ్మోత్సవాల షెడ్యూల్ ఇలా..**

బ్రహ్మోత్సవాల తొలిరోజు అక్టోబర్ 4న ధ్వజారోహణం, 8న గరుడసేవ, 9న స్వర్ణరథం, 11న రథోత్సవం, 12న చక్రస్నానం నిర్వహించనున్నారు. ప్రతి రోజూ ఉదయం 8 గంటలకు, సాయంత్రం 7 గంటలకు వాహన సేవలు తిరుమాడవీధుల్లో ప్రారంభమవుతాయి.

**రాకపోకలపై నిషేధం..**

బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని కొండపైకి వచ్చే వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. అక్టోబర్ 7వ తేదీ రాత్రి 11 గంటల నుంచి అక్టోబర్ 8వ తేదీ అర్ధరాత్రి వరకు ద్విచక్ర వాహనాల రాకపోకలపై నిషేధం విధిస్తారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా టిటిడి.. ప్రత్యేక దర్శనాలు, విఐపి బ్రేక్ దర్శనాలను రద్దు చేయనుంది..

శ్రీవారి చిత్రపటాన్ని పవన్‌కు అందిస్తున్న ఆలయ అధికారులు

## శ్రీవారిని దర్శించుకున్న పవన్‌కల్యాణ్

- ప్రాయశ్చిత్త దీక్ష విరమణ

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల శ్రీవారిని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ బుధవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో తన ఇద్దరు కుమార్తెలు ఆద్య, పొలెనా అంజలి దర్శించుకున్నారు. 'వారాహి' డిక్లరేషన్‌ను శ్రీవారి పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రాయశ్చిత్త దీక్ష విరమించారు. ఆలయం వెలుపల వారాహి డిక్లరేషన్ ప్రతులను మీడియాకు చూపించారు. అనంతరం మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ నిత్యాన్నదాన కేంద్రంలో యాత్రికులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. క్రైస్తవాన్ని స్వీకరించిన చిన్న కుమార్తె పొలెనా అంజలితో ఆలయ నియమాలను అనుసరించి డిక్లరేషన్ ఇప్పించారు. గురువారం సాయంత్రం తిరుపతిలో జరగనున్న వారాహి సభలో పవన్ పాల్గొననున్నారు. ఆయన వెంట శాసనమండలి సభ్యులు పిడుగు హరిప్రసాద్, తిరుపతి రైల్వేకోడూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ ఉపాధ్యాయుల సత్యాగ్రహ దీక్ష

- అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

ప్రజాశక్తి-యంత్రాంగం

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో నిరసన దీక్షలో కూర్చొన్న యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు.

మున్సిపల్ ఉపాధ్యాయులు బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా సత్యాగ్రహ దీక్షలు చేపట్టారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో దీక్షలు నిర్వహించారు. పిఎఫ్, అప్‌గ్రేడ్, ఉద్యోగోన్నతులు, బదిలీల సమస్యలు నేటికీ కొనసాగుతున్నాయని, తక్షణమే వాటిని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో మున్సిపల్ కార్యాలయం నుంచి గాంధీ విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆక్కడ సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయుల దీర్ఘ కాలిక సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదన్నారు. జిపిఎఫ్ అప్‌గ్రేడేషన్, ప్రమోషన్, బదిలీల వంటి సమస్యలను పరిష్కరించకుండా విద్యాశాఖ, మున్సిపల్ శాఖలు తాత్సారం చేస్తున్నాయన్నారు. యుటిఎఫ్ చేసిన పోరాటాల ఫలితంగానే పాఠశాల విద్యాశాఖ పర్యవేక్షణలోకి మున్సిపల్ ఉపాధ్యాయులను ప్రభుత్వం తీసుకొచ్చిందని తెలిపారు. 1800 పైగా పోస్టులను అప్‌గ్రేడ్ చేయాల్సి ఉండగా నేటికీ అది జరగలేదన్నారు. ఫలితంగా ఉన్నత పాఠశాలల్లో ఉద్యోగోన్నతులు, బదిలీలు పెద్ద సమస్యగా మారిందని తెలిపారు. 2017 నుంచి బదిలీలు లేకపోవడం వల్ల రెండేళ్ల క్రితం విద్యాశాఖ ఇచ్చిన సర్వీసు రూల్స్ జిఒలు కూడా నేటికీ అమలు కాలేదని పేర్కొన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయుల పిఎఫ్ మున్సిపల్ కమిషనర్ పరిధిలోని ఖాతాల్లో ఉన్నాయని, దీంతో వాటిని డ్రా చేసుకునే వీలు లేకుండా పోయిందన్నారు. వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలన్నారు. రాజమహేంద్రవరం, కాకినాడ జిల్లాలో కార్పొరేషన్ కార్యాలయాల వద్ద ధర్నాలు జరిగాయి. అనంతపురంలోని టవర్‌క్లాక్ వద్ద ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం వద్ద దీక్షను కొనసాగించారు. అన్నమయ్య, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖ, అనకాపల్లి, ప్రకాశం, నెల్లూరు, కృష్ణా, కర్నూలు జిల్లాల్లో సత్యాగ్రహ దీక్షలు చేపట్టారు.

## పొంతనలేని సమాధానాలు

- విచారణకు హాజరైన మాజీ మంత్రి జోగి రమేష్

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు జిల్లా)

విచారణకు హాజరైన మాజీ మంత్రి జోగి రమేష్

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసంపై దాడి కేసులో వైసిపి నేత, మాజీ మంత్రి జోగి రమేష్‌కు బుధవారం విచారణకు హాజరయ్యారు. విచారణ అనంతరం డిఎస్‌పి మురళీకృష్ణ మీడియాతో మాట్లాడుతూ... ఇతర ముద్దాయిలు చెప్పిన సాక్ష్యాలకు, మొదటి ముద్దాయి జోగి రమేష్ చెప్పిన సాక్ష్యాలను పొంతన లేదన్నారు. అవసరమైతే మళ్లీ నోటీసులు ఇచ్చి విచారణకు పిలిపిస్తామని తెలిపారు. వారికి సంబంధించిన సోషల్ మీడియా ఖాతాలను కూడా తనిఖీ చేస్తున్నామని, వారి మొబైల్ ఫోన్ సిమ్ కార్డులను అడిగితే ఇప్పుడు అవి వాడటం లేదని చెప్పారన్నారు. ఇప్పటివరకు ఈ కేసులో మొత్తం ఎనిమిది ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్‌పి తెలియజేశారు.

నెల్లూరులో గాంధీ విగ్రహం వద్ద మద్యం సీసాను ధ్వంసం చేసి నిరసన తెలుపుతున్న నేతలు

కాకినాడ నిరసన దీక్షలో కూర్చొని సంఘీభావం తెలుపుతున్న ఎమ్మెల్సీ ఐవి

# మద్యం పాలసీపై మహిళల కన్నెర్ర

- రాష్ట్ర వ్యాప్తంగా గాంధీ విగ్రహాల ఎదుట నిరసనలు

ప్రజాశక్తి - యంత్రాంగం

నూతన మద్యం పాలసీకి వ్యతిరేకంగా మహిళా లోకం కన్నెర చేసింది. ఐద్వా ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మహాత్మా గాంధీ విగ్రహాల వద్ద నిరసనలు, ఆందోళనలు చేపట్టారు. రాష్ట్రంలో మద్యపాన నిషేదం అమలు చేయాలని, పూర్తి స్థాయిలో మత్తు పదార్థాలను నిషేధించాలని నినాదాలు చేశారు. గుడి, బడి అనే తేడా లేకుండా ఎక్కడబడితే అక్కడ మద్యం ఏరులై పారుతోందని, మహిళలపై హింస రోజురోజుకూ పెరుగుతోందని పలువురు నేతలు పేర్కొన్నారు. నాణ్యమైన మద్యం అంటే మహిళలపై హింస జరగకుండా, ప్రమాదాలను నివారించేలా ఉంటుందా? అని మహిళా నేతలు ప్రశ్నించారు.

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో గాంధీ విగ్రహానికి మహిళలు, ఐద్వా నేతలు వినతిపత్రం అందించారు. కాకినాడ కలెక్టరేట్ వద్ద ఐద్వా, ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యాన నిరసన దీక్ష చేపట్టారు. ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు దీక్షలకు మద్దతు తెలిపి మాట్లాడారు. మద్యాన్ని ప్రభుత్వం ఆదాయ వనరుగా చూడటం మానుకోవాలన్నారు. ప్రయివేటు దుకాణాల వలన బెల్ట్ షాపులు అధికమయ్యే అవకాశం ఉందన్నారు. వెంటనే దీన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జెవివి రాష్ట్ర నాయకులు జిఎస్.శర్మ పాల్గొన్నారు. నెల్లూరులో పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహం వద్ద నుంచి గాంధీబొమ్మ సెంటర్ వరకు నిరసన ప్రదర్శన చేపట్టారు. మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట మద్యం సీసాలను ధ్వంసం చేసి ప్రభుత్వానికి తమ నిరసన తెలిపారు. తిరుపతిలో కళ్లకు నల్లరిబ్బన్లు కట్టుకుని నిరసన తెలిపారు. తిరుపతిని మద్యరహిత ప్రాంతంగా ప్రకటించాలని ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.జయంతి, డాక్టర్ పి.సాయిలక్ష్మి డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయచంద్ర, జెవివి నాయకులు ఓ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి నెహ్రూ చౌక్ జంక్షన్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఆదివాసీ గిరిజన మహిళా సంఘం (ఐద్వా అనుబంధం) ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా హుకుంపేటలో ఆందోళన చేపట్టారు. పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలంలోని చించినాడ గ్రామంలో అరుంధతిపేట, పెదపేట, విప్పర్తివారిపేట తదితర ఏరియాల్లో నిరసన చేపట్టారు. ఆకివీడులో రైల్వేస్టేషన్ రోడ్డులోని గేటు వద్ద ప్రదర్శన నిర్వహించారు. అనంతపురం, కళ్యాణదుర్గం, కడప జిల్లా బద్వేలు, విజయనగరంలో మహాత్మాగాంధీ విగ్రహాల వద్ద నిరసన వ్యక్తం చేశారు.

# అరటి రైతు దిగాలు

అమ్మకానికి సిద్ధం చేసిన అరటి గెలలు

- నిరాశాజనకంగా ధర
- దసరా, దీపావళి పైనే ఆశలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

అరటి రైతులకు సీజన్‌లోనూ ఊరట లభించడం లేదు. ఓ వైపు ముహూర్తాలు, మరోవైపు దసరా నవరాత్రులు ప్రారంభం కానున్నప్పటికీ ధరలు మాత్రం ఆశాజనకంగా లేవు. గత సీజన్ కంటే ఈ ఏడాది ఒక్కో గెలపై రూ.100 నుంచి రూ.200 వరకూ ధర పతనమైంది. పండుగ వేళ మంచి ధర పలుకుతుందనుకున్న రైతులకు నిరాశే ఎదురైంది. గతేడాది ఇదే సీజన్‌లో కర్పూర రకం అరటి గెల రూ.300 నుంచి రూ.400 వరకూ ధర పలికింది. ప్రస్తుతం రూ.110 నుంచి రూ.270 మించడం లేదు. చక్రకేళి రకం గెల గత సీజన్‌లో రూ.550 కాగా, ప్రస్తుతం రూ.280కు పతనమైంది. అమృతపాణి రకం కూడా ఇదే బాటలో పయనిస్తోంది. గతేడాది గెల రూ.350 ఉండగా, ప్రస్తుతం రూ.250కు దిగజారింది. మిగిలిన రకాల అరటి పండ్ల ధరలూ ఇలాగే పతమయ్యాయి. ఉమ్మడి తూర్పుగోదావరిలో ఎక్కువగా తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాలో అరటి సాగు చేస్తున్నారు. కాకినాడ జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో అరటి సాగు ఉంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 45 వేల ఎకరాల్లో అరటి సాగవుతోంది. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రావులపాలెం, ఆత్రేయపురం, కొత్తపేట, అంబాజీపేట మండలాల్లో విస్తారంగా సాగులో ఉంది. తూర్పుగోదావరి జిల్లాలో కొవ్వూరు, పెరవలి, ఉండ్రాజవరం, తాళ్లపూడి మండలాల్లోనూ అరటిని అధికంగా సాగు చేస్తున్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా 28 వేల మంది అరటిపై ఆధారపడి జీవిస్తున్నారు. రావులపాలెం మార్కెట్ నుంచి ఒడిశా, తెలంగాణ, తమిళనాడు, కోల్‌కత్తా తదితర రాష్ట్రాలకు అరటి పండ్లు ఎగుమతి చేస్తున్నారు. రావులపాలెం, ఆత్రేయపురం అరటికి మంచి డిమాండ్ ఉంటుంది. సైజు, నాణ్యతతో పాటు రుచి, సువాసనను ఇక్కడి అరటి పండ్లు కలిగి ఉంటాయి. ప్రధానంగా కర్పూరం, తెల్ల చక్రకేళి, బుసావళి, ఎర్ర చక్రకేళి, బొంత తదితర రకాల అరటిని ఇక్కడ రైతులు సాగు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో ఎనిమిది లక్షల టన్నుల వరకూ దిగుబడి వస్తుంది. అరటి సాగుకు ఎకరానికి రూ.90 వేల వరకూ పెట్టుబడి అవుతోంది.

### గిట్టుబాటు కావడం లేదు

గత 20 సంవత్సరాలుగా అరటి సాగు చేస్తున్నాను. ఈ సీజన్‌లో కర్పూర రకం అరటి సాగు చేశాను. పది టన్నులు రూ.95 వేలకు విక్రయించాను. ఈ లెక్కన గెలకు రూ.150 ధర కూడా పలకట్లేదు. మార్కెట్లో రోజుకో ధర ఉంటోంది. ధర ఉందని అధిక సంఖ్యలో గెలలు దించితే ఒకేసారి ధర పడిపోతోంది. అరటి నిల్వ చేసుకునే సౌకర్యాలు లేకపోవడంతో వ్యాపారులు అడిగిన ధరకు విక్రయించక తప్పడం లేదు. సీజన్‌లో అయినా గెలకు రూ.300 వస్తేగానీ గిట్టుబాటు కాదు.

-కరుటూరు జనార్ధనరావు, అరటి రైతు, తీపర్రు, పెరవలి మండలం

# పడకేసిన బిందు సేద్యం!

**రూ.1,107 కోట్ల చెల్లింపులకు కంపెనీలు పట్టు**

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

రాష్ట్రంలో బిందు సేద్యం పడకేసింది. 2024-25 సంవత్సరానికి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం కింద రాష్ట్రానికి రూ.2,673 కోట్లను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉంది. ఇందులో తొలి విడతగా రూ.950 కోట్ల నిధులు విడుదల చేయాల్సి ఉండగా రూ.77 కోట్లు విడుదల చేసింది. ఈ పథకానికి కేంద్రం 33 శాతం, రాష్ట్రం 57 శాతం, రైతులు పది శాతం నిధులు వెచ్చించాలి. ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు (ఎపిఎంఐపి) కింద రాష్ట్రంలో 7.41 లక్షల ఎకరాల సాగు లక్ష్యంగా నిర్దేశించుకుంది. పంటల సాగు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లకు ఎపిఎంఐపి జూన్‌లో శ్రీకారం చుట్టింది. సెప్టెంబర్ 27 వరకు రాష్ట్రవ్యాప్తంగా 2,29,864 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో అత్యధికంగా అనంతపురంలో 35,394, సత్యసాయి 34,386, చిత్తూరు 24,701 అతి తక్కువ విశాఖపట్నం 141, కోనసీమ 290, పశ్చిమ గోదావరిలో 382 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. కడప జిల్లాలో 77,805 ఎకరాల లక్ష్యానికిగానూ 19,000 మంది, అన్నమయ్య జిల్లాలో 88,920 ఎకరాల లక్ష్యానికి గానూ 24,000 మంది నుంచి దరఖాస్తులు వచ్చాయి. ఉమ్మడి కడప జిల్లాలో మొత్తం 336 దరఖాస్తులను స్క్రూటినైజ్ చేసి కలెక్టర్లకు ప్రతిపాదనలను అందజేశారు. మిగితా జిల్లాల్లో దరఖాస్తులు స్క్రూటినైజ్ దశలో ఉన్నట్లు సమాచారం. రాష్ట్రంలోని ఎంఐ కంపెనీలకు గతంలో బకాయి ఉన్న రూ.1,107 కోట్లు చెల్లిస్తేనే క్షేత్రస్థాయిలో డ్రిప్ పరికరాలను ఏర్పాటు చేస్తామని పట్టుబట్టడంతో రాష్ట్రంలోని ఉన్నతాధికారులకు, క్షేత్రస్థాయిలో రైతులకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. ఎపిఎంఐపి రాష్ట్ర ఉన్నతాధికారులు చేతులు ఎత్తేయడంతో ఎంఐ కంపెనీల నాయకులు సిఎం దృష్టికి సమస్యను తీసుకువెళ్లేందుకు సిద్ధమయ్యారు.

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

## కలుషిత నీరు తాగి 25 మందికి అస్వస్థత

ప్రజాశక్తి-జమ్మలమడుగు రూరల్

కడప జిల్లా జమ్మలమడుగులోని కన్నెలూరు, నేతాజీనగర్‌లో కలుషిత నీరు తాగి 25 మంది అస్వస్థతకు గురయ్యారు. బాధితుల వివరాల మేరకు.. గత కొద్ది రోజులుగా కలుషితమై తాగునీరు వస్తోందని, అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ నీరు తాగడం వల్ల పలువురు వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురయ్యారు. వీరు స్థానిక క్యాంబెల్, ప్రభుత్వ ఆస్పత్రి, ప్రయివేటు ఆస్పత్రులలో చికిత్స పొందుతున్నారు. చికిత్స పొందుతున్న వారిని ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి, ఎపి చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరనాల శివ నారాయణ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## పుష్ప2తో ఐటిసి మంగళదీప్ భాగస్వామ్యం

హైదరాబాద్ : ప్రముఖ అగరుబత్తిల బ్రాండ్ ఐటిసి మంగళదీప్ త్వరలో విడుదల కానున్న పుష్ప2 ది రూల్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు తెలిపింది. ఇందులో భాగంగా మంగళ్‌దీప్ సెంట్ 3 ఇన్ 1 అగర్బత్తి ప్యాక్‌ను విడుదల చేశామని ఆ కంపెనీ ప్రతినిధి గౌరవ్ తాయల్ తెలిపారు. అల్లూ అర్జున్ ముఖ చిత్రంతో రానున్న వీటిని తొలుత దక్షిణాదిలో అందుబాటులోకి తేనున్నామన్నారు.

## ఆకాయ్ నుంచి నూతన శ్రేణీ టివిలు

హైదరాబాద్ : వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా అకాయ్ ఇండియా ఈ పండుగ సీజన్‌లో పెద్ద పరిమాణంలో 190 సెంటీమీటర్లు, 254 సెంటీమీటర్ల టివిలను ఆవిష్కరించినట్లు తెలిపింది. వీటి ధరలను వరుసగా రూ.99,900, రూ.3,99,999గా నిర్ణయించింది. ఆండ్రాయిడ్ 11తో నడుస్తున్న ఈ సిరీస్‌లో అధునాతన 4కె క్యూఎల్ఇడి డిస్‌ప్లే టెక్నాలజీ, డాల్బీ విజన్, డాల్బీ అట్మాస్ సౌండ్ ఫీచర్లు ఉన్నాయని పేర్కొంది. వీటిపై రెండేళ్ల వారంటీ ఉంటుందని తెలిపింది.


**N.A.M.ఎక్స్‌ప్రెస్ వే లిమిటెడ్**

తేదీ.02.10.2024న వెలువడిన పత్రిక బహిరంగ ప్రకటనకు సవరణ (Corrigendum)

**బహిరంగ ప్రకటన**

తేది.03 అక్టోబర్, 2024 00:00 గంటల నుండి వర్తించు తుమ్మలచెరువు టోల్ ప్లాజా (కి.మీ.110+200) వద్ద టోల్ రుసుము సవరణపై పబ్లిక్ నోటిఫికేషన్. ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా తేది.23.07.2010నాటి రాయితీ ఒప్పందానికి అనుగుణంగా, లేఖ సంఖ్య:10012024/F-88/GM/ DCE-1/DEE5/ AEE24/NAM (PPP)/Toll/2023-24, తేదీ.30.09.2024 ఆధారంగా చీఫ్ ఇంజనీర్ (ఆర్&బి), ఎస్‌హెచ్& మేనేజింగ్ డైరెక్టర్, ఏపిఆర్‌డిసి, 5వ అంతస్తు, (ఆర్&బి) హెచ్‌ఓడి కాంప్లెక్స్, లబ్బిపేట, ఎంజి రోడ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ ద్వారా ఆమోదించిన టోల్ రుసుము మరియు నెం.21, తేది.20.01.2014 ఆధారంగా గెజిట్‌లో ఫీజు నోటిఫికేషన్ ప్రచురణను అనుసరించి, పల్నాడు జిల్లా, పిడుగురాళ్ల మండలం, తుమ్మలచెరువు గ్రామానికి సమీపంలో ఉన్న తుమ్మలచెరువు టోల్ ప్లాజా కిమీ 110+ 200 వద్దఉన్న తుమ్మలచెరువు టోల్ ప్లాజా కోసం 69.660 కిలోమీటర్ల నాలుగు లేన్‌లు, రాష్ట్ర రహదారి-2 కి సంబంధించి 03 అక్టోబర్, 2024న 00.00 గంటల వినియోగానికి యూజర్ ఫీజు రేట్లు దిగువ ధరల వద్ద సవరించబడ్డాయి.

| వాహనం రకం | తుమ్మలచెరువు టోల్ ప్లాజా | | |
|---|---|---|---|
| | ఒకసారి ప్రయాణం(రూ.) | రోజువారీ పాస్ (రూ.) | నెలవారీ పాస్ (రూ.) |
| కారు/ జీప్/వ్యాన్ | 76 | 114 | 2287 |
| లైట్ కమర్షియల్ వెహికల్ / మినీబస్ | 152 | 229 | 4573 |
| బస్సు/ ట్రక్ | 305 | 457 | 9147 |
| మల్టీ యాక్సెల్ వెహికల్ / హెవీ కన్‌స్ట్రక్షన్ వెహికల్ | 762 | 1143 | 22867 |

**1) స్థానిక వాహనాలకు రాయితీలు (ప్లాజా లొకేషన్ నుండి 20 కి.మీ.ల పరిధిలోకి వస్తాయి):**
**ఎ) కారు/జీప్/వ్యాన్ (వాణిజ్య ప్రయోజనం):** ప్లాజా ప్రదేశం నుండి 20 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాలు/పట్టణాలు/నగరాల నివాసితులకు రూ.390/- ఛార్జీతో నెలవారీ పాస్ అందించబడుతుంది. వాణిజ్య ప్రయోజనం కాకుండా ఇతర కార్లకు పూర్తిగా మినహాయింపు వుంటుంది.
**బి) ఎల్‌సివి / ట్రక్:** 20 కి.మీ లోపల అనగా వాహనం యొక్క తిరుగు వివరాలను స్పష్టంగా పేర్కొంటూ, మొదలు మరియు గమ్యస్థానానికి సంబంధించిన వస్తువుల చలాన్ చెల్లించిన రుజువును సమర్పించిన తర్వాత రాయితీ రుసుము స్థానిక రవాణా ఆపరేటర్ల నుండి ఛార్జ్ చేయబడుతుంది. అటువంటి రవాణాకు రుసుము ప్రతి ప్రవేశానికి ట్రక్కులకు రూ.65/- మరియు ప్రతి ప్రవేశానికి లైట్ కమర్షియల్ వాహనాలకు రూ.40/- ఉంటుంది.
**2)** నెం.21, తేది.20.01.2014నాటి గెజిట్‌లో పేర్కొన్న విధంగా వాహనాలకు మినహాయింపు ఉంటుంది.
**3) ఓవర్‌లోడ్ వాహనాలకు అదనపు రుసుము:**
అటువంటి చట్టాలలో నిర్దేశించబడిన అనుమతించదగిన పరిమితికి మించి లోడ్‌చేయబడిన వాహనాన్ని డ్రైవింగ్‌చేసే ఏ వ్యక్తి అయినా వర్తించే చట్టాల క్రింద కలిగించే బాధ్యతకు పక్షపాతం లేకుండా, రాయితీదారు తన నిర్దేశించిన ప్రకారం అదనపు రుసుమును ("అదనపు రుసుము") తిరిగి పొందవచ్చు అటువంటి ఉపయోగం ద్వారా ప్రాజెక్ట్ హైవేకి కారణమైన క్షీణతకు బదులుగా. అదనపు రుసుము మించకూడదు.
ఎ) సదరు వాహనం యొక్క ఓవర్‌లోడింగ్ అనుమతించదగిన లోడ్‌లో 10%(పదిశాతం) కంటే ఎక్కువ అయితే దానిలో 20%(ఇరవై శాతం) కంటే ఎక్కువ లేకపోతే రుసుములో 50% (యాభై శాతం) మరియు
**బి)** సదరు ఓవర్‌లోడింగ్ అనుమతించదగిన లోడ్‌లో 20% మించి ఉంటే ఫీజులో 100% (వంద శాతం).

అత్యవసర సేవలకు కోసం సంప్రదించు నెంబరు: +91 9121282530 (తుమ్మలచెరువు టోల్ ప్లాజా)

**రిజిష్టర్డు ఆఫీసు: బి-376, అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్, నిర్మాణ్ విహార్, న్యూ ఢిల్లీ - 110092**

సంపాదకీయం

# మరో నిదర్శనం

బిజెపి ఏలుబడిలో దర్యాప్తు సంస్థలు దుర్వినియోగమవుతున్న తీరుకు ఎన్‌డిటివి మాజీ ప్రమోటర్లు ప్రణయ్ రాయ్, రాధికా రాయ్‌ల ఉదంతమే తాజా ఉదాహరణ! 2017లో వీరిపై నమోదు చేసిన కేసును సిబిఐ మంగళవారం మూసివేసింది. ఏడు సంవత్సరాల సుదీర్ఘ దర్యాప్తు కూడా ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో సిబిఐకి ఈ చర్య తప్పనిసరిగా మారింది. కేసు క్లోజర్ రిపోర్టులో కూడా ఇదే విషయాన్ని సిబిఐ అధికారులు పేర్కొన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వ ప్రజా కంటక విధానాలపై ఎలుగెత్తిన ఎన్‌డిటివిని గౌతమ్ అదానీ స్వాధీనం చేసుకుని, దాని నోరు పూర్తిగా నొక్కేసిన తరువాతే ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. ఐసిఐసిఐ బ్యాంకుకు 48 కోట్ల రూపాయల మేర నష్టం కలిగించారంటూ 2017 జూన్‌లో వీరిపై సిబిఐ ఎఫ్‌ఐఆర్ నమోదు చేసింది. 2009లో జరిగిన రుణ సెటిల్మెంట్‌లో ఉద్దేశపూర్వకంగా మోసపూరిత విధానాలు అవలంబించడం ద్వారా బ్యాంకుకు 'రాయ్'లు ఈ నష్టం కలిగించారని సిబిఐ ఆరోపించింది. తమకు నష్టం కలిగిందంటూ ఐసిఐసిఐ బ్యాంకు ఎటువంటి ఫిర్యాదు చేయకుండానే, ఒక ప్రైవేటు వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సిబిఐ ఈ దర్యాప్తు ప్రారంభించడం గమనార్హం! ఈ చర్యను సిబిఐకి చెందిన మాజీ ఉన్నతాధికారులు సైతం తప్పు పట్టారు. అయినా, సిబిఐ 'రాయ్'ల నివాసాలతో పాటు ఎన్‌డిటివి కార్యాలయాలపైనా దాడులు చేసి భయోత్పాతాన్ని సృష్టించింది. 2019లో 35కు పైగా షెల్ కంపెనీలు వున్నాయంటూ మరో కేసును దాఖలు చేసింది. ఈ చర్యలను పత్రికా స్వేచ్ఛపై దాడిగా పేర్కొంటూ దేశ వ్యాప్తంగా జర్నలిస్టులు ఆందోళన చేశారు. ప్రతిపక్షాలు కూడా వీరికి మద్దతు తెలిపాయి. అయితే, అధికారంలో ఉన్న వారికి అత్యంత విశ్వసనీయంగా ఉండటానికే అలవాటు పడిన సిబిఐ వీటిని ఏమాత్రం పట్టించుకోలేదు. సిబిఐతో పాటు ఇడి, ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్లు కూడా రంగంలోకి దిగాయి. 2022లో గౌతమ్ అదానీ గ్రూపు దొడ్డిదారిన ఎన్‌డిటివిని స్వాధీనం చేసుకుంది. ఎలాంటి ఆధారాలను చూపలేక సిబిఐ కేసును క్లోజ్ చేయడంతో ఈ వేధింపులు ఎందుకు జరిగాయో, ఎవరికోసం జరిగాయో దేశమంతా స్పష్టమైంది.

స్వతంత్ర మీడియా సంస్థగా 'రాయ్'ల హయాంలో ఎన్‌డిటివి దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన సంగతి తెలిసిందే. ప్రజలను చీల్చే మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగాను, రైతాంగ ఆందోళనలకు మూల కారణాల వంటి అంశాలపైనా ఎన్నో కథనాలను ప్రసారం చేసింది. ఎన్‌డిటివిని అదానీ స్వాధీనం చేసుకోవడం స్వతంత్ర మీడియాపై జరిగిన పెను దాడిగా పలువురు అభివర్ణించారు. తనకు గిట్టని వారిపై మోడీ సర్కారు అమలు చేసే కక్ష సాధింపు చర్యలకు అది నిదర్శనం. ఈ తరహా కథనాలను వెలుగులోకి తీసుకొచ్చినందుకే న్యూస్‌క్లిక్ ఎడిటరైన 74 సంవత్సరాల ప్రబీర్ పురకాయస్థపై మోడీ ప్రభుత్వం విరుచుకుపడింది. విదేశాల నుండి అక్రమంగా నిధులు వచ్చాయని ఆరోపిస్తూ 225 రోజుల పాటు జైలులో నిర్బంధించింది. అరెస్టుకు ముందు ఆయన నివాసం, కార్యాలయాలపై దాడులు చేసి భయోత్పాతం సృష్టించింది. చివరకు దేశ అత్యున్నత న్యాయస్థానం ఆయన అరెస్టును, రిమాండ్‌ను చట్ట వ్యతిరేకమైనవిగా పేర్కొంటూ బెయిల్ మంజూరు చేసింది.

ఇలా చెబుతూ పోతే ఒకటా, రెండా...భావప్రకటన, మీడియా స్వేచ్ఛల మీద మోడీ ప్రభుత్వం చేస్తున్న దాడులు ఎన్నో! ఉగ్రవాద కార్యకలాపాల నియంత్రణకు ఉద్దేశించిన అన్‌లాఫుల్ యాక్టివిటీస్ (ప్రివెన్షన్) యాక్టు -1967 (ఉపా) కింద దేశ వ్యాప్తంగా ఎందరో మేధావులను, రచయితలను, కళాకారులను మోడీ ప్రభుత్వం అరెస్ట్ చేసింది. దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన బీమాకోరెగావ్ కేసు దీనికో ఉదాహరణ! 2018లో ప్రారంభమైన ఈ కేసులో వివిధ ప్రాంతాలకు చెందిన 16 మంది హక్కుల కార్యకర్తలను మోడీ ప్రభుత్వం అరెస్ట్ చేసి నిర్బంధించింది. వీరిలో ఒక్కరిపై కూడా ఇంత వరకు ఆరోపణలు నిరూపితం కాలేదు. దీంతో ఒకరి తరువాత ఒకరు బెయిల్‌పై విడుదలవుతున్నారు. ఉపా కేసుల్లో కేవలం 2.8 శాతం మందిపైనే నేరం రుజువై శిక్ష పడుతున్నట్లు ఒక అధ్యయనంలో తేలింది. ఈ తరహా అణచివేత విధానాలకు వ్యతిరేకంగా సంఘటిత పోరాటం చేయడమే ప్రజాతంత్ర శక్తుల కర్తవ్యం!

మహనీయుల మాట

ఒక రాజకీయవేత్త తరువాతి ఎన్నికల గురించి ఆలోచిస్తాడు. రాజనీతిజ్ఞుడు తరువాతి తరం గురించి ఆలోచన చేస్తాడు.

- జేమ్స్ ఫ్రీమేన్ క్లార్కే, అమెరికన్ రచయిత.

అంతర్జాతీయం

# శ్రీలంక యువతలో చిగురించిన కొత్త ఆశ

అతుల్ చంద్ర

విజయ్ ప్రసాద్

**2019లో మరో 21 వామపక్ష, మధ్యేవాద వామపక్ష పార్టీలతో కలిసి ఉమ్మడి కార్యక్రమంతో అవినీతికి, ఐ.ఎం.ఎఫ్ షరతులకి, ప్రజా బడ్జెట్ కోతలకి వ్యతిరేకంగా ఎన్.పి.పి కూటమి నిర్మాణానికై పనిచేసింది. ఎన్.పి.పి కూటమిలోని పార్టీలకు లోతైన సైద్ధాంతిక విబేధాలు ఉన్నప్పటికీ ఈ ఉమ్మడి కార్యక్రమం ఆధారంగా జాతీయ స్థాయిలో ప్రజల ముందు ఒక ఆర్థిక, రాజకీయ ప్రత్యామ్నాయాన్ని పెట్టగలిగింది. స్వదేశీ పారిశ్రామిక అభివృద్ధి, పారిశ్రామిక స్వయం ప్రతిపత్తి, వ్యవసాయంలో ప్రజాహిత సంస్కరణలు ఈ ఉమ్మడి కార్యక్రమంలో భాగం. నాయకత్వంలో ఉన్న జె.వి.పి కొన్ని కీలక పరిశ్రమల జాతీయీకరణను (ముఖ్యంగా విద్యుత్, చమురు వంటి ప్రజావసరాలు), బడా వర్గాలపై పన్ను పెంచే ప్రగతిశీలక ఆదాయ పన్ను విధానాన్ని, విద్య, వైద్యం ఇతర సామాజిక వ్యయాలకు బడ్జెట్ పెంపును, కూటమి విధానాలుగా ముందుకు తెచ్చింది. అంతర్జాతీయ విత్త పెట్టుబడి ఎగదోసిన ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న శ్రీలంక ప్రజలను కూటమి ఆర్థిక స్వయం ప్రతిపత్తి ఎజెండా బాగా ఆకట్టుకుంది. దశాబ్దాలుగా జాతి వైషమ్యాలతో సతమతమవుతున్న శ్రీలంక సమాజానికి ఈ ఎజెండా ఒక కొత్త దారి చూపింది.**

శ్రీలంక అధ్యక్ష ఎన్నికల్లో జన విముక్తి పెరుమన (జె.వి.పి) నాయకత్వాన ఏర్పడిన నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్.పి.పి) కూటమి గెలుపొందింది. గత పదేళ్లుగా వామపక్ష పార్టీ అయిన జె.వి.పి కి నాయకత్వం వహించిన దిసనాయకె, తనతో పాటుగా బరిలో ఉన్న 37 మంది అభ్యర్థులపై గెలుపు సాధించి, అధ్యక్ష పదవిని చేపట్టాడు. ఆయన ఓడించిన వారిలో ఇప్పటి వరకు అధ్యక్షునిగా ఉన్న యునైటెడ్ నేషనల్ పార్టీ (యు.ఎన్.పి) నాయకుడు రణిల్ విక్రమ సింఘేతో పాటు, రెండవ స్థానంలో గట్టి పోటీనిచ్చిన సమాగి జన బాలవేగవ (ఎస్.జె.బి) అభ్యర్థి సజిత్ ప్రేమదాస ఉన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా శ్రీలంక ఎన్నికలను, రాజకీయాలను శాసించిన రెండు పార్టీలు పోదు జన పెరుమన (ఎస్.ఎల్.ఎల్.పి), యు.ఎన్.పి లకు ఈ ఎన్నికలలో గట్టి దెబ్బ తగిలింది.

మొత్తమ్మీద చూస్తే, దిసనాయకె గెలుపును చారిత్రిక విజయంగా చూడాల్సిందే. శ్రీలంక చరిత్రలో మొట్టమొదటిసారి, మార్క్సిస్టు చరిత్ర ఉన్న ఓ రాజకీయ పార్టీ అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందింది. అందరూ ఎ.కె.డి అని పిలిచే, దిసనాయకె కొలంబోకి దూరంగా, ఉత్తర-మధ్య శ్రీలంకలోని ఓ శ్రామిక వర్గ కుటుంబంలో 1968లో పుట్టాడు. ఆయన శ్రీలంక విద్యార్థి ఉద్యమంలో, తరువాత జె.వి.పి కార్యకర్తగా రాజకీయ పరిణితి చెందాడు. ప్రపంచంలో మొట్టమొదటి మహిళా దేశాధ్యక్షురాలైన సిరిమావో బండార నాయకె కుమార్తె, 1994 నుండి 2005 వరకు శ్రీలంక అధ్యక్షురాలిగా ఎన్నికైన చంద్రిక కుమార తుంగతో 2004లో జె.వి.పి కి పొత్తు కుదిరింది. కుమార తుంగ ప్రభుత్వంలో వ్యవసాయ మంత్రిగా ఉన్న దిసనాయకెకి అప్పుడే మంచి కార్యదక్షుడిగా పేరొచ్చింది. ఆయన హయాంలో శ్రీలంక వ్యవసాయ విధానంపై దేశంలో అప్పట్లో విస్తృతంగా చర్చలు జరిగాయి. దిసనాయకె 2019లోనూ ఎన్‌పిపి తరపున అధ్యక్ష ఎన్నికలలో పోటీ చేశాడు.

**శ్రీలంకలో ఆర్థిక సంక్షోభం**

శ్రీలంక రాజధాని కొలంబో వీధుల్లో 2022లో జరిగిన 'అరగలయ' నిరసనకారులు అధ్యక్షుడి ఇంటిని చుట్టుముట్టి ఆక్రమించడం, ఆ పరిస్థితుల్లో అధ్యక్షుడు గొటబయ రాజపక్సే కొలంబో వదిలిపోవాల్సి రావడం తెలిసిందే. 2022 నాటికి పూర్తిగా సన్నగిల్లిన ప్రజల ఆర్థిక పరిస్థితి, నిరుద్యోగం, తిండి, చమురు, మందుల వంటి అత్యవసర వస్తువుల కొరత-ఈ అరగలయ (నిరసనలు) వెనుక ఉన్న కారణాలు. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న శ్రీలంక ప్రభుత్వం విదేశీ అప్పులను తీర్చలేక చేతులెత్తేసింది. గొటబయ రాజీనామా తరువాత, అమెరికా కూటమి పట్ల సుముఖంగా ఉంటూ శ్రీలంకలో సరళీకరణ ఆర్థిక విధానాల అమలుకు ఆద్యుడైన విక్రమ సింఘే అధ్యక్ష పదవిని ఆక్రమించాడు. ప్రజాసమ్మతం లేని విక్రమ సింఘే పాలనలో, భారీ నిరసనలకు కారణమైన ఏ ఒక్క సమస్యని తీర్చే ప్రయత్నం జరగలేదు. విక్రమ సింఘే ప్రభుత్వం 2023లో అంతర్జాతీయ విత్త సంస్థ (ఐ.ఎం.ఎఫ్) ముందు మోకరిల్లి 2.9 వందల కోట్ల డాలర్ల అప్పు పొందింది. ఇలా షరతులతో కూడిన అప్పు ఇచ్చి శ్రీలంక ఆర్థిక వ్యవస్థలో కల్పించుకోవడం, గత అరవై ఏళ్లలో ఇది పదిహేడవ సారి. ఐ.ఎం.ఎఫ్ కూడా షరతుల్లో భాగంగా విద్యుత్ సబ్సిడీలకు భారీ కోత పెట్టి, వస్తువులపై వేసే వాల్యూ యాడెడ్ టాక్స్ (వ్యాట్)ని రెండింతలు చేసి 18 శాతానికి తెచ్చింది. ఈ పరిస్థితిలో ఐ.ఎం.ఎఫ్ షరతుల వల్ల, ముందు వెనుకలు చూడకుండా విచ్చలవిడిగా అధిక వడ్డీలకి అప్పులిచ్చిన అంతర్జాతీయ విత్త వ్యాపారులకు ఎటువంటి నష్టం కలుగలేదు. అప్పుల భారం మాత్రం శ్రీలంక కార్మిక వర్గంపై పడింది.

ప్రజలను కడగళ్లకు గురిచేస్తున్న ఈ ఐ.ఎం.ఎఫ్ ఒప్పందాన్ని తిరగ రాయించి...ప్రజల మీద భారం తగ్గించి, అప్పులిచ్చిన తరువాత ఆ రిస్కు భరించవలసిన బాధ్యత ఉన్న అంతర్జాతీయ విత్త పెట్టుబడిదారులచే అప్పు తరుగుకి ఒప్పించే దిశగా అడుగులు వేస్తామని దిసనాయకె అంటున్నారు. ఆదాయ పన్ను పరిమితిని తగ్గించి, నిత్యావసర వస్తువులపై విక్రమ సింఘే ప్రభుత్వం వేసిన పన్నులను వెనక్కి తీసుకుంటామని వాగ్దానం చేశారు. ఈ వాగ్దానాలను నిలబెట్టుకుని, సంస్థాగతంగా వేళ్లూనుకొని ఉన్న అవినీతిని అదుపు చేయగలిగితే, దిసనాయకె శ్రీలంక రాజకీయాలపై గట్టి ముద్ర వేస్తారు. అంతర్యుద్ధం వల్ల గాయపడిన శ్రీలంక సమాజానికి, పెద్ద రాజకీయ పార్టీల చేత భంగపడి ఉన్న శ్రీలంక ప్రజలకు ఊరట కలిగించిన వారవుతారు.

**అధ్యక్ష భవనంలో మార్క్సిస్టు**

జన విముక్తి పెరుమన (పీపుల్స్ లిబరేషన్ ఫ్రంట్-పి.ఎల్.ఎఫ్) 1965లో ఒక మార్క్సిస్ట్-లెనినిస్టు పార్టీగా ఏర్పడింది. రోహన విజేవీర (1943-1989) నాయకత్వాన జె.వి.పి, శ్రీలంకలో పాతుకుపోయిన సంస్థాగత ప్రజా వ్యతిరేక వ్యవస్థపై రెండు మార్లు (1971లో ఒకసారి, 1987 నుండి 1989 మధ్య మరోసారి) సాయుధ తిరుగుబాటు లేవనెత్తింది. ఈ రెండు తిరుగుబాట్లను ప్రభుత్వం ఉక్కుపాదంతో అణిచివేసింది. ఈ క్రమంలో వేలాదిమంది చనిపోయారు. రోహన విజేవీర కూడా హత్య గావించబడ్డారు. ఈ ఘటనల తరువాత 1989లో జె.వి.పి, సాయుధ పోరాటం విరమించుకుని ఎన్నికల ప్రజా రాజకీయాలలో పాలు పంచుకోవాలని నిర్ణయించింది. అప్పటి తిరుగు బాటులో ఎందరో ముఖ్య నాయకులను కోల్పోయిన స్థితిలో, సోమవంశ అమెర సింఘే (1943-2016) నాయకత్వాన జె.వి.పి పార్టీ పునర్నిర్మాణం చేపట్టింది. అమెర సింఘే తరువాత దిసనాయకె నాయకత్వంలో జె.వి.పి ఎన్నికల బరిలో ఉంటూ, ప్రజల్లోకి తమ సోషలిస్టు ఆర్థిక, సామాజిక విధానాలను తీసుకుపోతూ పార్లమెంటరీ రాజకీయ పార్టీగా ఎదిగింది. దిసనాయకె జె.వి.పి రెండో తరం నాయకులు. పార్టీ సంస్థాగత నాయకత్వం కన్నా...ఓ ఇరవై ఏళ్ల తర్వాత వచ్చిన ఈ ప్రస్తుత నాయకత్వం...గత ముప్పై ఏళ్లుగా తమ రాజకీయాలను, సిద్ధాంతాలను శ్రీలంక శ్రామిక, రైతు, పేద వర్గాలలోకి తీసుకెళ్లడంలో ముందడుగు వేసింది.

కానీ మరోవైపు శ్రీలంక తమిళుల పట్ల జె.వి.పి విధానంపై అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా అంతర్యుద్ధ సమయంలో, ఎల్.టి.టి.ఇ సాయుధ వేర్పాటువాదం పట్ల అవలంబించాల్సిన విధానం పట్ల జె.వి.పి వైఖరి సింహళ జాతీయవాదులకి దగ్గరగా ఉంది. తమిళుల విషయంపై, కొందరు జె.వి.పి నాయకులు అప్పుడప్పుడు బయల్పరిచే సింహళ మితవాద ధోరణిపై ప్రశ్నలు ఇంకా ఉన్నాయి. మితిమీరిన లంచగొండితనం, అవినీతి, కుటుంబ రాజకీయాలతో విసుగెత్తిన ప్రజలు దిసనాయకె వ్యక్తిగత నిజాయితీ, నిరాడంబరత లకు ఆకర్షితులు అయ్యారనడంలో సందేహం లేదు. తమిళ, సింహళ స్పర్ధలు ఇకపై రాజకీయాలను శాసించకూడదన్న ఆయన వైఖరి కూడా ప్రజల అంగీకారం పొందింది.

గత కొన్నేళ్లుగా పార్టీ పునర్నిర్మాణం జరిగిన క్రమంలో, ఒంటరిపోరు సరిపోదన్నది జె.వి.పి అవగాహన. 2019లో మరో 21 వామపక్ష, మధ్యేవాద వామపక్ష పార్టీలతో కలిసి ఉమ్మడి కార్యక్రమంతో అవినీతికి, ఐ.ఎం.ఎఫ్ షరతులకి, ప్రజా బడ్జెట్ కోతలకి వ్యతిరేకంగా ఎన్.పి.పి కూటమి నిర్మాణానికై పనిచేసింది. ఎన్.పి.పి కూటమిలోని పార్టీలకు లోతైన సైద్ధాంతిక విబేధాలు ఉన్నప్పటికీ ఈ ఉమ్మడి కార్యక్రమం ఆధారంగా జాతీయ స్థాయిలో ప్రజల ముందు ఒక ఆర్థిక, రాజకీయ ప్రత్యామ్నాయాన్ని పెట్టగలిగింది. స్వదేశీ పారిశ్రామిక అభివృద్ధి, పారిశ్రామిక స్వయం ప్రతిపత్తి, వ్యవసాయంలో ప్రజాహిత సంస్కరణలు, ఈ ఉమ్మడి కార్యక్రమంలో భాగం. నాయకత్వంలో ఉన్న జె.వి.పి కొన్ని కీలక పరిశ్రమల జాతీయీకరణను (ముఖ్యంగా విద్యుత్, చమురు వంటి ప్రజావసరాలు), బడా వర్గాలపై పన్ను పెంచే ప్రగతిశీలక ఆదాయ పన్ను విధానాన్ని, విద్య, వైద్యం ఇతర సామాజిక వ్యయాలకు బడ్జెట్ పెంపును, కూటమి విధానాలుగా ముందుకు తెచ్చింది. అంతర్జాతీయ విత్త పెట్టుబడి ఎగదోసిన ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న శ్రీలంక ప్రజలను కూటమి ఆర్థిక స్వయం ప్రతిపత్తి ఎజెండా బాగా ఆకట్టుకుంది. దశాబ్దాలుగా జాతి వైషమ్యాలతో సతమతం అవుతున్న శ్రీలంక సమాజానికి ఈ ఎజెండా ఒక కొత్త దారి చూపింది.

ఈ ఎజెండాని కార్యరూపంలో పెట్టి, శ్రీలంక పారిశ్రామిక స్వయంప్రతిపత్తికి పునాదులు వేయడంలో ఎంతవరకు సఫలమవుతారో ముమ్ముందు చూడాల్సి వుంది. ఏదేమైనా, దిసనాయకె గెలుపుతో మార్పు కోసం ఎదురు చూస్తున్న నేటి తరానికి ఓ కొత్త ఊపిరి అందింది. తమ శ్రీలంక ఐ.ఎం.ఎఫ్ కబంధ హస్తాల నుండి బయటపడి, సమగ్ర జాతీయ అభివృద్ధి వైపు అడుగులు వేయగలదన్న కొత్త ఆశ ఈ రోజు యువతలో చిగురించింది.

/వ్యాసకర్తలు 'ట్రైకాంటినెంటల్: ఇన్‌స్టిట్యూట్ ఫర్ సోషల్ రీసెర్చ్'లో పనిచేస్తున్నారు/

జనవాక్యం

## కనుమరుగౌతున్న కరచాలనాలు

కరచాలనం (షేక్ హ్యాండ్) నాకు ఇష్టమైన పలకరింపు విధానం. నమస్కారం పెట్టడంలో భక్తి, గౌరవం ఉండగా...కరచాలనంలో దగ్గరతనం, స్నేహం ఉంటాయి. ఈ పురాతన ప్రక్రియ అన్ని దేశాల్లో ఉంది. జపాన్‌లో ఉందో లేదో డౌటు. వాళ్లయితే వంగి పలకరించు కుంటారు. క్రీస్తుపూర్వం ఐదో శతాబ్దం తాలూకు చిత్రాల్లో కూడా కరచాలనం చేస్తున్న బొమ్మలు కనబడతాయి. వ్యాపార వ్యవహారాల్లో, క్రీడల్లో, వివిధ అధికారిక, అనధికారిక కార్యక్రమాల్లో, కలిసినప్పుడో, విడిపోయేటప్పుడో, సంధి కుదిరినపుడో, పరిచయం అవుతూనో షేక్ హ్యాండ్ ఇచ్చుకోవడం కనబడుతూ ఉంటుంది. అయితే గమనిస్తే ఈ మధ్య అది రొటీన్‌గా ఉండడం తగ్గినట్లు తెలుస్తోంది. బహుశా కరోనా తర్వాత ఆ అలవాటు పబ్లిక్‌లో తగ్గిపోతున్నట్టు అనిపిస్తోంది. ఆరోగ్యరీత్యా కరచాలనం బదులు నమస్కారంతో సరిపెట్టడం మంచిదే కావచ్చు. జలుబు, కళ్ల కలక, కరోనా లాంటి సాంక్రమిక వ్యాధుల్ని దృష్టిలో పెట్టుకున్నపుడు. కానీ ఇద్దరు కలవడం, కరచాలనం చేసుకోవడంలోని ఆ 'ఫీల్' మాత్రం రాదు. టెన్నిస్‌లో గెలిచిన నాడల్, ఓడిపోయిన ఫెడరర్ షేక్ హ్యాండ్ ఇవ్వడం చూస్తే ఎంత బాగుంటుంది! అలాగే అమెరికా అధ్యక్ష పీఠం కోసం వాదులాడుకొనే ముందు ట్రంప్ దగ్గరకు వెళ్లి ఆయన ప్రత్యర్థి హారిస్ కరచాలనం చెయ్యడం కూడా. ఎంత వంగి నమస్కారం పెట్టినా ఆ ఫీల్ వస్తుందా? ఇవన్నీ ఎందుకు చెప్పడం అంటే నాకు, మీ అందరిలాగే, చిన్నప్పటి నుంచీ కరచాలనం అలవాటు. మిత్రులెటూ సరి. పరిచితులైనా, అపరిచితులైనా కలిసినప్పుడు చెయ్యి ముందుకు పోతుంది. ప్రజా జీవనంలో ఉన్నపుడు కొన్ని వేల కరచాలనాలు తప్పవు. కారు కదిలి పోతున్నా, ముందుకు నడిచిపోతున్నా పరిగెత్తుకు వచ్చి కరచాలనం చేస్తుంటారు. క్షణమే అయినా అదో తృప్తి. మనం పెద్దవాళ్ల దగ్గర నుండి అందుకున్నపుడు ఆ ఫీల్ వెంటనే పోదు. ప్రముఖుల కర స్పర్శ, ఆ జ్ఞాపకం, సందర్భంతో సహా పదికాలాల పాటు మనసులో పదిలంగా ఉండిపోతుంది. నాకైతే కలాం, కె.ఆర్. నారాయణ్ లని తలుచుకున్నపుడు వారిచ్చిన షేక్ హ్యాండ్ తాజాగా వున్న భావం కలుగుతుంది. అందుకనే ప్రజా జీవనంలో షేక్ హ్యాండ్ సంస్కృతి తగ్గకూడదని నా భావన.

-డా.డి.వి.జి.శంకరరావు, మాజీ ఎంపీ, పార్వతీపురం, విజయనగరం.

అభిప్రాయం

# గుర్తింపునకు నోచుకోని ఫార్మసిస్టులు

జీవిత కాలంలో ఏదో ఒక సమయంలో రోగాల బారిన పడుతుంటాం. ఆ జబ్బు నయం చేసేందుకు కావాల్సింది ప్రధానంగా ఔషధం. వీటి తయారీలో కీలకంగా వ్యవహరించేవారే ఫార్మసిస్టు. కోవిడ్ బారిన పడి ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనల నుంచి కుటుంబాలు ఇంకా తేరుకోనేలేదు. మానవ సమాజాన్ని అల్లకల్లోలం చేసిన ఈ మహమ్మారిని రూపుమాపేందుకు జరిగిన కృషిలో ఫార్మసిస్టులు కీలక పాత్ర పోషించారు. వ్యాక్సిన్లు తయారు కావడానికి అహర్నిశలు కృషి చేసి కోట్లాదిమంది ప్రజల ప్రాణాలను కాపాడిన ఘనత వారికి దక్కుతుంది.

ప్రపంచ వ్యాప్తంగా రోజురోజుకూ పెరిగిపోతున్న కొత్త కొత్త రోగాలకు తగ్గట్టుగా వైరస్‌లను దృష్టిలో పెట్టుకొని కొత్త ఔషధాలను తయారు చేయడం, నివారణ మార్గాలను కనుగొనడంలో ఫార్మసిస్టుల పాత్ర కీలకమైనది. ఔషధ తయారీ వాటి నాణ్యత ప్రమాణాలను పర్యవేక్షించటం, వ్యాధిగ్రస్తులకు మంచి మందులు వినియోగం, తగు సూచనలు, సలహాలు ఇవ్వడం, వాటి దుష్ఫలితాల పట్ల అవగాహన కల్పించడంలో ఫార్మసిస్టుల పాత్ర వెలకట్ట లేనిది. కానీ ఫార్మసిస్టులకు మన దేశంలోని పాలక వర్గాలు సరైన గుర్తింపు ఇవ్వడం లేదు. దీంతో వారి సేవల్ని ప్రజలు నియోగించు కోలేకపోతున్నారు.

రోగికి, డాక్టర్‌కు మధ్య ఫార్మసిస్టు వారధి లాంటి వాడు. వ్యాధిని గుర్తించి తగిన మందులు సూచించేవాడు వైద్యుడైతే...ఔషధ ఎంపిక, మోతాదు వినియోగం సమస్తం అవగాహన కల్పించేది ఫార్మసిస్ట్ మాత్రమే. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అత్యవసర పరిస్థితుల్లో డాక్టర్ లేనప్పుడు రోగికి చికిత్స చేసేది ఫార్మసిస్టే. కేంద్ర ఆరోగ్య శాఖ 'జాతీయ ఆరోగ్య విధానం-2017' ఫార్మసిస్టుల విశిష్టతను గుర్తించింది. అజిత్ ప్రసాద్ జైన్ అధ్యక్షతన ఏర్పాటైన స్టడీ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ కమిటీ చిన్నపాటి వైద్యశాలలో కూడా ముగ్గురు ఫార్మసిస్టులు

ఉండాలని 1966వ సంవత్సరం లోనే సిఫారసు చేసింది. అభివృద్ధి చెందిన దేశాలైన జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ, బ్రిటన్, అమెరికా, యూరోపియన్ దేశాలు, సౌదీ అరేబియాలలో ఫార్మసిస్టులకు పెద్ద పీట వేస్తున్నారు.

ఫార్మసిస్టు బ్రాంచ్ వన్ మెడికల్ పరిధిలోకి వస్తారు. కానీ ప్రభుత్వాలు పారామెడికల్ కింద చూస్తున్నాయి. ఫార్మసిస్టులకు రాష్ట్ర స్థాయిలో విడిగా డైరెక్టర్‌ను ఏర్పాటు చేయాలి. ఇన్ సర్వీసు ఫార్మసిస్టులకు డ్రగ్ ఇన్‌స్పెక్టర్, డ్రగ్ అనలిస్ట్, డైటీషియన్ పోస్టులలో 30 శాతం కోటా కేటాయించాలి. ఆర్‌బిఎస్‌కె, 104, యూ పిహెచ్‌సి, ఎన్‌హెచ్‌ఎం, ఇతర అన్ని స్కీమ్‌లు, ఇతర ఏజెన్సీల ద్వారా పనిచేస్తున్న ఫార్మసిస్టులు అందరికీ సుప్రీంకోర్టు ఆదేశానుసారం సమాన పనికి సమాన వేతనమివ్వాలి. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న ఫార్మసిస్టులందరినీ వెంటనే రెగ్యులర్ చేయాలి. ప్రతి జిల్లా కార్యాలయంలో ఫార్మసీ సూపర్‌వైజర్ పోస్ట్, ఫార్మసిస్ట్ గ్రేడ్-2 పోస్టులను వెంటనే మంజూరు చేయాలి. అన్ని బస్తీ, పల్లె దవాఖానాలలో ఫార్మసిస్టులను నియమించి ఆరోగ్య భారతానికి పాలకులు కృషి చేయాలి.

- బత్తిని సుదర్శన్ గౌడ్,
సెల్ : 9849086033

వ్యాఖ్య

# పని ప్రాంతాలలో మహిళల రక్షణ కోసం...

కోల్‌కతా ఆర్.జి.కర్ మెడికల్ కాలేజీ పీజీ విద్యార్థినిపై అత్యంత అమానుషంగా జరిగిన సామూహిక అత్యాచారం దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. 2012లో ఢిల్లీ సమీపంలో ప్రైవేట్ బస్సులో జరిగిన గ్యాంగ్ రేప్‌పై దేశ రాజధానిలో నెల రోజుల పాటు భారీ పోరాటం జరిగింది. దీనినే నిర్భయ కేసు అంటాం. ప్రాణాలు రక్షించే డాక్టర్లకే రక్షణ లేదని మెడికో విద్యార్థిని ఉదంతం తెలియచెప్పింది. మహిళల రక్షణకై చేసిన చట్టాలు, వేసిన కమిటీలన్నీ వృథాగానే మిగిలాయి. శ్రామిక మహిళలపై పని ప్రదేశాల్లో నానాటికీ అత్యాచారాలు పెరుగుతూనే ఉన్నాయి. 2022 కంటే 2023లో ఇవి 31 శాతం పెరిగాయని ప్రభుత్వ నివేదికలు తెలియజేస్తున్నాయి.

మన దేశంలో సగటున ప్రతి 15 నిమిషాలకు ఒక అత్యాచారం జరగడం అత్యంత విషాదకరం. మహిళలు నేడు అన్ని రంగాల్లో పురుషులకు ధీటుగా పనిచేస్తున్నారు. ప్రత్యేకంగా ఆరోగ్య రంగంలో రాత్రింబవళ్ళు పని చేయాల్సి ఉంటుంది. మెడికో విషయంలో కూడా 36 గంటలు నిరవధికంగా పనిచేయాల్సి రావడం, ప్రత్యేకమైన విశ్రాంతి గది లేకపోవడం, భద్రతా సిబ్బంది లేకపోవడం, సి.సి కెమెరాలు లేకపోవడం ఈ విషాదానికి కారణం. పని ప్రదేశాల్లో వేధింపులే కాకుండా 2019-2021 సంవత్సరాల మధ్య 13.13 లక్షల బాలికలు, మహిళలు మన దేశంలో అదృశ్యమయ్యారు. ఇందులో అత్యధిక మందిని వ్యభిచారం కోసం ఇతర ప్రాంతాలకు, ఇతర దేశాలకు కూడా తరలిస్తున్నారు. అదృశ్యమైన వారిలో మధ్యప్రదేశ్‌కు చెందిన వారు అత్యధికంగా ఉన్నారు. పని ప్రదేశాలే కాకుండా సొంత ఇళ్లల్లో కూడా మహిళలకు భద్రత లేకుండా పోయింది. దేశంలో జరుగుతున్న అత్యాచారాల్లో 80 శాతం తెలిసిన

వారు, వారి కుటుంబ సభ్యుల ద్వారానే జరుగుతున్నాయి. అత్యాచారాలకు గురైన ప్రతి ముగ్గురిలో ఒకరు గృహ హింస బాధితురాలు. కొట్టడం, కాల్చడం, అత్యాచారం వల్ల ప్రతి 6 గంటలకు ఒక యువతి లేదా వివాహిత మరణిస్తున్నారు.

నేటికీ భూస్వామ్య విధానాల మూలాలు ఉన్న దేశం మనది. భూస్వామ్య భావాల ప్రభావం ఇప్పటికీ కొనసాగుతోంది. ఇది పురుషాధిక్యత సమాజం. స్త్రీలను రెండో తరగతి పౌరులుగాను, మహిళల శరీరాలను అందమైన వస్తువులుగాను చూపిస్తోంది. 'లక్ష్మణ రేఖ' దాట కూడదని గీతలు గీస్తున్నారు. మూఢ విశ్వాసాలు, సాంప్రదాయాల పేరుతో మహిళల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను హరిస్తున్నారు. ఇదే సంస్కృతిని సినిమాలు, సాహిత్యం, టీవీ సీరియళ్ల ప్రతిబింబిస్తున్నాయి. అత్యాచారాలు చేసిన వారినే వివాహం చేసుకోమని కొంతమంది పెద్దలే బాధిత మహిళలకు సూచిస్తున్న ఘటనలనూ చూస్తున్నాం.

మన దేశంలో ఆస్తి హక్కు, సమాన అవకాశాలు, వివాహం, వారసత్వం లాంటి అనేక అంశాల్లో మహిళలను తక్కువగా చూస్తున్నారు. ఈ విధానాలను పదేళ్లుగా అధికారంలో ఉన్న బిజెపి పెంచి పోషిస్తోంది. అత్యంత క్రూరమైన అత్యాచార కేసులైన కథువా, ఉన్నావో, హత్రాస్, బిల్కిస్ బానో ఘటనలలో ప్రభుత్వం బాధితుల పక్షాన కాకుండా నేరస్తుల వైపు నిలిచింది. మణిపూర్ మహిళల మానభంగాల విషయంలోనూ, లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా మహిళా రెజ్లర్లు చేసిన పోరాటాల సమయంలోనూ ప్రధానితో సహా బిజెపి నాయకులు నోరు మెదపలేదు.

కేరళ వామపక్ష ప్రభుత్వం నియమించిన జస్టిస్ హేమ కమిషన్ నివేదికపై నేడు మన దేశంలో పెద్ద చర్చ సాగుతోంది. మళయాల చలనచిత్ర రంగంలో జరిగిన లైంగిక వేధింపుల వెనుక దాగిన అనేక విషయాలను ఈ కమిటీ వెల్లడించింది. దాని పరిష్కారాలను కూడా ప్రతిపాదించింది. అన్ని రాష్ట్రాలు ఈ సిఫార్సులను అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అత్యాచారాలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. శ్రామిక మహిళలకు విశ్రాంతి గదులు, ప్రత్యేక మరుగుదొడ్లు ఉండాలి. బహిరంగ ప్రదేశాల్లో రాత్రి సమయాల్లో వెలుతురు ఉండాలి. రవాణా సందర్భంగా అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవాలి. శ్రామిక / విద్యార్థి మహిళలకు ప్రత్యేక హాస్టళ్లు తగినంతగా ఉండాలి.

చట్టాలు చేసినా మహిళలకు ప్రభుత్వాలు రక్షణ కల్పించలేక పోయాయి. నిర్భయ చట్టాన్ని, వర్మ కమిషన్ సిఫార్సులను అమలు చేయలేదు. సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న వివక్షకు వ్యతిరేకంగా పెద్ద పోరాటమే జరగాల్సి వుంది.

- ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

## 63 ఎర్రచందనం దుంగలు పట్టివేత

ప్రజాశక్తి-తిరుపతి (మంగళం): శేషాచలం అటవీ పరిధి తిరుపతి జిల్లా కెవిబిపురం మండలం సమీపంలోని అడవుల్లో 63 ఎర్రచందనం దుంగలతో పాటు, ఇద్దరు స్మగ్లర్లను అరెస్ట్ చేసి వారి నుంచి ఒక నాటు తుపాకీని టాస్క్ ఫోర్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం రాత్రి పచారుమాను వద్ద కొంత మంది వ్యక్తులు ఎర్రచందనం దుంగలు తీసుకెళ్తుండగా టాస్క్‌ఫోర్స్ అధికారులో గుర్తించి అరెస్టు చేశారు.

**CHANGE OF NAME**

I, Gudapati Prabhakar Rao (Old Name) S/o Rama Rao, Resident of D.No.74-6/2-2, Opp: Church, 3rd Lane, Ayyappanagar, Autonagar, Vijayawada-520007.
I have changed my name as **Polavarapu Prabhakar Rao (New Name) S/o Rama Rao.**
Hereafter my name is known as **Polavarapu Prabhakar Rao (New Name) S/o Rama Rao.**

# హర్యానా ఎన్నికల్లో కీలకంగా జాట్‌లు

● ప్రధాన పార్టీల ఫోకస్ వారి ఓట్లపైనే

చండీగఢ్ : హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని గంటల సమయమే మిగిలి ఉన్నది. మిగిలి ఉన్న ఈ అతికొద్ది సమయాన్ని ప్రధాన రాజకీయ పార్టీలు నిమిషం చొప్పున లెక్కిస్తూ, వ్యూహాత్మకంగా వాడుకుంటున్నాయి. రాష్ట్రంలో ఓటర్లను ఆకర్షించడానికి ఉపయోగించుకుంటున్నాయి. ఇందుకోసం అనేక ప్రయత్నాలను చేస్తున్నాయి. ప్రధానంగా, సామాజిక వర్గం ఆధారంగా ఓట్లను రాబట్టాలని చూస్తున్నాయి. వాస్తవానికి, హర్యానా అంటే గుర్తుకు వచ్చేది జాట్ సామాజిక వర్గం అని రాజకీయ పరిశీలకులు చెప్తున్నారు. పంజాబ్ నుంచి వేరు పడకముందు, ఆ తర్వాత కూడా వీరి జనాభా శాతం గణనీయంగానే ఉన్నదని వారు గుర్తు చేస్తున్నారు. పంజాబ్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, రాజస్థాన్‌తో పాటు పలు ప్రాంతాల్లో వీరి ఉనికి ఉన్నది.

అయితే, ప్రస్తుతం హర్యానా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో జాట్ ఓట్లపైనే అన్ని ప్రధాన పార్టీల దృష్టిని సారించాయి. హర్యానాలో ఒబిసిల తర్వాత జాట్‌లు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. కాబట్టి.. అసెంబ్లీ ఎన్నికల్లో వీరి ఓట్లు కీలకంగా మారనున్నాయని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. జనాభాలో ప్రాబల్యం కలిగి ఉండటంతో హర్యానాలో దాదాపు అన్ని రాజకీయ పార్టీలు వీరి మెప్పును పొందే యత్నం చేస్తున్నాయి. ముఖ్యంగా, అధికార బిజెపి ఒబిసిలపై, ప్రధాన ప్రతిపక్షం జాట్ ఓట్ల వేటలో పడ్డాయి. రాష్ట్రంలో పదేండ్లు అధికారంలో ఉన్న బిజెపిపై సాధారణంగానే ప్రభుత్వ వ్యతిరేకత ఉన్నది. అలాగే, నిరుద్యోగం, అగ్నిపథ్ పథకం, సాగు చట్టాలు, వాటికి వ్యతిరేకంగా పోరాటంలో రైతులపై కేంద్ర, రాష్ట్ర బిజెపి ప్రభుత్వాలు వ్యవహరించిన తీరు కూడా ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కీలకంగా మారనున్నాయని రాజకీయ పరిశీలకులు చెప్తున్నారు. దీంతో, అధికార బిజెపిపై వచ్చే వ్యతిరేకతను తనకు అనుకూలంగా మల్చుకోవాలని కాంగ్రెస్ భావిస్తున్నదని వారు అంటున్నారు. దీనితో పాటు పలు అంశాలోనూ బిజెపిని ఇరుకున పెట్టాలని హస్తం పార్టీ పావులు కదుపుతున్నది. జాట్ ఓట్లతో పాటు ఎస్సీ, ముస్లిం ఓట్లను ఏకీకృతం చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదని వారు చెప్తున్నారు.

**ప్రభావం చూపనున్న ఇతర అంశాలు**

జాట్, ఇతర సామాజికవర్గం ఓట్లు, ప్రాంతీయ అంశాలతో పాటు అగ్నిపథ్ పథకం, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ, నిరుద్యోగం, ప్రభుత్వ ఉద్యోగాలు, వృద్ధాప్య పెన్షన్, మహిళలకు నెలవారీ ఆర్థిక సాయం, శాంతి భద్రతలు వంటి అంశాలు రాబోయే హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కీలకంగా మారనున్నాయని రాజకీయ పరిశీలకులు, విశ్లేషకులు చెప్తున్నారు.

**ఎన్నికల్లో ప్రతిబింబించనున్న రైతన్న పోరాటం**

రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వంపై రైతులలో తీవ్ర వ్యతిరేకత ఉన్నది. మోడీ సర్కారు తీసుకొచ్చిన సాగు చట్టాలకు వ్యతిరేకంగా అప్పట్లో రైతులు తీవ్రంగానే పోరాడారు. ఆ తర్వాత సాగు చట్టాలను కేంద్రం రద్దు చేసినప్పటికీ.. ఆ తర్వాత వారి పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించిన తీరు అన్నదాతల్లో ఇప్పటికీ ఆగ్రహాన్ని తెప్పిస్తున్నదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ముఖ్యంగా, హర్యానా, ఢిల్లీ సరిహద్దు అయిన సింఘూ వద్ద రైతులను అడ్డుకోవటం వారిలో ఆగ్రహాన్ని కలిగించిందని చెప్తున్నారు. దీంతో, రైతుల పోరాటం ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులపై ప్రభావం చూపనున్నదని వారు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా, హర్యానా మాజీ హోంమంత్రి, అంబాలా కంటోన్మెంట్ అభ్యర్థి అనిల్ విజ్‌తో పాటు, ఇతర బిజెపి అభ్యర్థులు పవన్ సైనీ, సంతోష్ సర్వాన్, కిషన్ బేడీ, దేవేందర్ బబ్లీ, అనూప్ ధనక్‌లు రైతుల ఆగ్రహాన్ని ఎదుర్కొంటున్నారని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. అలాగే, రెజ్లింగ్, ఆర్మీకి మారుపేరుగా ఉన్న హర్యానా.. అప్పటి రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యుఎఫ్ఐ) చీఫ్ బ్రిజ్ భూషణ్‌కు వ్యతిరేకంగా రెజ్లర్ల పోరాటం, కేంద్రం తీసుకొచ్చిన అగ్నిపథ్‌కు వ్యతిరేకంగా రాష్ట్రంలో యువత నుంచి వచ్చిన వ్యతిరేకత బిజెపికి ప్రతికూలంగా మారుతుందని చెప్తున్నారు.

**జాట్ ఓట్లు చీలుతాయన్న ఆశలో అధికార పార్టీ**

రాష్ట్రంలో బ్రాహ్మణ్, ఎస్సీ, ఒబిసిలతో పాటు నాన్-జాట్ ఓటు బ్యాంకు నిర్ణయాత్మక శక్తిగా మారనున్నదని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. బిజెపి జీటీ రోడ్ బెల్ట్, దక్షిణ హర్యానాపై దృష్టి సారిస్తున్నదని చెప్తున్నారు. అయితే జననాయక్ జనతా పార్టీ(జెజెపి) -ఎఎస్‌పి, ఐఎన్‌ఎల్‌డి-బిఎస్‌పి కూటములు ఓట్లు కాంగ్రెస్ ఓటు బ్యాంకును దెబ్బతీస్తాయని, ఫలితంగా అది తమకు లాభం చేకూర్చే అవకాశమున్నదన్న భావనలో బిజెపి పార్టీ ఉన్నదని విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా, కీలకమైన జాట్ ఓట్లు కాంగ్రెస్, ఐఎన్‌ఎల్‌డి, జెజెపి మధ్య చీలిపోతాయని కాషాయపార్టీ నేతలు ఆశతో ఉన్నారు.

**దక్షిణ హర్యానాపై బిజెపి.. ప్రభుత్వ వ్యతిరేకతపై కాంగ్రెస్ ఆశలు**

రాజకీయంగా దక్షిణ హర్యానాకు ప్రాధాన్యత ఉన్నది. ఇక్కడ మూడు లోక్‌సభ సీట్లు (గురుగ్రామ్, ఫరీదాబాద్, భివానీ-మహేంద్రగఢ్) 27 అసెంబ్లీ స్థానాలను కలిగి ఉన్నాయి. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి ఈ మూడు లోక్‌సభ స్థానాలను గెలుచుకున్నది. అలాగే, బిజెపి ఒబిసి ఓట్లపైన దృష్టిని సారించింది. హర్యానా సీఎం మార్పు సైతం మరింత ఆసక్తిని పెంచింది. మనోహర్‌లాల్ ఖట్టర్ స్థానంలో ఒబిసి కి చెందిన నాయబ్ సింగ్ సైనీని తీసుకొచ్చిన విషయం విదితమే. నాయబ్ సింగ్ సైనీ అంతగా తెలిసిన నాయకుడు కానప్పటికీ.. ఒబిసి ఓట్ల మీద ఆశతోనే ఆ పార్టీ ఈ అడుగు వేసిందని రాజకీయ పరిశీలకులు చెప్తున్నారు. ఇక పదేండ్ల పాటు రాష్ట్రంలో అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ గట్టి ప్రయత్నాలనే చేస్తున్నది. ఈ పదేండ్లలో బిజెపిపై ప్రజలు, రైతులు, యువతలో ప్రభుత్వ వ్యతిరేకతతో పాటు జాట్, ఎస్సీ, ముస్లిం ఓట్లపై హస్తం పార్టీ ఫోకస్ చేసిందని రాజకీయ పరిశీలకులు చెప్తున్నారు.

**BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**

**O.A. No.794 OF 2024**

**Between :**
**M/s. HDFC Bank Ltd Rep, by its Authorized Officer, Office at D.No. 50-96-5, Plot No.175, Opp. Old SBH, Near NRI Hospital, Seethammadhara, Visakhapatnam ... APPLICANT**
**And**
1. **M/s. INNOVATIVE SOLUTIONS, Rep by its Mang. Partner Mr. Boyina Bhanu Krishna,** Door No.30-20/1-11, Ground Floor, Kotilingam Street, Sitaramapuram, Vijayawada, Andhra Pradesh-520002.
2. **Mr. Boyina Bhanu Krishna, S/o. Mr. Venkateswararao Boyina,** D.No.40-15-29, FF5, Eswar Apartments, Brundavan Colony, Labbipet, Vijayawada, Krishna Dist, Andhra Pradesh-520010.
3. **Mr. Shaik Vahidhsha, S/o. Mr. Meeravali,** D.No.3-6/D, Vegi Vada, Near Bus Stand, Peda Vegi, Eluru, West Godavari, Andhra Pradesh-534452.

**... DEFENDANT**

**SUBSTITUTED SERVICE OF SUMMONS TO THE DEFENDANTS NO. D1 to D3 BY WAY OF PAPER PUBLICATION**

D1. **M/s. INNOVATIVE SOLUTIONS, Rep by its Mang. Partner Mr. Boyina Bhanu Krishna,** Door No.30-20/1-11, Ground Floor, Kotilingam Street, Sitaramapuram, Vijayawada, Andhra Pradesh-520002.
D2. **Mr. Boyina Bhanu Krishna, S/o. Mr. Venkateswararao Boyina,** D.No.40-15-29, FF5, Eswar Apartments, Brundavan Colony, Labbipet, Vijayawada, Krishna Dist, Andhra Pradesh-520010.
D3. **Mr. Shaik Vahidhsha, S/o. Mr. Meeravali,** D.No.3-6/D, Vegi Vada, Near Bus Stand, Peda Vegi, Eluru, West Godavari, Andhra Pradesh-534452.

**... DEFENDANT**

1. WHEREAS the Applicant Bank has instituted an application U/S 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act 1993 against you for the recovery of sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 a.m or at such time immediately thereafter according to the convenience of Tribunal on **25/10/2024.** You are directed to collect the copy of the application and annexure on your appearance before the Tribunal.
2. If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
3. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a pleader / Advocate duly instructed.
4. Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

**Given under my hand and the seal of this Tribunal on this the 25th day of Sep, 2024**

**Signature of the Officer**
**Authorized to Issue Summons**

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా / Union Bank of India**
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి.-520001, Email: arb.vijayawada@unionbankofindia.bank

**ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము (SARFAESI ACT) డిమాండ్ నోటీసు**

అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ (79170) వారి నుండి యాక్ట్ 54 ఆఫ్ 2002 క్రింద
**1) ఋణగ్రహీత/లు : 1(ఎ) మెస్సర్స్ శ్రీ కనకదుర్గ ఎంటర్‌ప్రైజెస్, యజమానురాలు : శ్రీమతి ఆవులపాటి నాగవాణి, భర్త : ఆవులపాటి రవీంద్రనాథ్,** డి.నెం.54-19-9, సర్వీస్ రోడ్, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008, **1(బి) శ్రీమతి ఆవులపాటి నాగవాణి(యజమానురాలు), భర్త : ఆవులపాటి రవీంద్రనాథ్,** డి.నెం.48-11/2-2, శాఖమూరి శివయ్య వీధి, కరెన్సీ నగర్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008, **హామీదారు/లు : శ్రీ మెనతిల్ హంసత్(హామీదారు) ఎస్టేట్ చనిపోవుటచేత, తరఫున వారి చట్టబద్ధమైన వారసులు మరియు ఇతరులు : 2(ఎ) శ్రీమతి మెనతిల్ రెహన, భర్త : మెనతిల్ హంసత్(లేటు),** డి.నెం.42-16-19, పాత మసీదు రోడ్, ఎ.యస్. నగర్, వార్డు నెం.53, అజిత్ సింగ్ నగర్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-520015, **2(బి) శ్రీ మెనతిల్ హౌస్ బాషా, తండ్రి : మెనతిల్ హంసత్(లేటు),** డి.నెం.42-16-19, పాత మసీదు రోడ్, ఎ.యస్. నగర్, వార్డు నెం.53, అజిత్ సింగ్ నగర్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-520015, **2(సి) శ్రీ మెనతిల్ హౌస్ ఇబ్రహీం బాజి, తండ్రి : మెనతిల్ హంసత్(లేటు),** డి.నెం.42-16-19, పాత మసీదు రోడ్, ఎ.యస్. నగర్, వార్డు నెం.53, అజిత్ సింగ్ నగర్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-520015, **2(డి) కుమారి మెనతిల్ హౌస్ ఫాతిమా, తండ్రి : మెనతిల్ హంసత్(లేటు),** డి.నెం.42-16-19, పాత మసీదు రోడ్, ఎ.యస్. నగర్, వార్డు నెం.53, అజిత్ సింగ్ నగర్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-520015.

**అయ్యా / అమ్మా,**
విషయం : సెక్షన్ 13(2), సెక్షన్ 13(3)తో చదవబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద నోటీసు.
**ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా పైనుదహరించిన 1వ వారైన ఋణగ్రహీత/హామీదారు వారు మా గవర్నర్‌పేట, విజయవాడ (34640) బ్రాంచ్ నుండి క్రింద తెలిపిన ఋణసౌకర్యమును పొంది యున్నారు మరియు బకాయిలు/వాయిదాలు/వడ్డీలు చెల్లించుటలో మరియు ఖాతాలను సంతృప్తికరంగా నిర్వహించుటలో విఫలమైనందున మీ ఖాతాను 22-04-2019 న నిరర్ధక ఆస్తిగా(NPA) వర్గీకరించబడినది. తేది. 30-09-2024 నాటికి మీ ఋణ ఖాతాల బకాయి మొత్తము రూ.1,01,68,273.69 పై॥ (అక్షరాల ఒక్క కోటి ఒక్క లక్షా అరవైఎనిమిది వేల రెండు వందల డెబ్భైమూడు రూపాయలు మరియు పైసలు అరవై తొమ్మిది మాత్రమే) బ్యాంకు వారు మీలో 1వ వారికి అనేకమార్లు విన్నపములు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు.**

| సౌకర్యము | NPA తేదీ 22.04.2019 నాటికి బకాయి మొత్తము | 30-09-2024 నాటికి వర్తించని వడ్డీ | మొత్తం బకాయిలు |
|---|---|---|---|
| CCUTR 346405040072089 | రూ.54,06,779.69 | రూ.47,61,494/- | రూ.1,01,68,273.69 |
| మొత్తం బకాయిలు | రూ.54,06,779.69 | రూ.47,61,494/- | రూ.1,01,68,273.69 |

**బ్యాంక్‌కు చెల్లించవలసిన సొమ్ము లేదా బకాయిలను తిరిగి చెల్లించుటకు శ్రీ మెనతిల్ హంసత్ వారు దిగువ తెలిపిన స్థిరాస్తి దస్తావేజులను తనఖావుంచి మరియు పత్రాలను సమర్పించి సెక్యూరిటి వడ్డీని సృష్టించి ఉన్నారు.**
**తనఖావుంచబడిన ఆస్తి యొక్క వివరములు:** ఆంధ్రప్రదేశ్-520015, యన్‌టిఆర్ జిల్లా, విజయవాడ, అజిత్ సింగ్ నగర్, పాత మసీదు రోడ్, పాత అసెస్‌మెంట్ నెం.133473, కొత్త అసెస్‌మెంట్ నెం.1073056952, బ్లాక్ నెం.69, ప్లాట్ నెం.1768, డి.నెం.42-16-19 లోని ఆస్తి యజమాని **శ్రీ మెనతిల్ హంసత్, తండ్రి : (లేటు) మెనతిల్ హౌస్ ఇబ్రహీంకు చెందిన** 133.1/3 చ॥గ॥ల విస్తీర్ణముగల స్థలము అందులోని గ్రౌండ్ ఫ్లోర్ ప్లస్ 1వ అంతస్తుగల రెసిడెన్షియల్ బిల్డింగ్‌కు సంబంధించిన యావదాస్తి. **దీనికిహద్దులు: తూర్పు :** గూడూరు మల్లయ్య యొక్క ఆస్తి, ప్లాట్ నెం.1767, **దక్షిణం :** ప్రసాద్ యొక్క ఆస్తి, ప్లాట్ నెం.1745, **పడమర:** నాన సత్యనారాయణ యొక్క ఆస్తి, ప్లాట్ నెం.1769, **ఉత్తరం:** రోడ్డు. విజయవాడ యస్ఆర్ఒ లో ది.23-04-2001న రిజిస్ట్రర్‌కాబడిన విక్రయ దస్తావేజు నెం.2151/2001, దస్తావేజు నెం.719/2010 ప్రకారం ఆస్తి.
హామీదారులైన **శ్రీ మెనతిల్ హంసత్ చనిపోవుటచేత వారి చట్టబద్ధమైన వారసులు,** పైనుదహరించిన నెం.2 వారికి **శ్రీ మెనతిల్ హంసత్ గారి బకాయి మొత్తము బదిలీ చేయడమైనది. కావున శ్రీ మెనతిల్ హంసత్ గారి చట్టబద్ధమైన వారసులుగా బకాయి చెల్లించవలసిందిగా కోరడమైనది.**
కావున మీరు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం **రూ.1,01,68,273.69 పై॥ (అక్షరాల ఒక్క కోటి ఒక్క లక్షా అరవైఎనిమిది వేల రెండు వందల డెబ్భైమూడు రూపాయలు మరియు పైసలు అరవై తొమ్మిది మాత్రమే)** మీరు అమలు చేసిన లోన్ డాక్యుమెంట్‌ల నిబంధనలు మరియు షరతుల ప్రకారం కాంట్రాక్ట్యువల్ రేటుతో తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు ఈ నోటీసు తేదీ నుండి **60 దినముల లోపల** పైన నుదహరించిన మొత్తము మరియు వడ్డీ కలిపి చెల్లించవలసినదిగా కోరటమైనది. లేనియెడల బ్యాంకువారు పైన పేర్కొనబడిన చట్టం ద్వారా పొందిన ఏదైనా లేదా అన్ని హక్కులను అమలు చేయడం ద్వారా పైన పేర్కొన్న ఆస్తులను వినియోగించరాదు.
సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు మరియు లావాదేవీలు జరుపరాదు. సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏవిధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
**SARFAESI** చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.
**పైన ఉదహరించిన చట్టమునందలి సెక్షన్ 13(2) ప్రకారము దిగువ సంతకందారు ది.01-10-2024 న డిమాండ్ నోటీసు జారీచేసినారు. కాని అది తిరిగివచ్చినది / ముట్టనందున ఈ పత్రికా ప్రకటన జారీచేయడమైనది.**
**తేది: 01-10-2024, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

# ఎండుతున్న పంటలు

ప్రజాశక్తి - పెద్దవడుగూరు (అనంతపురం)

వర్షాభావ పరిస్థితుల కారణంగా అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలంలో రైతులు సాగుచేసిన వేరుశనగ, పత్తి, కొర్రపంటలు ఎండిపోతున్నాయి. మండలంలోని కొండూరు, వీరన్నపల్లి, నాగలాపురం, కొట్టాలపల్లి తదితర గ్రామాల్లో పంటలు ఎండిపోవడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. ఆరుగాలం కష్టపడినా వర్షాలు పడకపోవడం వల్ల పెట్టిన పెట్టుబడులు కూడా రాని పరిస్థితి నెలకొందని కొండూరుకు చెందిన రైతులు రమణారెడ్డి, సురేంద్రనాథ్‌రెడ్డి, చింతలరెడ్డి, లీలావతి తదితరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏటా వేరుశనగ పంట చేతికొచ్చే సమయానికి పంటను నష్టపోవాల్సి వస్తోందని పలువురు రైతులు విచారం వ్యక్తంచేస్తున్నారు.

**సాగునీటిని విడుదల చేయాలి**

పెద్దవడుగూరు మండలానికి ఉత్తర కాలువ హెచ్చెల్సీ నుంచి సాగునీరు అందించి ప్రస్తుతం ఉన్న వర్షాభావ పరిస్థితుల నుంచి పంటలను కాపాడుకునేందుకు అధికారులు, పాలకులు రైతులకు సహరించాలని మండల రైతులు కోరుతున్నారు. సాగునీటి ద్వారా కొంతవరకైనా పంటలను కాపాడుకోవచ్చునని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఎ.పి. ఫోన్: 0891-2537792. ఇ-మెయిల్: ubin0817295@unionbankofindia.bank

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 6(2)/8(6) క్రింద అమ్మకం గురించి (30 రోజుల నోటీసు) తెలియచేస్తూ ఋణగ్రహీతకు నోటీసు**

టు:
(1) M/s. **సన్‌షైన్ ఇన్‌ఫ్రా ఇంజినీర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,** 5-42-32-A, 2వ అంతస్తు, 6/13-14, బ్రాడీపేట, గుంటూరు-522002. **(2) శ్రీమతి గుడిపల్లి లలిత కుమారి, భర్త: జి.వి. సుబ్బారావు,** 5-42-32-A, 2వ అంతస్తు, 6/13-14, బ్రాడీపేట, గుంటూరు-522002. **(3) శ్రీ. చల్లా ఏకాంబరేశ్వరరావు, తండ్రి: వెంకటేశ్వర్లు,** నెహ్రూ వీధి దగ్గర, పందిళ్లపల్లి, చీరాల, వేటపాలెం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523187, **(4) శ్రీ రావి శివా రెడ్డి, తండ్రి: వెంకట రెడ్డి,** 2-161, దొడ్డవారి వీధి, మార్కాపురం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523316. **(5) శ్రీ. కుందూరు నాగార్జున రెడ్డి, తండ్రి: కొండా రెడ్డి,** 6-292/3, వడ్డే బజార్, మార్కాపురం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523316. **(6) శ్రీ. మక్కెన సురేష్, తండ్రి: వెంకట కోటయ్య,** డోర్ నెం. 28/71, లోయర్ స్ట్రీట్, కొత్తపేట, వినుకొండ, గుంటూరు జిల్లా-522647, ఆంధ్రప్రదేశ్, **(7) శ్రీమతి మన్నెం పద్మాలయ, భర్త: సోమేశ్వరరావు,** జి.ఎన్. పాలెం, ఖాజీపాలెం గ్రామం, పిట్టలవానిపాలెం మండలం, గుంటూరు జిల్లా-522001. **(8) శ్రీ. దొడ్డ శ్యామ్ సుందర్ రెడ్డి, తండ్రి: వెంకట రెడ్డి,** నిర్మల గ్రామర్ స్కూల్ ఉదయ్ డిష్ లేన్, 10వ వార్డు, విజయ టాకీస్ దగ్గర, మార్కాపురం, ప్రకాశం జిల్లా-523316, ఆంధ్రప్రదేశ్, **(9) శ్రీమతి దిగ్గంపూడి కల్పన, భర్త: డి.భాస్కర రెడ్డి,** 1-216/171, కార్తికేయ నగర్, నాచారం, హైదరాబాద్-500076, తెలంగాణ రాష్ట్రం. **(10) శ్రీ దిగ్గంపూడి భాస్కర రెడ్డి,** 1-216/171, కార్తికేయ నగర్, నాచారం, హైదరాబాద్-500076, తెలంగాణ రాష్ట్రం, **(11) శ్రీ చెన్నుపల్లి భాస్కర రెడ్డి, తండ్రి: రమణ మూర్తి,** 8-1-5241, సుమిత్ర నగర్, బద్వేల్ కడప జిల్లా-516227, ఆంధ్రప్రదేశ్. **(12) శ్రీ. కుక్కపల్లి రామారావు, తండ్రి: శ్రీ. పాపా రావు,** ఫ్లాట్ సి 103, హెచ్.నెం.8-3-324, కృష్ణ అపార్ట్‌మెంట్స్, యల్లారెడ్డి గూడ, అమీర్ పేట, హైదరాబాద్-500073 (తెలంగాణ). **(13) శ్రీమతి తిమ్మారెడ్డి వెంకట రమ, భర్త: టి. దుగ్గి రెడ్డి,** డి.నెం. 8-3-228/219/A, 4వ అంతస్తు, రహమత్ నగర్, యూసఫ్‌గూడ-500045, తెలంగాణ. **(14) శ్రీమతి కుక్కల రెడ్డి స్రవంతి, భర్త: కె. చంద్రమోహన్ రెడ్డి,** డి.నెం. 8-3-228/219/A, 4వ అంతస్తు, రహమత్ నగర్, యూసఫ్‌గూడ-500045, తెలంగాణ. **(15) శ్రీ గుడిపల్లి వెంకట సుబ్బా రావు, తండ్రి: వెంకట నారాయణ,** 5-8-6, 1వ లేన్, 7వ క్రాస్, బ్రాడిపేట్, గుంటూరు-522002, ఆంధ్రప్రదేశ్. **(16) శ్రీమతి మక్కెన రమా దేవి, భర్త: ఎమ్.వెంకట కోటయ్య,** హెచ్.నెం.28-72, CPI కార్యాలయం వెనుక వైపు, కొత్తపేట, వినుకొండ, గుంటూరు-522647, ఆంధ్రప్రదేశ్. **(17) శ్రీమతి సిహెచ్. వెంకటేశ్వరమ్మ, భర్త: సిహెచ్ఎన్. ఏకాంబరేశ్వరరావు,** నెహ్రూ వీధి దగ్గర, పందిళ్లపల్లి, చీరాల, వేటపాలెం, ప్రకాశం జిల్లా-523184, ఆంధ్రప్రదేశ్. **(18) శ్రీమతి కుందూరు శ్రీలత, భర్త: కె. కృష్ణమోహన్ రెడ్డి,** 1-202, GIA, చెన్నకేశవ నగర్, మార్కాపురం, ప్రకాశం జిల్లా-523316, **(19) శ్రీ. మక్కెన వెంకట కోటయ్య,** హెచ్.నెం.28-72, CPI కార్యాలయం వెనుకవైపు, కొత్తపేట, వినుకొండ, గుంటూరు-522647, ఆంధ్రప్రదేశ్.
డియర్ సార్/మేడమ్,
**విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలిసిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తులు అమ్మకం.**
బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయి మొత్తములను నోటీసులో తెలిపిన నిర్ణీతకాలంలోగా చెల్లించవలసినదిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (వాస్తవానికి బ్రాడీపేట బ్రాంచ్ వారిచే లోన్ మంజూరు చేయబడినది. అకౌంట్స్ "ఇప్పుడు అసెట్ రికవరీ బ్రాంచ్, విశాఖపట్నం వారికి బదిలీ చేయబడినది)** సెక్యూర్డ్ క్రెడిటార్ వారు మీకు డిమాండ్ నోటీసు తేది **18.07.2018**న జారీచేసినారు. అయినప్పటికీ మీరు సదరు నోటీసులో సూచించిన నిర్ణీత కాలంలోగా బకాయి మొత్తము చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8వ రూలుతో కూడిన సదరు చట్టం 13(4) సెక్షన్ క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను అధీకృత అధికారి గారు తేది **11.10.2018, 13.10.2018 & 14.10.2018** స్వాధీన పరుచుకున్నారు.
సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీన పరచుకున్న తరువాత కూడా మీరు బ్యాంకు యొక్క బకాయి మొత్తము చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజులు తరువాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా ఆన్‌లైన్ పద్ధతిలో దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించవలసిన అవసరం ఉంటుంది. ఇ-వేలం తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం నిర్వహించు సర్వీస్ ప్రొవైడర్ వివరములు మీకు విడిగా తెలియజేయబడతాయి. కాబట్టి, అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా మీరు బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయి మొత్తముతో పాటు దానిపై తదుపరి వడ్డీ, బ్యాంకు వారికి సంభవించిన ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలు చెల్లించినచో, అస్తి అమ్మకంపైన తదుపరి చర్యలు చేపట్టబడవు మరియు సదరు చట్టం 13(8) సెక్షన్ పరిధిలో మీ తనఖా ఆస్తులను మీరు విడిపించుకోవచ్చును.

**షెడ్యూలు ఆస్తి వివరములు**

**ఆస్తి నెం.1:** ప్రకాశం జిల్లా, చీరాల మున్సిపాలిటీ, పేరాల, ముత్యాలపేట ఏరియా, మహాలక్ష్మమ్మ చెట్టు దగ్గర, టి.ఎస్. నెం.515, ఎస్ఎఫ్/టి.ఎస్/ఆర్.ఎస్.నెం. 315/భాగం, డి.నెం.12-4-48, శ్రీమతి గుడిపల్లి లలిత కుమారి, భర్త: వెంకట సుబ్బారావు పేరునగల **291 చ॥గ॥ నివాస స్థలం మరియు అందులోని ఒక అంతస్తు గల ఆర్‌సిసి రూఫ్డ్ భవనం. (డాక్యుమెంట్ నెం. 1459/2013 తేది: 16.02.2013). హద్దులు:** తూర్పు: సరుకుమళ్ల సరోజిని ఆస్తి, దక్షిణం: మన్నెం పద్మాలయ ఆస్తి, పడమర: మున్సిపల్ రోడ్డు, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు.
**ఆస్తి నెం.2:** ప్రకాశం జిల్లా, చీరాల మున్సిపాలిటి, ముత్యాలపేట ఏరియా, మహాలక్ష్మమ్మ చెట్టు దగ్గర, సమీప డి.నెం. 12-4-48,1, టి.ఎస్. నెం. 514, 515, ఎస్.నెం. 315/భాగం, **డాక్యుమెంట్ నెం. 298/2005 తేది: 22.01.2005 ప్రకారం శ్రీమతి మన్నెం పద్మాలయ, భర్త: సోమేశ్వరరావు పేరున గల 520 చ॥గ॥** రెసిడెన్షియల్ ఖాళీ స్థలము. **హద్దులు:** తూర్పు: గుడ్డంటి తులసి దాస్ & ఇతరుల ఆస్తి, దక్షిణం: బాట, పడమర: మున్సిపల్ రోడ్డు, ఉత్తరం: పులగం ఆంజనేయులు ఆస్తి.
**ఆస్తి నెం.3:** గుంటూరు జిల్లా, బాపట్ల మండలం, వెదుళ్లపల్లి పంచాయితీ, బ్రాహ్మణ బజారు, డి.నెం. 2-32, ఎస్.నెం. 51/1, **డాక్యుమెంట్ నెం. 650/2001 తేది: 14.03.2001 ప్రకారం శ్రీమతి గుడిపల్లి లలితా కుమారి, భర్త: వెంకట సుబ్బారావు పేరునగల 363 చ॥గ॥ రెసిడెన్షియల్ స్థలము & అందులోని ఒక అంతస్తు గల బిల్డింగ్. హద్దులు:** తూర్పు: బొడ్డుపల్లి శ్రీహరి శర్మ ఆస్తి, దక్షిణం: మేడిబోయిన సరస్వతికి చెందిన ఖాళీ స్థలము, పడమర: మైలవరపు నరసింహా మూర్తి & ఇతరుల ఆస్తి, ఉత్తరం: ఉమ్మడి వీధి హద్దు.
**ఆస్తి నెం.4:** ప్రకాశం జిల్లా, మార్కాపురం (గ్రామం & మండలం), శ్రీ చైతన్య టెక్నో స్కూలు ప్రక్కన,సమీప డి.నెం. 8-1, ఎస్.నెం. 837/2, **డాక్యుమెంట్ నెం. 2167/2011 తేది: 16.03.2011 ప్రకారం శ్రీ రావి శివారెడ్డి, తండ్రి: శ్రీ వెంకటరెడ్డి పేరునగల ఎ.0.30 సెంట్లలో గల రెసిడెన్షియల్ & ఇనిస్టిట్యూషనల్ భూమి. హద్దులు:** తూర్పు: గాయం వెంకటరెడ్డి భూమి, దక్షిణం: గుంటక సుబ్బారెడ్డి భూమి, పడమర: గుంటక సుబ్బారెడ్డి భూమి, ఉత్తరం: జి.వి. సుబ్బారెడ్డి భూమి.
**ఆస్తి నెం.5:** గుంటూరు జిల్లా, వినుకొండ మున్సిపాలిటీ మరియు మండలం, కొత్తపేట, డి.నెం. 28-72 & 73, సర్వే నెం. 367/2 నందు 94.50 చ॥గ॥ రెసిడెనియల్ & కమర్షియల్ భూమి మరియు అందులోని ఒక్కో అంతస్తుకు 698 చ॥అ॥ ప్లింత్ ఏరియా కలిగిన **క్రింది అంతస్తు + మొదటి అంతస్తు + రెండవ అంతస్తు గల బిల్డింగ్ శ్రీమతి** మక్కెన రమాదేవి, భర్త: వెంకట కోటయ్య, మరియు మక్కెన వెంకట కోటయ్య పేరున గలదు **(రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1162/1984 తేది: 30.04.1984 & రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నెం. 102/2004 తేది: 03.02.2004). హద్దులు:** తూర్పు: చిన్నపకీరు సాహెబ్ ఆస్తి, దక్షిణం: బజారు, పడమర: ఎరున సుభాన్ రెడ్డి ఆస్తి, ఉత్తరం: షేక్ అబ్దుల్ ఆస్తి.
**ఆస్తి నెం.6:** ప్రకాశం జిల్లా, పెద్దరావీడు మండలం, దేవరాజుగుట్ట పంచాయితీ, కంభం రోడ్డు దగ్గర, అగ్రిగోల్డ్ లే అవుట్ ఎదురుగా, ఎస్.నెం. 540/3C, 3A & 3B, రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1841/2012 తేది: 07.06.2012 ప్రకారం శ్రీ కుందూరు నాగార్జున రెడ్డి, తండ్రి: శ్రీ పెద్ద కొండా రెడ్డి పేరునగల **ఎ. 9.55 సెంట్లు ఖాళీ భూమి. హద్దులు:** తూర్పు: గణపం వెంకటసుబ్బారెడ్డి భూమి, దక్షిణం: కుందూరు నాగార్జున రెడ్డి భూమి, పడమర: మారం కృష్ణారెడ్డి భూమి, ఉత్తరం: అనెకల్ల వెంకట సుబ్బారెడ్డి భూమి.
**ఆస్తి నెం.7:** ప్రకాశం జిల్లా, పెద్దరావీడు మండలం, దేవరాజుగుట్ట పంచాయితీ, కంభం రోడ్డు దగ్గర, అగ్రిగోల్డ్ లే అవుట్ ఎదురుగా, ఎస్.నెం. 540/2B, 540/3B, 540/3E, రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2691/2012 తేది: 25.07.2012 & 2692/2012 తేది: 25.07.2012 ప్రకారం శ్రీ కుందూరు నాగార్జున రెడ్డి, తండ్రి: శ్రీ పెద్ద కొండా రెడ్డి పేరునగల **ఎ.6.60 సెంట్లు ఖాళీ భూమి. హద్దులు: (ఐటమ్-1):** తూర్పు: గణపం వెంకటసుబ్బారెడ్డి భూమి, దక్షిణం: కె. నాగార్జున రెడ్డి భూమి, పడమర: నందిరెడ్డి కాశిరెడ్డి భూమి, ఉత్తరం: కె. నాగార్జున రెడ్డి భూమి. **(ఐటమ్-2):** తూర్పు: గణపం వెంకట సుబ్బారెడ్డి భూమి, దక్షిణం: చదలవాడ అల్లూరమ్మ భూమి, పడమర: కె. నాగార్జున రెడ్డి భూమి, ఉత్తరం: కె. నాగార్జున రెడ్డి భూమి.
**ఆస్తి నెం.8:** గుంటూరు జిల్లా, తెనాలి దగ్గర, పిట్టలవాని పాలెం మండలం, ఖాజీవారి పాలెం గ్రామం, ఎస్.నెం. 317/2 నుండి 9, 318/1 నుండి 5 & 317/9 మరియు 317/7,12,13 & 15, శ్రీమతి గుడిపల్లి లలితా కుమారి, భర్త: శ్రీ వెంకట సుబ్బారావు పేరునగల ఎ. 2.80 సెంట్లు రెసిడెన్షియల్ స్థలం. **(రిజిష్టర్డ్ గిఫ్ట్‌డీడ్ నెం. 1331/2011 తేది: 14.07.2011 & 135/2013 తేది: 29.01.2013 మరియు రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 738/2013 తేది: 01.04.2013). హద్దులు: (ఐటమ్-1):** తూర్పు: మన్నెం పద్మాలయ మిగిలిన ఆస్తి, దక్షిణం: గొట్టిముక్కల జానకి రామరాజు ఆస్తి, పడమర: మిద్దె రాజయ్య యొక్క భూమి, ఉత్తరం: పంట కాలువ. **(ఐటమ్-2):** తూర్పు: దెందుకూరి శ్రీనివాసరాజు యొక్క భూమి, దక్షిణం: ముయలంపాటి కృష్ణంరాజు ఇతరుల భూమి, పడమర: గుడిపల్లి లలితకూమారి యొక్క భూమి, ఉత్తరం: మిద్దె రాజయ్య యొక్క భూమి, **(ఐటమ్-3):** తూర్పు: వత్స కొండలరాజు యొక్క స్థలము, దక్షిణం: కొంతమేర దారి మరియు గొట్టుముక్కల జానకి రామా రాజు స్థలం, పడమర: దండు వెంకటేశ్వర్లు స్థలము, ఉత్తరం: గుడిపల్లి లలితకుమారి యొక్క భూమి.
**ఆస్తి నెం.9:** ప్రకాశం జిల్లా, మార్కాపురం మున్సిపాలిటి మరియు మండలం, వర్కర్స్ కాలని, పవర్ ఆఫీస్ లైన్ ఎదురుగా, సమీప డోరు నెం. 1-203-F-185-A, ఎస్. నెం. 456/1 నందు శ్రీ దొడ్డ శ్యామ్ సుందర్ రెడ్డి, తండ్రి: లేటు వెంకటరెడ్డి (రిజిస్టర్డ్ గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నెం. 584/2013 తేది: 25.02.2013) పేరునగల **2178 చ॥గ॥ ఖాళీ భూమి. హద్దులు:** తూర్పు: దొడ్డ నాగిరెడ్డి ఇతరులకు అమ్మిన స్థలము, దక్షిణం: దొడ్డ వెంకటరెడ్డి స్థలము, పడమర: రాస్తా, ఉత్తరం: ఆకుల చెన్నయ్య ఇతరులకు అమ్మిన స్థలము.
**ఆస్తి నెం.10:** ప్రకాశం జిల్లా, మార్కాపురం మండలం, నికరంపల్లి గ్రామం, ఎస్.నెం. 264/265/1,2,3,4,5, 266/1,2,3,4,5,6, 269/1 & 269/2, శ్రీ కుందూరు నాగార్జున రెడ్డి, తండ్రి: శ్రీ పెద్ద కొండా రెడ్డి పేరున గల **ఎ.17.01 సెంట్లు వ్యవసాయేతర భూమి. హద్దులు:** తూర్పు: జంకే వెంకటేశ్వర్లు మరియు ఇతరుల భూమి, దక్షిణం: షేక్ మహబూబ్ సాహెబ్ మరియు ఇతరుల భూమి, పడమర: కొండ పోరంబోకు, ఉత్తరం: కుంట పోరంబోకు.
**ఆస్తి నెం.11:** ప్రకాశం జిల్లా, వేటపాలెం మండలం, పందిళ్లపల్లి పంచాయతీ & గ్రామం, బ్లాక్-11, సమీప డి.నెం. 11-91/1, 11-97, ఎస్. నెం. 48/1, రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 4618/2013 తేది. 18.11.2013 మరియు రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 1537/2014 తేది. 10.04.2024 ప్రకారం శ్రీ చల్లా నాగ ఏకాంబరేశ్వరరావు, తండ్రి: చల్లా వెంకటేశ్వర్లు పేరునగల మొత్తం 1126.60 చ॥గ॥ ఖాళీ రెసిడెన్షియల్ స్థలం. **హద్దులు (డి.నెం.11-91/1):** తూర్పు: అక్కల సుబ్బారెడ్డి ఆస్తి, దక్షిణం: పిట్టు రామిరెడ్డి ఆస్తి, పడమర: గుల్లి, ఉత్తరం: బక్కా పోలిరెడ్డి ఆస్తి. **హద్దులు (డి.నెం.11-97):** తూర్పు: మెయిన్ రోడ్డు, దక్షిణం: చల్లా నాగ ఏకాంబరేశ్వరరావు ఆస్తి, పడమర: పిట్టు నాగేశ్వరరెడ్డి మరియు ఇతరుల ఆస్తి, ఉత్తరం: అక్కల యెనదమ్మ మరియు ఇతరుల ఆస్తి.
**ఆస్తి నెం.12:** గుంటూరు జిల్లా, మాచెర్ల, డి.నెం. 1053/6B, డోరు నెం. 12-3-368, రిజిష్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 5343/2015 తేది:10.12.2015 ప్రకారం శ్రీ కె. నాగార్జున రెడ్డి పేరునగల **2807.20 చ॥గ॥ రెసిడెన్షియల్ ఖాళీ స్థలం.**

**తేది: 17.09.2024,**
**స్థలం: విశాఖపట్నం**
**సం/- అధీకృత అధికారి**
**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచ్**

**HDFC BANK** We understand your world
హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లి., బ్రాంచ్ ఆఫీస్ : 50-96-5, ప్లాట్ నెం.175, సీతమ్మధార, పాత SBH ఎదురుగా, విశాఖపట్నం-530013.

**డిమాండ్ నోటీసు**

Ref : HDFC / 979810 / 13(2) / AUG / 2024 Date : 28.08.2024

1) **శ్రీ ఆదివిష్ణు అగస్తి (దరఖాస్తుదారు), తండ్రి. కృష్ణమూర్తి,** డి.నెం.10/154-బి5-1&2, రాజేంద్ర నగర్, గుడివాడ మండలం, కృష్ణా జిల్లా-521001.
2) **శ్రీ సత్యనారాయణ అగస్తి (సహ-దరఖాస్తుదారు), తండ్రి. కృష్ణమూర్తి,** డి.నెం.4-39, ఉనికిలి, మూలపేట గ్రామం, మండవెల్లి మండలం, కృష్ణా జిల్లా-521345.
3) **శ్రీ వెంకటేశ్వర రావు అగస్తి (సహ-దరఖాస్తుదారు), తండ్రి. కృష్ణమూర్తి,** డి.నెం.4-39, ఉనికిలి, మూలపేట గ్రామం, మండవెల్లి మండలం, కృష్ణా జిల్లా-521345.
4) **శ్రీ వెంకట రమణ అగస్తి (సహ-దరఖాస్తుదారు), భర్త. వెంకటేశ్వర రావు,** డి.నెం.4-39, ఉనికిలి, మూలపేట గ్రామం, మండవెల్లి మండలం, కృష్ణా జిల్లా-521345.
5) **శ్రీమతి అనసూయమ్మ అగస్తి (సహ-దరఖాస్తుదారు), భర్త. కృష్ణ మూర్తి,** డి.నెం.4-39, ఉనికిలి, మూలపేట గ్రామం, మండవెల్లి మండలం, కృష్ణా జిల్లా-521345.
6) **శ్రీమతి వెంకట లక్ష్మీ తమ్మినేని (హామీదారు), భర్త. అప్పలస్వామి,** డి.నెం.1-108, చినమిల్లిపాడు, ఆకివీడు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534235.
7) **శ్రీ అప్పల స్వామి తమ్మినేని (హామీదారు), తండ్రి. ముసలయ్య,** డి.నెం.1-108, కొత్తపేట, చినమిల్లిపాడు, ఆకివీడు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534235.

**విషయం : సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ యొక్క సెక్షను 13(2) మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (ఇప్పటి నుండి "చట్టం" అని పిలువబడును)**

**అయ్యా / అమ్మా**
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంటు ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002, ఇప్పటి నుండి "చట్టం" అని చెప్పబడును నందలి నిబంధనల ప్రకారం, బ్యాంక్ వారిచే అధీకృత అధికారిగా నియమించబడిన ఈ దిగువ సంతకందారుడు మీకు ఈ దిగువ చెప్పిన నోటీసు జారీ చేయుచున్నారు.
మీలో దిగువ చిరునామా నెం.**1 నుండి 7** వారి అభ్యర్ధన మేరకు మా **కిసాన్ గోల్డ్ కార్డ్ స్కీమ్ క్రింద మీకు రూ.1,21,00,000/- (అక్షరాల ఒక కోటి ఇరవై ఒక్క లక్షల రూపాయలు మాత్రమే)** ఈ దిగువ షెడ్యూలు ఆస్తులు తనఖా ఉంచి, **హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంక్ లిమిటెడ్.,** రిజిష్టర్డ్ కార్యాలయము హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పారెల్ (డబ్ల్యూ), ముంబాయి-400013 వారి యొక్క **హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంక్ లి.,** డి.నెం.11/137, 137/ఎ, జివిఆర్ సెంట్రల్, ఏలూరు రోడ్డు, గుడివాడ-521301, ఆంధ్రప్రదేశ్ ద్వారా ఋణము మీకు మంజూరు చేయబడినది. ఋణము ఖాతా పూర్తి వివరములు ఈ దిగువ పట్టిక నందు చెప్పబడినది.

| ఋణము సంఖ్య | ఉత్పత్తి | మంజూరు చేసిన తేదీ | ఋణము మొత్తము | ఖాతా నిలుపు మొత్తము | ఖాతా ముగింపు తేది |
|---|---|---|---|---|---|
| 50200000489356 | రిటైల్ అగ్రి క్యాష్ క్రెడిట్ | 21.07.2016<br>03.08.2020 | రూ.1,10,00,000/-<br>రూ.11,00,000/- | రూ.1,48,84,624.66 | 21.08.2024 |
| మొత్తం | | | రూ.1,21,00,000/- | రూ.1,48,84,624.66 | |

ఋణము మంజూరు లెటరు మరియు లోన్ ఒప్పందము యొక్క షెడ్యూలు నందలి నియమములు మరియు నిబంధనల ప్రకారం, ఈ ఋణము తిరిగి చెల్లించవలెను. అందులకు మీ చిరునామాదారులందరూ అంగీకరించినారు మరియు సంతకం చేసినారు. చిరునామాదారుడు వారి యొక్క ఈ షెడ్యూలు నందు చెప్పిన ఆస్తిని **హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లి.,** వారికి చిరునామాదారుడు నెం.1 మరియు కుటుంబ సభ్యులుగా ఉన్న వారిని వినియోగించిన ఋణము తిరిగి చెల్లింపునకు హామీగా ఉంచినారు.
ఆఫర్ లెటరు నందు చెప్పిన అన్ని నియమములు మరియు నిబంధనలు మీరు అంగీకరించి ఋణ ఒప్పందము కొరకు అనేక దస్తావేజులు ఈ ఋణము పొందుటకు వీలుగా ఈ షెడ్యూలు ఆస్తిని తనఖా ఉంచిన అమలు చేసినారు.
వాయిదాలు / వడ్డీ చెల్లింపులో మీరు విఫలమైనందున సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్, 2002 యొక్క సెక్షన్ 2(0) నందు చెప్పబడిన విధంగా మీ ఖాతా **తేది.01.04.2024** నాటి నుండి నిరర్ధక ఆస్తిగా మార్పు చేయబడినది.
కావున ఈ సందర్భములో, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ యొక్క సెక్షన్ 13(2) మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 నందలి నిబంధనలు ప్రకారం, బ్యాంక్ వారు మీకు మంజూరు చేసిన ఋణము తిరిగి వసూలు చేసికొనుటకు నిర్ణయించినారు.
కావున **హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లి.,** వారు సదరు పై చట్టం యొక్క సెక్షను 13(2) క్రింద ఈ దిగువ చెప్పిన బ్యాంక్ వారి నుండి పొందిన ఋణ మొత్తములను చెల్లించవలసినదిగా కోరుతూ ఈ నోటీసు మీకు జారీ చేయుచున్నారు. **హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లి.,** వారి యొక్క బకాయి **రూ.1,48,84,624.66 పై (అక్షరాల ఒక కోటి నలభై ఎనిమిది లక్షల ఎనభై నాలుగు వేల ఆరు వందల ఇరవై నాలుగు రూపాయల అరవై ఆరు పైసలు మాత్రమే) తేది.21.08.2024 నుండి** వడ్డీతో కలిపి, ఈ నోటీసు తేది నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగా మిమ్ములను కోరడమైనది మరియు ఒప్పందపూర్వక తదుపరి వడ్డీలు, సాధారణ సంబంధిత ఇతర ఖర్చులు కాస్ట్, ఛార్జీలు మొదలగునవి కూడా, పైన చెప్పిన బకాయి మొత్తము పై చెల్లింపునకు మీరు బాధ్యులుగా ఉన్నారు.
**హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంక్ లి.,** వారికి పైన చెప్పిన బకాయి మొత్తము **రూ.1,48,84,624.66 పై (అక్షరాల ఒక కోటి నలభై ఎనిమిది లక్షల ఎనభై నాలుగు వేల ఆరు వందల ఇరవై నాలుగు రూపాయల అరవై ఆరు పైసలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ మరియు సంబంధిత సాధారణ ఖర్చులు, కాస్ట్లు పైన నోటీసులో చెప్పిన ప్రకారం చెల్లింపులో విఫలమైన ఎడల సదరు పై చట్టం యొక్క సెక్షను 13(2) క్రింద మరియు అదే చట్టం నందలి సెక్షను 13 లోని సబ్-సెక్షన్ (4) ప్రకారం మరియు చట్టం నందలి వర్తించు ఏ నిబంధనల ప్రకారం **హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లి.,** వారు తమ అన్ని లేదా ఏదేని హక్కులను అమలు చేయగలరు.
ఈ పై సదరు చట్టం నందలి సెక్షను 13 యొక్క సబ్-సెక్షన్ 13 నందలి నిబంధనలు ప్రకారం మీరు ఈ దిగువ వివరముగా చెప్పిన సెక్యూర్డ్ ఎసెట్స్, అమ్మకం, లీజు లేదా మరే ఇతర విధములుగా **హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లి.,** వారి యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా బదిలీ చేయుట నిషేధించబడినది. ఈ నోటీసు, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి లభించే అన్ని చట్టబద్ధ హక్కులు / చర్యలు లోబడి, ఏ విధమైన చట్టపూర్వక కార్యకలాపాలు / చర్యలు ప్రకారం అమలులో ఉన్న ఏ చట్టం ద్వారా లేదా సాధారణ ప్రస్తుత చట్టం ప్రకారం తగు చర్యలు తీసికొనుటకు వీలుగా, ఏవిధమైన ప్రతిఫలాపేక్ష లేకుండా జారీ చేయబడినది. ఈ సదరు పై చట్టం క్రింద ఈ చట్టపూర్వక ఆదేశములు / విరోధములకు వ్యతిరేకంగా మీరు ప్రవర్తించిన ఎడల అట్టి పనులు నేరంగా భావించబడునని ఈ నోటీసు ద్వారా మీరు గమనించవలెను.
ఒకవేళ మీరు ఋణము చెల్లింపులో విఫలమైన ఎడల **హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్** వారిచే ఈ దిగువ చెప్పిన సెక్యూర్డ్ ఆస్తుల పై తగు చర్యలు తీసికొనుటకు ఉద్దేశించినారు.

**షెడ్యూలు ఆస్తి వివరములు**
**శ్రీ అగస్తి ఆదివిష్ణు గారి పేరున ఉన్న అర్బన్ ఆస్తి యొక్క షెడ్యూల్**

ఎ) కృష్ణా జిల్లా, గుడివాడ సబ్-రిజిష్ట్రీ, గుడివాడ మండలం, గుడివాడ మున్సిపల్ వార్డు నెం.10, వలివర్తిపాడు గ్రామం వద్ద గల డి.నెం. 10/154-బి5-1, 10/154-బి5-2, ఆర్.ఎస్.నెం. 220/2ఎ లోని విస్తీర్ణం 1104 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 35 చ॥గ॥లులోని స్థలం **శ్రీ అగస్తి ఆదివిష్ణు గారి** పేరున కలదు. **హద్దులు : తూర్పు :** బయ్యా మోహన్ రావు గారి ఇల్లు, స్థలం, **దక్షిణం :** మున్సిపల్ రిజర్వు స్థలం, **పడమర :** దీని స్వాధీనతలోని హక్కుదారులు యొక్క స్థలం, **ఉత్తరం :** గుడివాడ మున్సిపల్ యొక్క గిఫ్ట్ స్థలం.
బి) కృష్ణా జిల్లా, గుడివాడ సబ్-రిజిష్ట్రీ, గుడివాడ మండలం, గుడివాడ మున్సిపల్ వార్డు నెం.10, వలివర్తిపాడు గ్రామం వద్ద గల 1207 చ॥అ॥లుతో బాలాజీ రెసిడెన్స్ అపార్ట్‌మెంట్ 5వ అంతస్తులోని ఫ్లాట్ నెం.5బి. **హద్దులు : తూర్పు :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర :** కారిడార్ కొంతవరకు, మెట్లు కొంతవరకు, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై.

**తేది : 01.10.2024**
**ప్రదేశం : విశాఖపట్నం**
**సం/- అధీకృత అధికారి**
**హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంకు లిమిటెడ్**

# శిథిలావస్థలో రొద్దం ఆస్పత్రి భవనం

ప్రజాశక్తి-రొద్దం (సత్యసాయి జిల్లా)

సత్యసాయి జిల్లా రొద్దం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి భవనం శిథిలావస్థకు చేరుకుంది. గోడలు నెర్రలు చీలడంతో పాటు చిన్నపాటి వర్షం కురిసినా గదులు కారుతున్నాయి. పైకప్పు గుండా చెట్ల వేర్లు కిందిభాగంలోకి చొచ్చుకొచ్చాయి. ఈ పరిస్థితుల్లో ఆసుపత్రి భవనం ఎప్పుడు కూలుతుందోననే భయం వైద్యులు, సిబ్బంది, రోగులను వెంటాడుతోంది. విధిలేని పరిస్థితుల్లో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నట్లు ఆసుపత్రి సిబ్బంది పేర్కొంటున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి భవనం కట్టి 30 ఏళ్లు కావడంతో పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. ఆసుపత్రిలో నాలుగు బెడ్లు మాత్రమే ఉండడం, కనీసం కూర్చునేందుకు ఏర్పాట్లు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఓపి, మందుల గదులు చిన్న పాటి వర్షానికి కారుతుండడంతో రికార్డులు, మందులు పాడయ్యే ప్రమాదం ఉందని సిబ్బంది పేర్కొంటున్నారు. ముఖ్యంగా భవనంపై చెట్టు పెరిగి వాటి వేర్లు పైకప్పు ద్వారా కిందకు చొచ్చుకొచ్చి గోడలపై పాకాయి. దీంతో భవనం మొత్తం పూర్తిగా దెబ్బతిని శిథిలావస్థకు చేరింది. గత ప్రభుత్వంలో నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు కాగా కాంట్రాక్టర్ పునాదులు వేసినా బిల్లులు మంజూరు కాకపోవడంతో పనులను అర్ధాంతరంగా వదిలేశారు. దీంతో ఉన్న నిధులు వెనక్కి వెళ్లినట్లు తెలుస్తోంది. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి ఆసుపత్రిని మరో భవనంలోకి మార్చాలని, లేదా కొత్త భవన నిర్మాణం చేపట్టాలని వైద్యులు, సిబ్బంది, ప్రజలు కోరుతున్నారు.

# అంతా కల్తీ మయం

● ప్రమాదకర రంగులు, రసాయనాల వాడకం
● హోటళ్లలో ఇష్టారాజ్యం

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

మీరు హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు వెళ్లి నోరు ఊరించే ఆహార పదార్థాలను ఆరగిస్తున్నారా..? చికెన్, మటన్, కారం కారంగా ఉండే బజ్జీలు, ఘుమఘుమ వాసన వస్తున్న నూడిల్స్, ఫ్రైడ్ రైస్, సమోసాలు ఇష్టంగా తింటున్నారా..? రుచిగా, చూడడానికి ఆకర్షణీయంగా కనిపిస్తున్న వివిధ రకాల ఫుడ్ తరహా వాడుతున్నారా అయితే ఒక్కసారి ఆలోచించండి. ఆహార పదార్థాలు రుచి ఎక్కువగా ఉండటం కోసం ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నిర్వాహకులు ప్రమాదకర రసాయనాలను వినియోగిస్తున్నారని ఎప్పుడైనా గమనించారా? మీ ఆరోగ్యాలను నాశనం చేస్తున్నాయని ఎప్పుడైనా ఆలోచించారా..? దాదాపు 90 శాతం దుకాణాల్లో కల్తీ, నాసిరకం ఆయిల్ వినియోగించడమే కాక రుచి, సువాసన కోసం కెమికల్ వినియోగిస్తున్నారని అధికారుల పరిశీలనలో వెల్లడవుతోంది.

కాకినాడ సిటీలో చిన్నా, పెద్ద కలిపి దాదాపు 500, తుని, పిఠాపురం, పెద్దాపురం, సామర్లకోట, పిఠాపురం ఇతర మండల కేంద్రాల్లో మరో 1500 వరకూ హోటళ్లు,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, బిర్యానీ పాయింట్లు నడుస్తున్నాయి. ఇవి కాకుండా అన్ని గ్రామాల్లోనూ బజ్జీలు, నూడుల్స్, స్వీట్ స్టాల్స్, ఇతర తినుబండారాల దుకాణాలు వందల సంఖ్యలో ఉన్నాయి. ఇవన్నీ ఆయిల్‌తో చేసే వివిధ అనేక రకాల తినుబండారాలను తయారు చేస్తున్నారు. పలు హోటళ్లు, స్వీట్స్ స్టాల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, ఇతర తినుబండారాల షాపుల్లో వినియోగిస్తున్న నాసిరకం నూనెలను వినియోగించడమే కాక వాడిన నూనెలను పలుమార్లు మరిగించి మరిగించి నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తున్నారు. ఒకసారి వాడిన వంట నూనెను మూడు సార్లకంటే ఎక్కువగా వాడకూడదు. ఎక్కువసార్లు నూనెను మరిగిస్తే అందులోని భౌతిక, రసాయన, పోషక, ఇంద్రియ లక్షణాల్లో మార్పు వస్తుంది. నూనె నాణ్యతలో టిపిసి శాతం లోపిస్తే అనేక అనర్థాలు కలుగుతాయని వైద్యులు సూచిస్తున్నారు. 25 శాతం మించితే బిపి పెరిగి గుండె, కాలేయం వ్యాధులు ఉత్పన్నం అవుతాయని చెబుతున్నారు.

# నేటినుంచి మహిళల టి20 టోర్నీ

- బంగ్లాదేశ్ × స్కాట్లాండ్ మ్యాచ్‌తో షురూ
- మధ్యాహ్నం 3.30గం॥ల నుంచి

**దుబాయ్:** 9వ ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్ గురువారం నుంచి ప్రారంభం కానుంది. బంగ్లాదేశ్-స్కాట్లాండ్ మధ్య జరిగే తొలి మ్యాచ్‌తో మెగా సంగ్రామం షురూ కానుంది. షెడ్యూల్ ప్రకారం బంగ్లాదేశ్‌లో ఈ టోర్నీ జరగాల్సి ఉన్నా.. అక్కడి పరిణామాల దృష్ట్యా టోర్నీ ఆతిథ్య హక్కులను యుఎఇకి ఐసిసి మార్చింది. ఈసారి మొత్తం 10జట్లు టైటిల్‌ను చేజిక్కించుకునేందుకు పోటీపడుతుండగా.. 10జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. ప్రతి గ్రూప్‌లో ఉన్న ఒక జట్టు నాలుగేసి మ్యాచ్‌లో తలపడనుంది. లీగ్ దశ ముగిసిన తర్వాత ప్రతి గ్రూప్ నుంచి టాప్-2లో నిలిచిన జట్లు సెమీస్‌కు చేరనున్నాయి. 17, 18న సెమీఫైనల్స్, 20న దుబాయ్ వేదికగా ఫైనల్ మ్యాచ్ జరగనుంది.

**ఫేవరెట్‌గా ఆస్ట్రేలియా, భారత్..**

ఈ టోర్నమెంట్‌లో ఆస్ట్రేలియాకు తిరుగులేదు. ఇప్పటివరకు జరిగిన 8 ప్రపంచకప్ టైటిల్స్‌లో ఆస్ట్రేలియా ఏకంగా ఆరుసార్లు విజేతగా నిలిచింది. ఇంగ్లండ్, వెస్టిండీస్ జట్లు ఒక్కోసారి ఈ టైటిల్‌ను చేజిక్కించుకున్నాయి. ఇక టీమిండియా 2020లో రన్నరప్‌గా మాత్రమే నిలువగలిగింది. గతం కంటే ఈసారి టీమిండియా దుర్భేద్య ఫామ్‌లో ఉంది. కెప్టెన్ హర్మన్ ప్రీత్, మంధాన, షెఫాలీ, రిచా, రోడ్రిగ్స్ రాణిస్తే టీమిండియా విజేతగా నిలవడం ఖాయం. ఇక భారత్ తమ తొలి మ్యాచ్‌ను అక్టోబర్ 4న ఆడుతుంది. దుబాయ్ వేదికగా జరిగే ఆ మ్యాచ్‌లో భారత్ న్యూజిలాండ్‌తో తలపడుతుంది. అక్టోబర్ 6న భారత్, పాక్ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ దుబాయ్ అంతర్జాతీయ స్టేడియం వేదిక కానుంది.

**కామెంటేటర్‌గా అంజుమ్, మిథాలీ..**

టి20 వ్యాఖ్యాతల ప్యానెల్‌ను ఐసిసి బుధవారం విడుదల చేసింది. కామెంటేటర్ల జాబితాలో వరల్డ్‌కప్ విన్నర్లు మెల్ జోన్స్, లిసా స్థాలేకర్, స్టేసీ ఆన్ కింగ్, ఓడియా గ్రీన్‌ది, కార్లోస్ బ్రాత్‌వైట్‌లకు చోటు దక్కింది. వీరితో పాటు కేటీ మార్టిన్, డబ్ల్యూవీ రామన్, సనా మిర్ వరల్డ్‌కప్ వ్యాఖ్యాతలుగా వ్యవహరించనున్నారు. భారత్ నుంచి అంజుమ్ చోప్రా, మిథాలీ రాజ్‌కు కామెంటేటర్ ప్యానెల్‌లో చోటు దక్కింది. అంజుమ్, మిథాలీ మెగా టోర్నీ మొత్తానికి ఎక్స్‌పర్ట్ ఇన్‌సైట్ అందిస్తారు. వ్యాఖ్యాతల ప్యానెల్‌లో వెటరన్లు ఇయాన్ బిషప్, కస్ నాయుడు, నాసర్ హుస్సేన్, నతాలీ జెర్మన్స్, అలీసన్ మిచెల్, ఎంపుమలెలో ఎంబాంగ్వా, లారా మెక్‌గోల్డ్‌రిక్ కూడా ఉన్నారు.

గ్రూప్-ఎ: భారత్, పాకిస్తాన్, న్యూజిలాండ్, శ్రీలంక, ఆస్ట్రేలియా
గ్రూప్-బి: దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, స్కాట్లాండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్

# అగ్రస్థానంలో బుమ్రా

## ఐసిసి టెస్ట్ ర్యాంకింగ్స్ విడుదల

**దుబాయ్:** అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) ప్రకటించిన తాజా టెస్ట్ ర్యాంకింగ్స్‌లో జస్ప్రీత్ బుమ్రా సత్తా చాటాడు. బంగ్లాదేశ్‌తో ముగిసిన రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో రాణించిన బుమ్రా.. ప్రపంచ నెంబర్ వన్ టెస్ట్ బౌలర్‌గా నిలిచాడు. అలాగే యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్, సీనియర్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సైతం తమ ర్యాంకులను సవరించుకున్నారు. బంగ్లాదేశ్‌తో జరిగిన రెండు టెస్ట్ మ్యాచుల సిరీస్‌లో బుమ్రా 11వికెట్లు పడగొట్టాడు. దీంతో రెండోస్థానంలో ఉన్న బుమ్రా 870 రేటింగ్‌పాయింట్లతో నెంబర్ వన్ బౌలర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో అశ్విన్ 869 పాయింట్లతో రెండోస్థానానికి పరిమితమయ్యాడు. టెస్టుల్లో బుమ్రా నెంబర్ వన్ బౌలర్‌గా నిలవడం ఇది రెండోసారి. బంగ్లాదేశ్‌కు చెందిన మెహిదీ హసన్ మిరాజ్ నాలుగు స్థానాలు ఎగబాకి 18వ, స్పిన్నర్ షకీబ్ అల్ హసన్ 28వ స్థానానికి చేరుకున్నారు.

**మూడోస్థానానికి జైస్వాల్..**

బంగ్లాదేశ్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ రెండు స్థానాలు ఎగబాకి మూడో స్థానానికి చేరుకున్నాడు. ఇప్పుడు 792 పాయింట్లు అతని ఖాతాలో ఉన్నాయి. నాలుగు ఇన్నింగ్స్‌లో 47.25 సగటుతో 189 పరుగులు చేశాడు. 22 ఏళ్ల యువ బ్యాట్స్‌మెన్ మూడు అర్ధ సెంచరీలను సాధించాడు. బ్యాట్స్‌మెన్ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో జో రూట్ అగ్రస్థానంలో ఉన్నాడు. కేన్ విలియమ్సన్ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇక విరాట్ కోహ్లీ 6వ స్థానానికి చేరుకున్నాడు. విరాట్ కోహ్లీ ఖాతాలో 724 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. రిషబ్ పంత్ 9వ స్థానంలో ఉన్నాడు.

# సర్ఫరాజ్ ఖాన్ డబుల్ సెంచరీ

ముంబయి 536/9

**లక్నో:** టీమిండియా యువ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ ఇరానీ కప్‌లో అదరగొట్టాడు. కేవలం 253 బంతుల్లోనే 23 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో డబుల్ సెంచరీ బాదాడు. 150 బంతుల్లో శతకం పూర్తి చేసుకున్న సర్ఫరాజ్.. మరో 103 బంతుల్లో డబుల్ సెంచరీ సాధించాడు. ఈ క్రమంలోనే ఇరానీ కప్‌లో ముంబయి తరఫున ద్విశతకం సాధించిన తొలి బ్యాటర్, అతి పిన్న వయసు (26 ఏళ్ల 346 రోజులు)లో ద్విశతకం చేసిన నాలుగో ఆటగాడిగా సర్ఫరాజ్ ఘనత సాధించాడు. ముంబయి జట్టు రెండోరోజైన బుధవారం ఆట ముగిసే సమయానికి 9వికెట్ల నష్టానికి 536 పరుగులు చేసింది. సర్ఫరాజ్ (221నాటౌట్)కి తోడు జునైద్ ఖాన్(0) క్రీజ్‌లో ఉన్నారు. కెప్టెన్ అజింక్య రహానె (97) సెంచరీ మిస్ చేసుకోగా.. శ్రేయస్ అయ్యర్ (57), తనుష్ కోటియన్ (64) అర్ధ శతకాలతో రాణించారు. రెస్టాఫ్ ఇండియా బౌలర్లలో ముకేశ్ కుమార్‌కు నాలుగు, యశ్ దయాళ్, ప్రసిధ్ కృష్ణకు రెండేసి, శరన్ష్ జైన్ ఒక వికెట్ పడగొట్టారు.

## అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు

# సదియా, నగమ్, ఖాజావలి ఎంపిక

ఖాజావలి


నదియా అల్మాస్

జ్ఞానదివ్య

**విజయవాడ:** ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టర్లు సదియా అల్మాస్, సయ్యద్ ఖాజావలి జ్ఞానదివ్య, నగమ్ భారతజట్టులో చోటు దక్కించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ బుధవారం ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. ఈనెల 4నుంచి దక్షిణాఫ్రికా వేదికగా జరిగే అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో వీరు భారత తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. సదియా అల్మాస్ (57కిలోలు), నగమ్ జ్ఞానదివ్య (84కిలోలు), సయ్యద్ ఖాజావలి (93కిలోలు) విభాగాల్లో పోటీ పడనున్నారు. అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన ఆంధ్ర క్రీడాకారులకు జనరల్ సెక్రటరీ ఎస్ సత్యనారాయణ, అధ్యక్షులు జి వెంకటేశ్వర్లు, ట్రెజరర్ సిహెచ్ శేషు బాబు, సౌత్‌జోన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్. కోటేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు.

# ఈ వారంలో చిన్న సినిమాల సందడి

ఈ వారంలో కొన్ని చిన్న బడ్జెట్ చిత్రాలు విడుదలయ్యాయి. గతవారంలో విడుదలైన 'దేవర', 'సత్యం సుందరం' వంటి భారీ చిత్రాల హవానడిచే తరుణంలో చిన్న సినిమాలు ఎక్కువగా విడుదల కానున్నాయి. వీటిలో తెలుగులోనే ఎనిమిది సినిమాలు థియేటర్లలో విడుదల కానున్నాయి. ఒక్క డబ్బింగ్ సినిమా కూడా లేదు. నేరుగా థియేటర్లలో విడుదలవుతున్న సినిమాలే కావటం విశేషం. తెలుగులో శ్రీ విష్ణు నటించిన 'స్వాగ్', పరుచూరి బ్రదర్స్ మనుమడు సుదర్శన్ నటించిన 'మిస్టర్ సెలబ్రిటీ', ఓషో తులసీరామ్ దర్శకత్వంలో సాయి ధన్షిక మెయిన్ లీడ్‌గా రూపొందిన 'దక్షిణ', సింగర్ నోయల్ నటించిన 'బహిర్భూమి', ఈటీవీ ప్రభాకర్ కుమారుడు చంద్రహాస్ హీరోగా నటించిన 'రామ్‌నగర్ బన్నీ', ప్రిన్స్, నరేష్ అగస్త్య నటించిన 'కలి' చిత్రాలు ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. వీటితోపాటుగా హాలీవుడ్ నుంచి 'జోకర్', 'వైట్‌బర్డ్' సినిమాలు బుధవారం విడుదలయ్యాయి. రెండు హిందీ, మూడు కన్నడ, నాలుగు తమిళ, ఐదు మలయాళ సినిమాలు ఆయా రాష్ట్రాల్లో థియేటర్లలో విడుదల కానునఆనయి. వచ్చేవారం రజనీకాంత్ నటించిన 'వేట్టైయాన్', గోపీచంద్ 'విశ్వం', సుహాస్ 'జనక అయితే గనక', కన్నడ నుంచి 'మార్టిన్' లాంటి భారీ చిత్రాలు దసరా సందర్భంగా థియేటర్లలోకి రానున్నాయి.

# సుదర్శన్ హీరోగా 'మిస్టర్ సెలబ్రిటీ'

ప్రముఖ రచయిత పరుచూరి వెంకటేశ్వరరావు మనవడు సుదర్శన్ పరుచూరి హీరోగా ఎంట్రీ ఇస్తున్నారు. ఆయన నటించిన తాజా చిత్రం 'మిస్టర్ సెలబ్రిటీ'. ఈ సినిమాకు రవి కిశోర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆర్పీ సినిమాస్ బ్యానర్‌పై ఎన్ పాండు రంగారావు, చిన్నా రెడ్డి నిర్మించారు. తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ట్రైలర్ చూస్తే ఒక సెలబ్రిటీగా మారాలనుకునే యువకుడి కథనే సినిమాగా తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో హనుమాన్ నటి వరలక్ష్మి శరత్‌కుమార్ కీలక పాత్రలో కనిపించనుంది. అంతేకాకుండా సీనియర్ నటి ఆమని,శ్రీ దీక్ష, నాజర్, రఘుబాబు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే షుటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం అక్టోబర్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# విజయ్ సరసన పూజాహెగ్డే

దళపతి విజయ్ మరో సినిమాలో నటించబోతున్నారు. ఆయనకు జోడీగా హీరోయిన్ పూజాహెగ్డే పేరు ఖరారైంది. ఈ విషయాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ సంస్థ సోషల్‌మీడియా వేదికగా ప్రకటించింది. ఈ సందర్భంగా ప్రొడక్షన్ హౌస్ పూజా హెగ్డేకి స్వాగతం పలుకుతూ వీడియోను విడుదల చేసింది. 'బీస్ట్' చిత్రంలో విజయ్ సరసన పూజా హెగ్డే నటించారు. విలన్ పాత్రలో బాలీవుడ్ నటుడు బాబీడియోల్ నటిస్తున్నారు. ఈ సినిమానే విజయ్ కెరీర్‌లో ఆఖరి సినిమాగా చెబుతున్నారు. దళపతి 69 పేరుతో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని పొలిటికల్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో విజయ్ టార్చ్ పట్టుకుని కనిపించారు. తాజా సమాచారం ప్రకారం ఈనెల 5న సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని మేకర్లు ప్రకటించారు. వెంకట్‌ప్రభు దర్శకత్వంలో విజయ్ నటించిన చిత్రం 'దిగోట్' సెప్టెంబర్ ఐదోతేదీన విడుదలైన విషయం తెలిసిందే. గురువారం నుంచి ఓటీటీలో ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది.

# 'మహీష' టీజర్ సక్సెస్ మీట్

ప్రవీణ్ కె.వి., యషిక, పృథ్వీరాజ్, వైష్ణవి, మౌనిక ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా 'మహీష'. ఈ చిత్రాన్ని స్క్రీన్ ప్లే పిక్చర్స్ బ్యానర్ పై దర్శకుడు ప్రవీణ్ కేవి రూపొందిస్తున్నారు. ఈ సినిమా సెన్సార్ సహా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఇటీవల ఈ చిత్ర టీజర్‌ను మేకర్లు విడుదల చేశారు. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈసందర్భంగా మ్యూజిక్ డైరెక్టర్ శ్రీ వెంకట్ మాట్లాడుతూ మహీష చిత్రాన్ని వివిధ జానర్స్ కలిపి ఆసక్తికరంగా దర్శకుడు ప్రవీణ్ తెరకెక్కించారన్నారు. మహీష మూవీలో మంచి మ్యూజిక్ చేసే అవకాశం కలిగిందన్నారు. పాటలకు రెస్పాన్స్ బాగుందన్నారు. టీజర్‌కు మంచి వ్యూస్ వస్తున్నాయన్నారు. సినిమా కూడా మీ అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు. దర్శకుడు, హీరో ప్రవీణ్ కె.వి.మాట్లాడుతూ మహీష సినిమాను మా టీమ్ అంతా ఎంతో కష్టపడి రూపొందించామన్నారు. సెన్సార్ యూఏ సర్టిఫికెట్ ఇచ్చిందన్నారు.

# హాలీవుడ్ నటుడు జాన్ అమోస్ కన్నుమూత

హాలీవుడ్ నటుడు జాన్ అమోస్ (84) కన్నుమూశారు. వృద్ధాప్యంతో ఆయన చనిపోయారు. ఆగస్టు 21నే ఆయన చనిపోగా మంగళవారం రాత్రి విషయం బయటకు వచ్చింది. ఆయనకు ఇద్దరు భార్యలు కాగా వారితో విడాకులు అయ్యాయి. మొదటి భార్యకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. 1939 డిసెంబర్ 27న ఆయన జన్మించారు. 1971లో సినిమా కెరీర్‌ను ప్రారంభించారు. 2023 వరకూ వివిధ సినిమాలు, టీవీ సిరీస్‌లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటిస్తూ వచ్చారు. 1977లో వచ్చిన రూట్స్, గుడ్‌టైమ్స్ అనే సిరీస్‌లతో ఓవర్‌నైట్ స్టార్‌గా మారిపోయారు. ఇప్పటివరకూ 50కుపైగా సినిమాల్లో నటించారు. 100కుపైగా సీరియళ్లు, సిరీస్‌లలో నటించారు. చివరిగా 2023లో వచ్చిన హాలీవుడ్ సినిమా 'ది లాస్ట్ ఫైఫిల్ మ్యాన్' సినిమాలో నటించారు. 2022లో ' ది రైటోస్ జెమ్ స్టోన్స్' సిరీస్‌లోనూ నటించారు. అమెరికాలో ఆయనకు టివి డాడ్‌గా ప్రత్యేక గుర్తింపు కూడా ఉంది. అమోస్ మృతికి పలువురు హాలీవుడ్ ప్రముఖులు తీవ్ర సంతాపం తెలిపారు.

# 'వంశధార' రెండో దశ పూర్తి చేస్తాం

- ఎడమ కాలువను ఆధునీకరిస్తాం
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**ప్రజాశక్తి - శ్రీకాకుళం**

శ్రీకాకుళం జిల్లా జీవనాడి వంశధార ప్రాజెక్టు రెండో దశను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పూర్తి చేస్తామని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. నగరంలోని వంశధార కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వంశధార ప్రాజెక్టు రూపశిల్పి సిఆర్‌ఎం పట్నాయక్, మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహాలను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంశధార ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువను ఆధునీకరిస్తామ న్నారు. త్వరలోనే నాగావళి-వంశధార నదుల అనుసంధానాన్నీ పూర్తి చేస్తామని చెప్పారు. తాను పార్లమెంట్ సభ్యునిగా పార్లమెంట్‌లో ఈ అంశాన్ని ప్రస్తావించానని, వీటిని పూర్తి చేసే బాధ్యత తనపై ఉందన్నారు. ఇందుకోసం ప్రపంచబ్యాంకు నిధులైనా, కేంద్రం నిధులైనా తీసుకొస్తానన్నారు. నేరడి బ్యారేజీకి సంబంధించి ఒడిశాతో ఉన్న అడ్డంకులను తొలగించేందుకు అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో ఒడిశా ముఖ్యమంత్రిని కలిసేలా ఏర్పాటు చేసి రెండు రాష్ట్రాల మధ్య ఇబ్బందుల్లేకుండా పూర్తి చేస్తామని హామీనిచ్చారు. మన జిల్లాలో నాగావళి, వంశధార వంటి నదులున్నా, ఇంకా వెనుకబడే ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సమర్థవంతమైన నీటిపారు దల వల్లే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. సిఆర్‌ఎం పట్నాయక్ లేకపోతే వంశధార ప్రాజెక్టు అనేది లేదన్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే వ్యక్తులు చరిత్రలో చిరస్థాయిగా మిగిలిపోతారన్నారు. ఒడిశాతో ఉన్న అభ్యంతరాలను తొలగించి త్వరలోనే నేరడి బ్యారేజీ నిర్మాణాన్ని మొదలుపెడతామని, జిల్లాను అపర అన్నపూర్ణగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గొండు శంకర్, నార్త్ కోస్ట్ సిఇ సుగుణాకరరావు, వంశధార ఎస్ఇ రాంబాబు, ఎపిటిపిసి చైర్మన్ వజ్జ బాబూరావు, డిసిసిబి మాజీ చైర్మన్ డోల జగన్, ఒడిశా విశ్రాంత చీఫ్ ఇంజినీరు సి.వి ప్రసాద్, సిఆర్‌ఎం పట్నాయక్ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజూ ఆదిత్యుని తాకిన కిరణాలు

**శ్రీకాకుళం అర్బన్:** అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో రెండో రోజు బుధవారం ఆదిత్యుని మూలవిరాట్టును సూర్యకిరణాలు తాకిన అరుదైన దృశ్యం కనువిందు చేసింది. వేకువజామున సూర్యోదయం వేళ లేలేత భానుని కిరణాలు నేరుగా స్వామివారి మూలవిరాట్టును స్పృశించాయి. ఈ కమనీయ దృశ్యాన్ని చూసేందుకు పెద్దసంఖ్యలో యాత్రికులు ఆలయానికి తరలివచ్చారు. ఆదిత్యుని మేలుకొలుపు సేవ అనంతరం ప్రధాన ద్వారం తెరిచిన తర్వాత కిరణాలు ఆలయంలోకి ప్రసరించాయి. ఆలయ కార్యనిర్వహణాధికారి వై.భద్రాజీతో పాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛతా కార్యక్రమాలు ఉద్యమంలా చేపట్టాలి

- కేంద్ర పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీనివాసవర్మ

**ప్రజాశక్తి - భీమవరం టౌన్**

స్వచ్ఛతా కార్యక్రమాలు దేశ పౌరులందరూ ఒక ఉద్యమంలా చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల్లో భాగంగా ముగింపు ఉత్సవాలను బుధవారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ హాజరు కాగా, ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎంఎల్‌ఎలు పులపర్తి రామాంజనేయులు, పితాని సత్యనారాయణ, కనుమూరి రఘురామకృష్ణంరాజు, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి, డిఆర్‌ఒ జె.ఉదయభాస్కరరావు పాల్గొన్నారు. తొలుత మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని గాంధీజీ విగ్రహానికి కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్‌వర్మ, జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు పూలమాలలు వేసే ఘనంగా నివాళులర్పించారు. ఇదే రోజు లాల్ బహుదూర్ శాస్త్రి పుట్టినరోజు కూడా కావడంతో వేదికపై ఏర్పాటుచేసిన లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ శాంతి దూత జాతిపిత గాంధీజీ అన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, కలెక్టర్ చదలవాడ నాగరాణి, భీమవరం, ఉండి, ఆచంట ఎంఎల్‌ఎలు అభినందించారు. ఈ కార్యక్రమంలో జెసి టి.రాహుల్‌కుమార్ రెడ్డి, డిఆర్‌ఒ జె.ఉదయ భాస్కరరావు, జిల్లా అడిషనల్ ఎస్‌పి వి.భీమారావు, కెఆర్‌ఆర్‌సి డిప్యూటీ కలెక్టర్ బి.శివనారాయణరెడ్డి, ఆర్‌డిఒలు పాల్గొన్నారు.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
మాచవరం బ్రాంచి : ఏలూరు రోడ్డు, ఎస్.ఆర్.ఆర్. కాలేజీ దగ్గర, మాచవరం, విజయవాడ, ఏపి-520004.

**ఈ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మాచవరం బ్రాంచి అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు / హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్మేటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తమును కాంట్రాక్ట్యువల్‌రేటు ప్రకారం తదుపరి వడ్డీమరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మాచవరం బ్రాంచి (03711), వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా ది. 29-10-2024న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది : ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు

1) ఋణగ్రహీతలు / కో-ఆబ్లిగెంట్స్ / హామీదారులు : శ్రీ పూనాటి నరసింహం, తండ్రి : మాలకొండయ్య, డోర్ నెం. 21-13-90, జి/3ఎ, 4వ లైన్, నేతాజీ కాలనీ, మధురానగర్, విజయవాడ - 520011. శ్రీమతి పూనాటి వెంకట సుబ్బమ్మ, భర్త : పూనాటి వెంకట నరసింహం, డోర్ నెం. 21-13-90, జి/3ఎ, 4వ లైన్, నేతాజీ కాలనీ, మధురానగర్, విజయవాడ - 520011.
బకాయి మొత్తం : ది. 13-11-2023 నాటికి బకాయి రూ. 13,29,556.29 (అక్షరాలా పదమూడు లక్షల ఇరవై తొమ్మిది వేల ఐదు వందల యాభై ఆరు రూపాయల ఇరవై తొమ్మిది పైసలు మాత్రమే) మరియు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : సెక్యూరిటీ డాక్యుమెంట్ నెం. 1633/2017. తేది : 14-02-2017 : శ్రీ పునాటి నరసింహం గారి పేరిట ఎన్‌టిఆర్ జిల్లా - 520015, విజయవాడ, నందమూరి నగర్, ముత్యాలంపాడు, ఇన్నర్ రింగ్ రోడ్డు దగ్గర, సమీప డోర్ నెం. 43-106/1-58, ఆర్.ఎస్.నెం. 17 వద్ద మొత్తం 1661.31 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తి నందు నిర్మించిన సి.యం.ఆర్. హ్యాపీ హోమ్స్ నందు పేర్కొనబడని వాటా 39.00 చ॥గ॥ల విస్తీర్ణం గల ఆస్తి తోపాటు 4వ అంతస్తునందు ఫ్లాట్ నెం. 506కి చెందిన నివాస ఫ్లాట్. సైట్‌కి హద్దులు : తూర్పు : సిమెంట్ ఫ్యాక్టరీ ఎంప్లాయిస్ సొసైటీ కి చెందిన ఆస్తి, దక్షిణం : ఎస్. లలితాదేవి గారి ఆస్తి, పడమర : 33 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం : 33 అ॥ రోడ్డు మరియు యలమంద గారి ఆస్తి. ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు : కామన్ కారిడార్, దక్షిణం : ఫ్లాట్ నెం. 507, పడమర : శూన్యాకాశము, ఉత్తరం : శూన్యాకాశము.

రిజర్వు ధర : రూ. 23,76,000/- ధరావత్తు : రూ. 2,37,600/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

2) ఋణగ్రహీతలు / కో-ఆబ్లిగెంట్స్ / హామీదారులు : శ్రీ షేక్ సుభానీ, తండ్రి : షేక్ హుస్సేన్, డి.నెం. 42-2/1-181, ఫ్లాట్ నెం. 104, దేవి టవర్స్, రామకృష్ణపురం రోడ్డు, బుడమేరు వంతెన, దేవి నగర్, సత్యనారాయణపురం, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా - 520011. శ్రీ షేక్ ప్రవీణ్, తండ్రి : షేక్ హుస్సేన్, డి.నెం. 42-2/1-181, ఫ్లాట్ నెం. 104, దేవి టవర్స్, రామకృష్ణపురం రోడ్డు, బుడమేరు వంతెన, దేవి నగర్, సత్యనారాయణపురం, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా - 520011.
బకాయి మొత్తం : ది. 28-07-2023 నాటికి బకాయి రూ. 40,19,175.63/- (అక్షరాలా నలభై లక్షల పందొమ్మిది వేల నూట డెబ్బై ఐదు రూపాయల అరవై మూడు పైసలు మాత్రమే) మరియు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : సెక్యూరిటీ డాక్యుమెంట్ నెం. 1871/2018, తేది : 27-03-2018 : శ్రీ షేక్ సుభానీ గారి పేరిట విజయవాడ, ప్రసాదంపాడు గ్రామం, కానూరు రోడ్డు, ఆదర్శ మండల ప్రాథమిక పాఠశాల రోడ్డు, ఏషియన్ పెయింట్స్ గోడౌన్ ఎదురు రోడ్డు, ఆర్.ఎస్.నెం. 85/4, ప్లాన్ నెం. 1/97, డోర్ నెం. 6-61/1/3, ప్లాట్ నెం. 7 & 8 వద్ద మొత్తం 507.24 చ॥గ॥ల విస్తీర్ణంలో నిర్మించిన లక్ష్మి శ్రీదేవి రెసిడెన్సీ నందు అవిభక్త వాటా 30.00 చ॥గ॥ల స్థలంతో పాటు ప్లింత్ ఏరియా 900 చ॥అ॥లు, కామన్ ఏరియా 125.0 చ॥అ॥లు మరియు కార్ పార్కింగ్ ఏరియా 100.0 చ॥అ॥తో 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 401కి చెందిన నివాస ఫ్లాట్. స్థలమునకు హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 5 & 6, దక్షిణం : ప్లాట్ నెం. 9, పడమర : 33 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం : బి. అరుణ్‌కుమార్ గారి ఆస్తి, ఫ్లాట్ కి హద్దులు : తూర్పు : కామన్ కారిడార్, మెట్లు, దక్షిణం : శూన్యాకాశము, పడమర : శూన్యాకాశము, ఉత్తరం : శూన్యాకాశము.

రిజర్వు ధర : రూ. 20,88,000/- ధరావత్తు : రూ. 2,08,800/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://www.ebkray.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ : www.unionbankofindia.co.in నందు చూడగలరు. అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ శ్రీమతి వి. భాగ్యశ్రీ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తులపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం బ్రాంచి హెడ్ మొబైల్ నెం. 8341981631, బ్రాంచి Mail ID :ubin0803715@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చు.

**చట్టబద్ధమైన ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు**
చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 30-09-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మాచవరం బ్రాంచి



HDFC BANK We understand your world
హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లి., బ్రాంచ్ ఆఫీస్ : 50-96-5, ప్లాట్ నెం.175, సీతమ్మధార, పాత SBH ఎదురుగా, విశాఖపట్నం-530013.

**డిమాండ్ నోటీసు**

Ref : HDFC/2980785/13(2)/AUG/2024 Date : 28.08.2024

1) శ్రీమతి చంద్రకళ పేపేటి (దరఖాస్తుదారు), భర్త/తండ్రి. వడ్డికాసులు, డి.నెం.2-101, కట్టా వెంకన్న గారి వీధి, ఆకివీడు, ఆకివీడు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534235.
2) శ్రీ వడ్డికాసులు పేపేటి (సహ-దరఖాస్తుదారు), తండ్రి. పెద్దిరాజు, డి.నెం.2-101, కట్టా వెంకన్న గారి వీధి, ఆకివీడు, ఆకివీడు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534235.
3) శ్రీ సత్యనారాయణ పల్లపోతు, తండ్రి. వెంకటేశ్వర రావు (హామీదారు), ఇంటి నెం.1-167, పంచాయితీ రోడ్డు దగ్గర, దొడ్డిపట్ల గ్రామం, కైకలూరు మండలం, కృష్ణా జిల్లా-521333.

విషయం : సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ యొక్క సెక్షను 13(2) మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (ఇప్పటి నుండి "చట్టం" అని పిలువబడును)

అయ్యా / అమ్మా
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంటు ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002, ఇప్పటి నుండి "చట్టం" అని చెప్పబడును నందలి నిబంధనల ప్రకారం, బ్యాంక్ వారిచే అధీకృత అధికారిగా నియమించబడిన ఈ దిగువ సంతకందారుడు మీకు ఈ దిగువ చెప్పిన నోటీసు జారీ చేయుచున్నారు.
మీలో దిగువ చిరునామా నెం.1 నుండి 3 వారి అభ్యర్థన మేరకు మా కిసాన్ గోల్డ్ కార్డ్ స్కీమ్ క్రింద మీకు రూ.80,00,000/- (అక్షరాల ఎనభై లక్షల రూపాయలు మాత్రమే) ఈ దిగువ షెడ్యూలు ఆస్తులు తనఖా ఉంచి, హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంక్ లిమిటెడ్., రిజిస్టర్ కార్యాలయము హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పారెల్ (డబ్ల్యూ), ముంబాయి-400013 వారి యొక్క హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంక్ లి., డి.నెం.2-73, సబ్ ట్రెజరీ ఆఫీస్ ప్రక్కన, మెయిన్ రోడ్డు, ఆకివీడు-534235, ఆంధ్రప్రదేశ్ ద్వారా ఋణము మీకు మంజూరు చేయబడినది. ఋణము ఖాతా పూర్తి వివరములు ఈ దిగువ పట్టిక నందు చెప్పబడినది.

| ఋణము సంఖ్య | ఉత్పత్తి | మంజూరు చేసిన తేదీ | ఋణము మొత్తము | ఖాతా నిలుపు మొత్తము | ఖాతా ముగింపు తేది |
|---|---|---|---|---|---|
| 50200017654306 | రిటైల్ అగ్రి క్యాష్ క్రెడిట్ | 21.12.2017 | రూ.80,00,000/- | రూ.98,84,121.71 | 21.08.2024 |
| మొత్తం | | | రూ.80,00,000/- | రూ.98,84,121.71 | |

ఋణము మంజూరు లెటరు మరియు లోన్ ఒప్పందము యొక్క షెడ్యూలు నందలి నియమములు మరియు నిబంధనల ప్రకారం, ఈ ఋణము తిరిగి చెల్లించవలెను. అందులకు మీ చిరునామాదారులందరూ అంగీకరించినారు మరియు సంతకం చేసినారు. చిరునామాదారుడు వారి యొక్క ఈ షెడ్యూలు నందు చెప్పిన ఆస్తిని హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లి., వారికి చిరునామాదారుడు నెం.1 మరియు కుటుంబ సభ్యులుగా ఉన్న వారిని వినియోగించిన ఋణము తిరిగి చెల్లింపునకు హామీగా ఉంచినారు.
ఆఫర్ లెటరు నందు చెప్పిన అన్ని నియమములు మరియు నిబంధనలు మీరు అంగీకరించి ఋణ ఒప్పందము కొరకు అనేక దస్తావేజులు ఈ ఋణము పొందుటకు వీలుగా ఈ షెడ్యూలు ఆస్తిని తనఖా ఉంచిన అమలు చేసినారు.
వాయిదాలు / వడ్డీ చెల్లింపులో మీరు విఫలమైనందున సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్, 2002 యొక్క సెక్షన్ 2(0) నందు చెప్పబడిన విధంగా మీ ఖాతా తేది.01.04.2024 నాటి నుండి నిరర్ధక ఆస్తిగా మార్పు చేయబడినది.
కావున ఈ సందర్భములో, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ యొక్క సెక్షన్ 13(2) మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 నందలి నిబంధనలు ప్రకారం, బ్యాంక్ వారు మీకు మంజూరు చేసిన ఋణము తిరిగి వసూలు చేసికొనుటకు నిర్ణయించినారు.
కావున హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లి., వారు సదరు పై చట్టం యొక్క సెక్షను 13(2) క్రింద ఈ దిగువ చెప్పిన బ్యాంక్ వారి నుండి పొందిన ఋణ మొత్తములను చెల్లించవలసినదిగా కోరుతూ ఈ నోటీసు మీకు జారీ చేయుచున్నారు. హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లి., వారి యొక్క బకాయి రూ.98,84,121.71 పై (అక్షరాల తొంభై ఎనిమిది లక్షల ఎనభై నాలుగు వేల నూట ఇరవై ఒక్క రూపాయల డెబ్బై ఒక్క పైసలు మాత్రమే) తేది.21.08.2024 నుండి వడ్డీతో కలిపి, ఈ నోటీసు తేది నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగా మిమ్ములను కోరడమైనది మరియు ఒప్పందపూర్వక తదుపరి వడ్డీలు, సాధారణ సంబంధిత ఇతర ఖర్చులు కాస్ట్స్, ఛార్జీలు మొదలగునవి కూడా, పైన చెప్పిన బకాయి మొత్తము పై చెల్లింపునకు మీరు బాధ్యులుగా ఉన్నారు.
హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంక్ లి., వారికి పైన చెప్పిన బకాయి మొత్తము రూ.98,84,121.71 పై (అక్షరాల్ల తొంభై ఎనిమిది లక్షల ఎనభై నాలుగు వేల నూట ఇరవై ఒక్క రూపాయల డెబ్బై ఒక్క పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు సంబంధిత సాధారణ ఖర్చులు, కాస్ట్స్ పైన నోటీసులో చెప్పిన ప్రకారం చెల్లింపులో విఫలమైన ఎడల సదరు పై చట్టం యొక్క సెక్షను 13(2) క్రింద మరియు అదే చట్టం నందలి సెక్షను 13 లోని సబ్-సెక్షన్ (4) ప్రకారం మరియు చట్టం నందలి వర్తించు ఏ నిబంధనల ప్రకారం హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లి., వారు తమ అన్ని లేదా ఏదేని హక్కులను అమలు చేయగలరు.
ఈ పై సదరు చట్టం నందలి సెక్షను 13 యొక్క సబ్-సెక్షన్ 13 నందలి నిబంధనలు ప్రకారం మీరు ఈ దిగువ వివరముగా చెప్పిన సెక్యూర్డ్ ఎసెట్స్, అమ్మకం, లీజు లేదా మరే ఇతర విధములుగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లి., వారి యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి తీకుండా బదిలీ చేయుట నిషేధించబడినది. ఈ నోటీసు, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి లభించే అన్ని చట్టబద్ధ హక్కులు / చర్యలు లోబడి, ఏ విధమైన చట్టపూర్వక కార్యకలాపాలు / చర్యలు ప్రకారం అమలులో ఉన్న ఏ చట్టం ద్వారా లేదా సాధారణ ప్రస్తుత చట్టం ప్రకారం తగు చర్యలు తీసికొనుటకు వీలుగా, ఏవిధమైన ప్రతిఫలాపేక్ష లేకుండా జారీ చేయబడినది. ఈ సదరు పై చట్టం క్రింద ఈ చట్టపూర్వక ఆదేశములు / విరోధములకు వ్యతిరేకంగా మీరు ప్రవర్తించిన ఎడల అట్టి పనులు నేరంగా భావించబడునని ఈ నోటీసు ద్వారా మీరు గమనించవలెను.
ఒకవేళ మీరు ఋణము చెల్లింపులో విఫలమైన ఎడల హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ వారిచే ఈ దిగువ చెప్పిన సెక్యూర్డ్ ఆస్తుల పై తగు చర్యలు తీసికొనుటకు ఉద్ధేశించినారు.

షెడ్యూలు ఆస్తి వివరములు
ఐటమ్ నెం.1 : దస్తావేజు నెం.2644/2008 కైకలూరు ఎస్.ఆర్.ఓ : కృష్ణా జిల్లా, కైకలూరు మండలం, దొడ్డిపట్ల గ్రామ పంచాయితీ, దొడ్డిపట్ల యొక్క గ్రామం వద్ద గల పాత ఆర్.ఎస్.నెం.106/5, సబ్ డివిజన్ ఆర్.ఎస్.నెం.106/5బి లోని విస్తీర్ణం ఎకరా 0-79 సెంట్లులోని ఎకరా 0-10 సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం.106/5ఇ లోని విస్తీర్ణం ఎకరా 0-79 సెంట్లులోని విస్తీర్ణం ఎకరా 0.30 సెంట్లు, మొత్తం విస్తీర్ణం ఎకరా 0-40 సెంట్లు. హద్దులు : తూర్పు : గోరేపర్తి సత్యనారాయణ ఇతరులు యొక్క భూమి, దక్షిణం : రోడ్డు, పడమర : కనేకర్ల కనకం గారి భూమి, ఉత్తరం : చెరుకువాడ సుబ్బరాజు ఇతరులు యొక్క భూమి.
ఈ హద్దుల యందు మంగుళూరు టైటిల్డ్ ఇల్లు డోర్ నెం.1-165, పంచాయితీ అసెస్‌మెంట్ నెం.125 తో కలదు.
ఐటమ్ నెం.2 : కృష్ణా జిల్లా, బందర్ ఈస్ట్, మున్సిపల్ బందర్ మండలం, గారాలదిబ్బ గ్రామ పంచాయితీ ఏరియా, బృందావన్ కాలనీ ఫేజ్-2, ఆర్.ఎస్.నెం.595/1, ఆర్.ఎస్.నెం.598/2, ప్లాట్ నెం.116, 117 లోని విస్తీర్ణం 424 చ॥గ॥లు, దగ్గరలో గల డోర్ నెం.1/32-2 లోని ఖాళీ స్థలం. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.1,2,3 యొక్క స్థలం - 76'-5", దక్షిణం : 33'-0" వెడల్పు రోడ్డు - 50'-0", పడమర : ఖాళీ స్థలం - 76'-5", ఉత్తరం : ఖాళీ స్థలం - 50'-0".

తేది : 01.10.2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంకు లిమిటెడ్



**లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు**

ICICI Home Finance
నమోదిత కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (తూర్పు), ముంబై-400051
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, జెబి నగర్, అంధేరి కుర్లా రోడ్డు, అంధేరి తూర్పు, ముంబై-400059
శాఖా కార్యాలయం: సుప్రియ టవర్స్, 1వ అంతస్తు, డో.నం.5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002.

ఏదైతే
దిగువ సంతకందారు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్తి దిగువ సంతకందారుడు స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్నీ హెచ్చరిండమేమనగా ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

| క్ర. సం | రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య | ఆస్తి వివరణ/ స్వాధీనత తేది | డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.) | శాఖ పేరు |
|---|---|---|---|---|
| 1. | కేసాని శ్రీనివాస రావు (రుణగ్రహీత), కేసాని కవిత (సహ రుణగ్రహీత)/ LHGTR00001517156 | ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్-521001, కృష్ణాజిల్లా, మోపిదేవి మండలం, కొక్కిలగడ్డ, రెవెన్యూ, కొక్కిలగడ్డ గ్రామం వద్ద ఉన్న ఆర్.ఎస్.నం.583/2 లో ఆర్‌సిసి రూఫ్డ్ ఇంటి బేరింగ్ డో.నం.1-139, పాత డో.నం.138 కొలత 399.3 చ.గ.లు. లేదా 335.4 చ.మీ.లు. (రిఫ్.ఎల్ఎఎన్.నం .LHGTR00001517156) హద్దులు : ఉత్తరం : కేసానికి చెందిన ఇల్లు, దక్షిణం : పంచాయతీ సిమెంటు బజారు, తూర్పు : కేసానికి చెందిన ఆస్తి, పడమర : కేసానికి చెందిన ఇల్లు /స్వాధీనత తేది 27.09.24 | 18-06-2024 Rs. 14,32,953.9/- | గుంటూరు-బి |
| 2. | కేసాని శ్రీనివాస రావు (రుణగ్రహీత), కేసాని కవిత (సహ రుణగ్రహీత)/ LHGTR00001517319 | ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్-521001, కృష్ణాజిల్లా, మోపిదేవి మండలం, కొక్కిలగడ్డ, రెవెన్యూ, కొక్కిలగడ్డ గ్రామం వద్ద ఉన్న ఆర్.ఎస్.నం.583/2 లో ఆర్‌సిసి రూఫ్డ్ ఇంటి బేరింగ్ డో.నం.1-139, పాత డో.నం.138 కొలత 399.3 చ.గ.లు. లేదా 335.4 చ.మీ.లు. (రిఫ్.ఎల్ఎఎన్.నం. LHGTR00001517319) హద్దులు : ఉత్తరం : కేసానికి చెందిన ఇల్లు, దక్షిణం : పంచాయతీ సిమెంటు బజారు, తూర్పు : కేసానికి చెందిన ఆస్తి, పడమర : కేసానికి చెందిన ఇల్లు /స్వాధీనత తేది 27.09.24 | 18-06-2024 Rs. 64,263/- | గుంటూరు-బి |

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 03 అక్టోబరు, 2024 అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

# గాలి..నేల..నీరు భారత్‌లో అన్నీ కలుషితమే

- పరిష్కరించటంలో కేంద్రం విఫలం
- 'సుభాశ్ చంద్ర గార్గ్' పుస్తకంలో వెల్లడి

**న్యూఢిల్లీ :** మోడీ పాలనలో భారత్‌లో కాలుష్యం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. దీనిపై పలు జాతీయ, అంతర్జాతీయ నివేదికలు, సంస్థలు హెచ్చరిస్తున్నప్పటికీ.. భారత్‌లో మాత్రం పరిస్థితి మారటం లేదు. దేశంలో వాహనాల వినియోగం విరివిగా పెరిగిపోవటం, పరిశ్రమలు నిబంధనలను గాలికొదిలేస్తూ కాలుష్య కారకాలను విడుదల చేయటం కారణంగా భారత్‌లో పరిస్థితులు నానాటికీ క్షీణిస్తున్నాయి. గాలి, నేల, నీరు.. ఇలా అన్నీ కలుషితమవుతున్నాయి. భారత ప్రభుత్వం మాత్రం ఈ విషయంలో చేష్టలుడిగి చూస్తున్నది. ప్రభుత్వ ఉదాసీన వైఖరి కారణంగా భారత్‌లో కాలుష్యం తీవ్రమవుతున్నది. కాలుష్యాన్ని అధిగమించటంలో భారత ప్రభుత్వం విఫలమైంది. కేంద్రంలో వివిధ హోదాల్లో పని చేసిన ఐఏఎస్ అధికారి సుభాశ్ చంద్ర గార్గ్ రాసిన పుస్తక సారాంశం 2019-24 మధ్య మోడీ 2.0 పాలనలో జరిగిన పలు విషయాలను వెల్లడిస్తున్నది.

భారత్‌లోని అనేక పరిశ్రమలు, నగరాలు నదులు, చెరువుల్లోకి కర్బన పదర్థాలతో పాటు ఇతర కాలుష్య కారకాలను ఒదులుతున్నాయి. దీంతో నీరు కాలుష్యమవుతున్నది. ఫలితంగా నీరు తాగటానికి, ఇతర వినియోగాలకు కూడా అనుకూలంగా ఉండటం లేదు. నీటి నాణ్యత కోసం 2016లో కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు (సీపీసీబీ) పర్యవేక్షించిన 521 నదుల్లో 320కి పైగా

కాలుష్యానికి గురి కావటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నది. 2015లో సీపీసీబీ నివేదిక ప్రకారం భారత్‌లో కాలుష్యానికి గురైన నదుల సంఖ్య 121 నుంచి 275కి, 2018లో 351కి పెరగటం గమనార్హం.

2019లో ప్రపంచ వాయు నాణ్యత నివేదిక ప్రకారం భారత్ 83.2 మైక్రోగ్రామ్స్ పర్ మీటర్‌తో అధిక గాలి కాలుష్యాన్ని కలిగి ఉన్నది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) నిర్ధారించిన సురక్షిత పరిమితి 10 మైక్రోగ్రామ్స్ పర్ క్యూబిక్ మీటర్ కంటే ఇది ఎక్కువ కావటం ఆందోళనకరం. 2010-19 మధ్య నైజీరియా, బంగ్లాదేశ్ తర్వాత గాలి నాణ్యతో ఆందోళనకర పరిస్థితులు ఉన్నాయి. భారత్‌లో కాలుష్య నియంత్రణ (సీఓపీ) పథకం 2018 నుంచి అమలులో ఉన్నది. దేశవ్యాప్తంగా గాలి నాణ్యతను పర్యవేక్షించటం, తగిన ఉపశమన చర్యలు తీసుకోవటం ఈ పథకం ప్రధాన ఉద్దేశం. దీనితో పాటు నీటి నాణ్యతను, శబ్ద కాలుష్యాన్ని కూడా ఇది పర్యవేక్షిస్తుంది. 2022-23లో సీఓపీ కింద వాస్తవ వ్యయం రూ.599.91 కోట్లుగా ఉన్నది. 2023-24లో సవరించిన అంచనాలు రూ.848 కోట్లకు చేరాయి. ఈ పథకం కింద నిధులు సీపీసీబీకి విడుదలవుతాయి. ఆ తర్వాత దాని నుంచి రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డులకు నిధులు అందుతాయి.

కోట్ల రూపాయల మొత్తంలో ప్రభుత్వం నిధులను కేటాయిస్తున్నప్పటికీ.. కాలుష్య నియంత్రణలో మాత్రం ఆశించిన ఫలితాలు రావటం లేవు. మేనేజింగ్ ది నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ (ఎన్‌సీఏపీ) కింద 2019లో దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 131 నగరాల్లో గాలి నాణ్యతను మెరుగుపర్చటానికి నిర్ణయించారు. కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ (ఎంఓఈఎఫ్‌సీసీ) వెల్లడించిన సమాచారం ప్రకారం.. 2022-23లో కేవలం 9 నగరాల్లో మాత్రం గాలి నాణ్యతలో మెరుగుదల కనిపించింది. దాదాపు నాలుగేండ్ల పాటు పథకం నడిచినా.. ఆ 9 నగరాల్లో కూడా నాణ్యత అనేది ఎంత మొత్తంలో జరిగిందన్నది కేంద్రం వెల్లడించలేకపోవటం గమనార్హం. అలాగే, 41 నగరాల్లో గాలి నాణ్యత క్షీణించటం లేదా స్తబ్దుగా ఉన్నది.

కేంద్రం వైఫల్యంపై పర్యావరణ, శాస్త్రవేత్తలు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. మోడీ సర్కారుకు దేశంలో పర్యావరణ పరిరక్షణపై శ్రద్ధ కరువైందనీ, అందుకే కోట్ల రూపాయలను వెచ్చించినా.. కాలుష్య రక్కసిని దేశంలో నియంత్రించలేకపోతున్నదని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పరిస్థితి తీవ్రత దృష్ట్యా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని, కాలుష్యంపై కఠినంగా వ్యవహరించాలని వారు సూచిస్తున్నారు.

## ఇషా ఫౌండేషన్‌కు 150 మంది పోలీసులు

- మద్రాస్ హైకోర్టు ఆదేశాల మేరకు కదిలిన అధికారులు

**చెన్నై :** మద్రాస్ హైకోర్టు ఆదేశాల మేరకు పోలీసు అధికారులు సద్గురుకు చెందిన ఇషా ఫౌండేషన్‌కు వెళ్లారు. కోయంబత్తూర్ అడిషనల్ ఎస్పీ ర్యాంకు అధికారి నేతృత్వంలో దాదాపు 150 మందితో కూడిన పోలీసు సిబ్బంది.. విచారణ నిర్వహించటం కోసం తొండముతూర్‌లో గల ఇషా ఫౌండేషన్ ఆశ్రమంలోకి ప్రవేశించింది. ఫౌండేషన్‌కు వ్యతిరేకంగా నమోదైన్ని అన్ని క్రిమినల్ కేసులపై మద్రాసు హైకోర్టు ఒక నివేదికను కోరిన తర్వాతి రోజు ఇది చోటు చేసుకున్నది. ఈ పోలీసు ఆపరేషన్‌లో ముగ్గురు డీఎస్పీలు పాల్గొన్నారు. ఫౌండేషన్‌లో ఉండేవారు, గదుల వెరిఫికేషన్‌పై దృష్టి సారించామని సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. పోలీసులు రావటంపై ఇషా యోగా సెంటర్ స్పందించింది. "కోర్టు ఆదేశాల మేరకు, సాధారణ విచారణ కోసం పోలీసులు ఇషా యోగా సెంటర్‌కు వచ్చారు. వారు నివాసితులు, వాలంటీర్లను విచారిస్తున్నారు. జీవనశైలిను అర్థం చేసుకుంటున్నారు. వారు ఇక్కడ ఎలా వచ్చి, ఉంటున్నారు అన్నదానిని తెలుసుకుంటున్నారు" అని వివరించింది.

కోయంబత్తూర్‌లోని ఫౌండేషన్‌లో తన ఇద్దరు కుమార్తెలు బందీగా ఉన్నారని ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. కామరాజ్ దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని కోయంబత్తూరు రూరల్ పోలీసులను కోర్టు ఆదేశించింది. ఈ సంస్థ వ్యక్తులను బ్రెయిన్‌వాష్ చేసి, వారిని సన్యాసులుగా మారుస్తున్నదని, వారి కుటుంబాలతో సంబంధాలను పరిమితం చేస్తున్నదని కామరాజ్ ఆరోపించారు. దీంతో, ఇషా ఫౌండేషన్‌కు వచ్చి పోలీసులు దర్యాప్తు జరిపారు.

## మైనార్టీలపై విషం గక్కిన మోడీ

- మత విద్వేషాలు రాజేసే యత్నం

**హజారీబాగ్ (జార్ఖండ్) :** బాధ్యతాయుత స్థానంలో ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ అన్ని హద్దులు ఉల్లంఘించి మైనార్టీలపై విషం గక్కారు. జార్ఖండ్‌లో హిందువులు, ఆదివాసీల జనాభా తగ్గిపోతుందని ఆయన నిరాధారమైన ఆరోపణలు చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జార్ఖండ్‌లో మత విద్వేషాలను రాజేసేందుకు ఆయన బాహాటంగా యత్నించారు. జార్ఖండ్ ప్రజల గుర్తింపు, సంస్కృతి, వారసత్వాలను పణంగా పెట్టి చొరబాటుదారులకు మద్దతునివ్వడం ద్వారా జెఎంఎం నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం ప్రమాదకరమైన ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడుతోందని ఎదురు దాడి చేయడం మోడీ తెంపరితనానికి మరో నిదర్శనం. అరిగిపోయిన రికార్డులా మన భుక్తిని, భూమిని, కుమార్తెలను కాపాడుకోవాలంటే అటువంటి శక్తులను బయటకు పారదోలాలని అన్నారు. వీటిని పరిరక్షించుకోవడంతో పాటు అవినీతిపై పోరు సల్పేందుకు జార్ఖండ్‌లో పరివర్తన తీసుకురావాల్సి వుందన్నారు. చొరబాటుదారులకు ఆశ్రయం కల్పిస్తూ ప్రజల సంస్కృతీ సాంప్రదాయాలను దెబ్బతీసేలా ప్రభుత్వం ప్రమాదకరమైన ఆట ఆడుతోందని విమర్శించారు. బిజెపి పరివర్తన యాత్ర ముగింపు సందర్భంగా ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలోని 81 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 5400 కిలోమీటర్లు పొడవునా యాత్ర కొనసాగింది. రెండు వారాల వ్యవధిలో మోడీ రెండోసారి ఈ రాష్ట్రంలో పర్యటించారు. ఈ యాత్ర సందర్భంగా ప్రధాని ప్రత్యేక వాహనంలో ముందుకు సాగుతూ గిరిజనులతో మాట్లాడారు. సెప్టెంబరు 20న కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ యాత్రను ప్రారంభించారు.

## ఇరాన్‌కు అనవసర ప్రయాణాలొద్దు : కేంద్రం

**న్యూఢిల్లీ :** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య భీకర దాడులతో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. ఈ నేపథ్యంలో బుధవారం కేంద్ర ప్రభుత్వం ఓ ప్రకటన చేసింది. ఇరాన్‌కు అనవసర ప్రయాణాలు మానుకోవాలని సూచించింది. 'దాడుల ప్రాంతాల్లోని భద్రతా పరిస్థితులను మేము నిశితంగా పరిశీలిస్తున్నాం. భారత పౌరులు ఇరాన్‌కు అనవసరమైన ప్రయాణాలకు దూరంగా ఉండాలి. ప్రస్తుతం ఇరాన్‌లో నివసిస్తున్నవారు అప్రమత్తంగా ఉండాలి. అవసరమైతే టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులు జరపాలి' అని కేంద్రం పేర్కొంది. కాగా ఢిల్లీలోని ఇజ్రాయిల్ దౌత్య కార్యాలయం వద్ద భారీ భద్రతను భారీ స్థాయిలో పెంచారు.

# అమెరికాలో పోర్ట్ కార్మికుల సమ్మె

- 36ఓడరేవుల్లో స్తంభించిన కార్యకలాపాలు

**వాషింగ్టన్ :** మరో ఐదు వారాల్లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో వేలాదిమంది అమెరికా పోర్ట్ కార్మికులు సమ్మెకు దిగారు. దేశవ్యాప్తంగా డజన్ల సంఖ్యలో ఓడరేవుల్లోని 45వేల మంది కార్మికులు బుధవారం తమ విధులను బహిష్కరించారు. టెక్సాస్ నుండి మైనే వరకు తూర్పు, గల్ఫ్ తీర ప్రాంతాల్లోని 36 ఓడరేవుల్లో కార్యకలాపాలు నిలిచిపోయాయి. సముద్ర జలాల ద్వారా జరిగే దిగుమతుల్లో సగానికన్నా ఎక్కువే ఈ ఓడరేవుల్లో జరుగుతాయి. మంగళవారం నాడు అంతర్జాతీయ లాంగ్‌షోర్‌మన్స్ అసోసియేషన్ (ఐఎల్ఎ) ఈ మేరకునిర్ణయం తీసుకుంది. దీనివల్ల నవంబరు 5న ఎన్నికల్లోగా ఆర్థికపరమైన ఆందోళనలు తలెత్తడానికి అవకాశాలు కనిపిస్తున్నాయి.

దీనివల్ల వెంటనే ప్రజలకు ఎలాంటి మార్పులు కనిపించకపోవచ్చు కానీ సుదీర్ఘంగా సాగే సమ్మె వల్ల సరఫరా గొలుసు దెబ్బతింటుంది. ఫలితంగా వినియోగదారులకు అవసరమైన వస్తువుల కొరత ఏర్పడవచ్చు, అలాగే ధరలు కూడా పెరగడానికి అవకాశాలు కనిపిస్తున్నాయి. సముద్ర ఉత్పత్తులు, అరటిపళ్ళు నుండి దుస్తులు, ఎలక్ట్రానిక్స్, కార్లు, ఔషధాల వరకు పలు రకాల వస్తువుల రవాణా ప్రమాదంలో పడుతుంది.

గత ఆరేళ్ళలో 77శాతం మేర వేతనాలు పెంచాలని పోర్టు కార్మికుల యూనియన్ డిమాండ్ చేస్తోంది. అలాగే ఓడరేవుల యాంత్రీకరణ ప్రాజెక్టులను తక్షణమే నిలిపివేయాలని కార్మికులు డిమాండ్‌చేస్తున్నారు. ఈ డిమాండ్లు నెరవేరకపోతే కార్మికులు సమ్మె చేస్తారని, దానివల్ల ఆర్థిక వ్యవస్థ సంక్షోభానికి గురవుతుందని ఐఎల్ఎ అధ్యక్షుడు హెరాల్డ్ డాగెట్ హెచ్చరిస్తున్నారు. 'కార్లు రావు, ఆహార పదార్థాలు రావు, దుస్తులు రావు, మా ఉద్యోగాలపై ఎంత మంది ఆధారపడ్డారో మీకు తెలుస్తోందా? సగానికి సగం ప్రపంచం ఆధారపడిందని ఆయన వ్యాఖ్యానించారు.

అమెరికా చరిత్రలో కార్మిక సంఘాల అనుకూల నేతగా పేరుమోసిన అధ్యక్షుడు జో బైడెన్ ఈ కార్మికుల డిమాండ్లకు మద్దతిచ్చారు. వారిని తిరిగి వెనక్కి వచ్చి విధుల్లో చేరాలని ఆదేశించేందుకు 1947నాటి చట్టంలో వున్న అధికారాలను ఉపయోగించుకోవాల్సిందిగా వచ్చిన విజ్ఞప్తులను ఆయన తోసిపుచ్చారు. ఇదంతా కూడా ఇప్పుడు ఉపాధ్యక్షురాలు, అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కమలా హారిస్‌కు ముప్పు కలిగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆర్థికపరమైన అంశాలపై ఇప్పటికే ఆమె ఓటర్ల నమ్మకాన్ని పొందిన తరుణంలో ఇది చోటు చేసుకుంది.

అధిక ధరలకు బైడెన్ కారణమని అమెరికన్లు నమ్ముతున్నారు. ఆ అభిప్రాయం నెమ్మదిగా మార్పు సంతరించుకుంటూ నెమ్మదిగా కమలా హారిస్‌పై నమ్మకాన్ని పెట్టుకుంటున్న సమయంలో ఈ సమ్మె ఒక రకంగా కమలా హారిస్‌కు ఎదురు దెబ్బగానే కనిపిస్తోంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నెమ్మదిగా ధరలు పెరుగుతుండడం వల్ల డెమోక్రాట్ పార్టీ అవకాశాలు కూడా దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తమవుతోంది.

## త్వరలో జి -7 నేతల భేటీ

**రోమ్ :** హమాస్, హిజ్బుల్లా, హౌతీల నేతలను దారుణంగా హత్య చేసిన ఇజ్రాయిల్‌కు ఇరాన్ నుంచి ప్రతిఘటన ఎదురుకావడంతో జి-7 కూటమిలో కలవరం మొదలైంది. తాజా పరిణామాలపై చర్చించేందుకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాలని ఈ ధనిక దేశాల కూటమిలో భాగస్వామి అయిన ఇటలీ కోరింది. పచ్చి మితవాది, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని మాట్లాడుతూ, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తమకు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ఇజ్రాయిల్, లెబనాన్ సరిహద్దుల్లో శాంతి, భద్రతలను కాపాడేందుకు ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలోని బలగాలను రంగంలోకి దించాలని ఆమె కోరారు. లెబనాన్‌లో ఇజ్రాయిల్ మిలటరీ ఆపరేషన్‌కు తక్షణమే స్వస్తి పలకాలని ఈ కూటమికే చెందిన ఫ్రాన్స్ కోరింది. 1701వ నెంబర్ ఐరాస తీర్మానానికి అనుగుణంగా లెబనాన్ సార్వభౌమాధికారాన్ని, ప్రాదేశిక సమగ్రతను పునరుద్ధరించాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ కోరారు. త్వరలోనే లెబనాన్ ప్రజల కోసం ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## ఇజ్రాయిల్‌పై హౌతీల క్షిపణులు

**సానా :** ఇజ్రాయిల్‌పై ఇరాన్ క్షిపణి దాడికి దీటుగా బదులిస్తామని యెమెన్ హౌతీలు ప్రకటించారు. ఈ మేరకు బుధవారం హౌతి మిలటరీ ప్రతినిధి యాహ్యా సరియా వెల్లడించారు. పాలస్తీనా, లెబనాన్ జాతీయుల ప్రతిఘటనా చర్యలకు మద్దతుగా తమ బలగాలు ఇజ్రాయిల్‌లోని మిలటరీ ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు దిగినట్లు సరియా చెప్పారు. ఇజ్రాయిల్‌పై ఇరాన్ ప్రతీకార దాడులకు తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. అవసరమనుకుంటే ఇజ్రాయిల్‌పై సంయుక్త సైనిక చర్య చేపట్టడానికి కూడా తాము వెనుకాడమని చెప్పారు. హౌతి వ్యాఖ్యలపై ఇజ్రాయిల్ ఇంతవరకు స్పందించలేదు. ఎర్ర సముద్రంలో, ఆడెన్ గల్ఫ్ జలాల్లో గత నవంబరు నుండి ఇజ్రాయిల్‌తో ముడిపడిన నౌకలపై హౌతి రెబెల్స్ దాడులు చేస్తూనే వున్నారు.

## నూతన మద్యం విధానాన్ని సవరించండి

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ విచ్చలవిడిగా సిండికేట్ ద్వారా ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పడం వల్ల క్రైమ్ రేటు పెరిగే అవకాశం ఉందన్నారు. రైతు సంఘం నాయకులు వై.కేశవరావు మాట్లాడుతూ మద్యపానం నియంత్రించకపోతే మహిళలకు భద్రత ఉండదన్నారు. విద్యార్థుల మీద వేధింపులు ఎక్కువ అవుతున్నాయన్నారు. కుటుంబాలు ఆర్థికంగా క్షీణిస్తున్నాయన్నారు. మద్యాన్ని కట్టుదిట్టంగా నియంత్రణ చేయాలని సిఎంను కోరనున్నట్లు ఆయన వెల్లడించారు. సమతా పార్టీ నాయకులు కృష్ణారావు మాట్లాడుతూ మద్యం వల్ల పిల్లలు, మహిళలు , తర్వాత సమాజం పాడవుతుందన్నారు.

మద్యం మహమ్మారితో అనేక చోట్ల తల్లి పిల్లలతో సహా ఆత్మహత్య చేసుకుంటుందంటే సమాజం ఎటువైపు పోతోందనే ఆందోళన వ్యక్తం చేశారు. మద్యపాన నిషేదం వల్ల బీహార్‌లో ఆదాయం తగ్గలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి అక్కినేని వనజ, పిఓడబ్ల్యు నాయకులు పద్మ, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావమ్మ, ఐద్వా జిల్లా కార్యదర్శిశ్రీదేవి, ప్రజానాట్యమండలి నాయకులు, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు సుబ్బారావు, డివైఎఫ్ఐ నాయకులు రామన్న, ఎస్ఎఫ్ఐ నాయకులు అశోక్, ఎవైఎఫ్ఐ నాయకులు లంకా గోవిందరాజులు, సిపిఐ నగర సహాయ కార్యదర్శినక్కా వీరభద్రారావు, మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వరదలతో కరువు వెనక్కి!

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమగోదావరి 2, ఏలూరు 2, కృష్ణా 3, ఎన్‌టిఆర్ 1, గుంటూరు 3, బాపట్ల 5, పల్నాడు 5, ప్రకాశం 16, నెల్లూరు 19, కర్నూలు 13, నంద్యాల 5, అనంతపురం 24, శ్రీసత్యసాయి 17, కడప 26, అన్నమయ్య 23, చిత్తూరు 14, తిరుపతి 5 మండలాల్లో తీవ్ర డ్రైస్పెల్ నెలకొంది.

**కుప్పం, పులివెందుల కూడా..**

జూన్ 1 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో సగటు వర్షపాతం 597.7 మిల్లీమీటర్లు కాగా 684.7 మిమీ కురిసింది. నార్మల్ కంటే 14.6 శాతం ఎక్కువ. ఒక్క సెప్టెంబర్ మాసంలోనే 170 మిమీ కురిసింది. ఇదిలా ఉండగా ప్రస్తుతం రాష్ట్రంలో 63 వర్షాభావ మండలాలున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న చిత్తూరు జిల్లా కుప్పం నియోజకర్గంలో కుప్పం, శాంతిపురం, గుడుపల్లె మండలాలు వర్షాభావంతో మగ్గుతున్నాయి. ప్రతిపక్ష నేత, మాజీ సిఎం ప్రాతినిధ్యం వహిస్తున్న కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం పరిధిలోని లింగాల, తొండూరు, వేంపల్లె మండలాల్లో తీవ్ర వర్షాభావం తిష్ట వేసింది. భారీ వర్షాలు, వరద ఉన్నా కూడా వర్షాభావ మండలాలున్నాయంటే కరువు, వర్షాలు కవలపిల్లల్లా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో తమ ప్రభావం చూపిస్తున్నాయి. ఖరీఫ్ సాధారణ సాగులో 12 లక్షల ఎకరాల్లో సేద్యం జరగలేదు. డ్రైస్పెల్స్ వలన జులై, ఆగస్టులో లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి. అనంతరం వచ్చిన వర్షాలు, వరదలకు లక్షల ఎకరాల్లో పంటలు కొట్టుకుపోయాయి. వరదలను, సాంకేతికంగా వర్షపు గణాంకాలను చూపించి కరువును మాయం చేయడం ఇటీవలికాలంలో ప్రభుత్వాలు నేర్చాయి. గత ఏడాది ఖరీఫ్‌లో 300 మండలాలకు పైన కరువుంటే చివరి నిమిషంలో అప్పటి వైసిపి సర్కారు కేవలం 103 మండలాలకు కరువును పరిమితం చేసింది. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న టిడిపి విమర్శించింది. ఇప్పుడు కూటమి సర్కారు ఏం చేస్తుందనే దానిపై రైతులు, కౌలుదార్లలో, వ్యవసాయ కార్మికుల్లో ఉత్కంఠ నెలకొంది.

## మహాత్ముడికి రాష్ట్రపతి, ప్రధాని నివాళి

**న్యూఢిల్లీ :** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆయనకు నివాళులర్పించారు. బుధవారం ఉదయం ఢిల్లీలోని గాంధీ స్మారకం రాజ్‌ఘాట్ వద్దకు వెళ్లి మహాత్ముడికి అంజలి ఘటించారు. అంతకుముందు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రధాని ఆయనకు నివాళులర్పించారు. 'సత్యం, సామరస్యం, సమానత్వం అనే సిద్ధాంతాలతోనే బాపూజీ జీవితం గడిచింది. ఆయన ఆదర్శాలు దేశ ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయి' అని గాంధీజీని గుర్తుచేసుకున్నారు. ఆయనతోపాటు పలువురు ప్రముఖులు రాజ్‌ఘాట్ వద్ద జాతిపితకు నివాళులర్పించారు. ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా, ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ తదితరులు మహాత్ముడి సేవలను స్మరించుకున్నారు.

## 500కిలోల కొకైన్ స్వాధీనం

- దేశ రాజధానిలో డ్రగ్ రాకెట్‌ను ఛేదించిన పోలీసులు

**న్యూఢిల్లీ :** దేశ రాజధానిలో అతిపెద్ద మాదకద్రవ్యాల ముఠాను ఢిల్లీ పోలీసులు ఛేదించారు. రూ.2వేల కోట్ల విలువ చేసే 500కిలోలకు పైగా కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి నలుగురిని అరెస్టు చేశారు. దక్షిణ ఢిల్లీలో జరిపిన దాడుల్లో ఇది బయటపడిందని, దీని వెనుకక అంతర్జాతీయ మాదకద్రవ్యాల అక్రమ రవాణా ముఠా వుందని పోలీసులు తెలిపారు. ఆదివారం ఢిల్లీలోని తిలక్‌నగర్ ఏరియాలో ఇద్దరు ఆఫ్ఘన్ జాతీయులను అరెస్టు చేసి వారి నుండి 400గ్రాముల హెరాయిన్, 160గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆ వెంటనే తాజా రాకెట్ బయటపడింది. ఆదివారం నాడే ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఒక ప్రయాణికుడి నుండి రూ.24కోట్ల విలువ చేసే 1660గ్రాముల కొకైన్‌ను ఢిల్లీ కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆ ప్రయాణికుడు లైబేరియా జాతీయుడు. దుబాయ్ నుండి ఢిల్లీకి వచ్చాడు. ఎన్‌డిపిఎస్ చట్టం, 1985 కింద ఆ వ్యక్తిని అరెస్టు చేశారు. తదుపరి దర్యాప్తు కొనసాగుతోందన్నారు.

## ప్రశాంత్ కిశోర్ పార్టీకి ఎన్నికల సంఘం గుర్తింపు

**పాట్నా :** ఎన్నికల మాజీ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ రెండేళ్ల క్రింత ప్రారంభించిన 'జన్ సురాజ్ పార్టీ'కి ఎన్నికల సంఘం నుంచి గుర్తింపు లభించింది. బుధవారం ఇక్కడ జరిగిన ఒక కార్యాక్రమంలో ప్రశాంత్ కిశోర్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఎన్నికల సంఘం గుర్తింపు లభించడంతో తన రాజకీయ పార్టీని ఆయన అధికారికంగా ప్రారంభించారు. 'ఈ పార్టీ రెండేళ్లుగా క్రియాశీలంగా ఉంది. ఎన్నికల సంఘం నుంచి ఆమోదం పొందింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతుంది' అని ఆయన అన్నారు. అయితే తమ పార్టీకి నాయకత్వం మాత్రం తన చేతుల్లో లేదని, రెండేళ్లుగా పార్టీ కోసం శ్రమించిన వారే నాయకత్వంపై నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. మూడు దశాబ్దాలుగా బీహార్ ప్రజలు ఆర్‌జెడి లేదా జెడియు లేదా బిజెపికి మాత్రమే ఓటు వేస్తున్నారని, ఇప్పుడు ఆ సంప్రదాయానికి తెరపడాలని ఆయన కోరారు. అయితే బిజెపికి నమ్మినబంటుగా ఆ పార్టీ కనుసన్నల్లోనే ఆయన పని చేస్తున్నారని, బీహార్‌లో నితీష్ పాలన అప్రతిష్టపాలైన నేపథ్యంలో కొత్త ఎత్తుగడగానే ప్రశాంత్ కిశోర్‌ను బిజెపికి తెరపైకి తీసుకొస్తోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## మెక్సికో తొలి మహిళా అధ్యక్షురాలిగా షాన్‌బామ్ ప్రమాణ స్వీకారం

**మెక్సికో సిటీ :** మెక్సికో తొలి మహిళా అధ్యక్షురాలిగా మంగళవారం క్లాడియా షాన్‌బామ్ ప్రమాణ స్వీకారం చేశారు. మహిళల హక్కులను పరిరక్షిస్తానని ఆమె ప్రతిన వానారు. లాటిన్ అమెరికాలో రెండో స్థానంలో వున్న మెక్సికో ఆర్థిక వ్యవస్థను అంతర్జాతీయ పెట్టుబడులకు సురక్షితమైన లక్ష్యంగా కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. శాస్త్రవేత్త, మెక్సికో నగర మాజీ మేయర్ అయిన షాన్‌బామ్ ఆరేళ్ళ పాటు ఈ పదవిలో కొనసాగుతారు. పరివర్తనకు ఇదే మంచి తరుణం అని ఆమె భావోద్వేగంతో వ్యాఖ్యానించారు. 'నేనొక తల్లిని, అమ్మమ్మను, శాస్త్రవేత్తను, విశ్వాసాలు కలిగిన మహిళను, ఈనాటి నుండి మెక్సికన్ల అభీష్టం మేరకు అధ్యక్షురాలిని."అని ఆమె పేర్కొన్నారు. మాజీ అధ్యక్షుడు లోపెజ్ ఒబ్రాడర్ తీసుకొచ్చిన జ్యుడీషియల్ సంస్కరణలను తాను మరింత ముందుకు తీసుకెళ్తానని షాన్‌బామ్ చెప్పారు

పాట్నాలో జరిగిన ఏచూరి సంతాపసభలో ప్రసంగిస్తున్న అశోక్ ధావలే

## బీహార్‌లో ఏచూరి సంతాప సభ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బీహార్‌లోని పాట్నాలో సీతారాం ఏచూరి సంతాప సభ జరిగింది. దీనికి బీహార్ నలుమూలల నుండి వేలాది మంది హాజరయ్యారు. దీంతో సభా ప్రాంగణం కిటకిటలాడింది. ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి, కేంద్ర కమిటీ సభ్యులు లాలన్ చౌదరి అధ్యక్షతన సభ జరిగింది. సంతాప తీర్మానాన్ని కేంద్ర కమిటీ సభ్యుడు అవధేష్ కుమార్ చదివి వినిపించారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, ఎమ్మెల్యే అజయ్ కుమార్ ఆధ్వర్యాన సభ నిర్వహించారు. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఎఐకెఎస్ అధ్యక్షులు అశోక్ ధావలే, సిపిఐఎంఎల్ పొలిట్‌బ్యూరో సభ్యుడు, లోక్‌సభ ఎంపి రాజారాం సింగ్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామ్ నరేష్ పాండే, ఆర్‌జెడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్భయ్ అంబేద్కర్, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర అధ్యక్షులు ఎ మహతో సభలో ప్రసంగించారు. వక్తలందరూ సీతారాం ఏచూరి జీవితానికి, కృషికి ఘనంగా నివాళులర్పించారు. ఆయన వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సిపిఐఎంఎల్ నేత కెడి యాదవ్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో ప్రసంగిస్తున్న చల్లా శ్రీనివాసులు

## కొత్తగా 600 శాఖలు తెరుస్తాం

- ఎస్‌బిఐ ఛైర్మన్ వెల్లడి

**న్యూఢిల్లీ :** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 600 శాఖలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి తెలిపారు.

అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలు, పెద్ద నివాస టౌన్‌షిప్పుల్లో వీటిని ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. ప్రస్తుతం ఎస్‌బిఐకి 22,542 శాఖలు, 65వేల ఎటిఎం కేంద్రాలు, 85వేల బిజినెస్ కరస్పాండెంట్లు ఉన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 137 శాఖలను తెరిచింది. గ్రామీణ ప్రాంతాల్లో 50 శాఖలను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం 50 కోట్ల మంది వినియోగదారులకు సేవలందిస్తున్నామని శ్రీనివాసులు శెట్టి తెలిపారు. ప్రతి భారతీయుడికి, కుటుంబానికి చేరువ కావాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. వాటాదారుల దృష్టిలోనే కాకుండా ఎస్‌బిఐతో అనుబంధం కలిగిన వారందరిలోనూ అత్యంత విలువైన బ్యాంక్‌గా తీర్చిదిద్దాలని నిర్దేశించుకున్నామన్నారు.

డిపాజిట్ల సేకరణకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలను చేపట్టనున్నామన్నారు. డిపాజిట్లను ఆకర్షించేందుకు రికరింగ్ డిపాజిట్, సిప్ కాంబోలో వినూత్న ఉత్పత్తులను ఆవిష్కరించనున్నట్లు వెల్లడించారు. తమకున్న విస్తృతమైన నెట్‌వర్క్‌తో పెద్ద ఎత్తున డిపాజిట్లను సేకరించనున్నామన్నారు. ఆర్థిక వ్యవస్థ వేగంగా పెరగడంతో పాటుగా వినియోగదారులు సైతం ఆర్థిక అంశాలపై అవగాహన పెరిగిందన్నారు.

## కార్మిక విజయం

(మొదటి పేజీ తరువాయి)

ఉద్దేశించి విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు జె.అయోధ్యరామ్ మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌ను నిర్వీర్యం చేయడానికి యాజమాన్యం ప్రయత్నిస్తోందని, అందులో భాగంగానే 4 వేల మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించడానికి పూనుకుందని తెలిపారు.

**షర్మిల సంఘీభావం**

కార్మికుల ఆందోళన విషయం తెలిసి పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల అక్కడకు చేరుకుని వారికి సంఘీభావం తెలిపారు. ఆమె కూడా రోడ్డుపై బైఠాయించి నినదించారు. 48 గంటల్లోపు రాష్ట్ర ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్‌లో పనిచేస్తున్న నాలుగు వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను విధుల్లోకి తీసుకునేలా చర్యలు చేపట్టకుంటే నిరాహార దీక్షకు దిగుతానని ప్రకటించారు. నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లు స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం ముందుకొచ్చి కార్మికులకు మద్దతు ఇవ్వాలన్నారు. పాలకుల నిర్వాకం వల్లే ప్లాంట్ నిర్వీర్యం అవుతోందని తెలిపారు.

**కొనసాగిన ఉక్కు దీక్షలు**

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని, సొంతగనులు కేటాయించాలని, ప్రైవేటీకరణ విధానాలు మానుకోకపోతే తెలుగోడి సత్తా చూపుతామని కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని అఖిలపక్ష కార్మిక సంఘాలు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి, మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కెఎస్.చలం హెచ్చరించారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాల జెఎసి చేపట్టిన దీక్షల్లో భాగంగా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద బుధవారమూ దీక్షలు కొనసాగాయి. వీటిని ప్రారంభిస్తూ వారు మాట్లాడారు. ఉత్తరాంధ్ర ప్రజారక్షణ కన్వీనర్ వివి.రమణమూర్తి నాయకత్వంలో విశాఖ నగరంలోని ఎల్ఐసి దరి అంబేద్కర్ విగ్రహం నుంచి గురజాడ జంక్షన్, ఆర్టీసీ కాంప్లెక్స్, ఆశీలు మెట్ట జంక్షన్ మీదుగా జివిఎంసి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.

## సర్దుబాటు ఛార్జీలు ఉపసంహరించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఛార్జీల విధానాన్ని రద్దు చేయాలని, సర్దుబాటు ఛార్జీల విధానాన్ని పూర్తిగా రద్దు చేయాల్సిన అవసరం ఉందని వివరించారు. ప్రతిపాదిత ఇంధన సర్దుబాటు అంశం ప్రస్తుత ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని, డిస్కాములు మంగళవారం నాడు వివరణ ఇచ్చాయని పేర్కొన్నారు.

పాత ప్రభుత్వ హయాంలోని అదనపు భారం విధించడానికి కూడా ఈ ప్రభుత్వం సిద్ధపడకూదని తెలిపారు. అలా చూసినా ఎఫ్‌పిపిసిఎ ప్రతిపాదనలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం వ్యవసాయ పంపుసెట్లకు అక్రమంగా బిగించిన స్మార్ట్‌మీటర్లు తొలగిస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేశారని, ఆ మేరకు వాటిని తొలగించాలని శ్రీనివాసరావు కోరారు.

## చెత్త పన్ను రద్దు

(మొదటి పేజీ తరువాయి)

చేస్తామన్నారు. 2025 నాటికి ప్రతి గ్రామంలో ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తామని, 2027 నాటికి ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షిత తాగు నీరు అందిస్తామని, 2029 నాటికి అవసరమైన చోట వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. మచిలీపట్నం-రేపల్లె రైల్వే లైన్‌కు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పి.నారాయణ, కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారథి, బందరు ఎంపి వల్లభనేని బాలశౌరి, ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్, కలెక్టర్ డికె.బాలాజీ, ఆర్‌టిసి చైర్మన్ కొనకళ్ల నారాయణ, పలువురు ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు పాల్గొన్నారు.

**ఆంధ్ర జాతీయ కళాశాలను స్వాధీనం చేసుకుంటాం**

ఆంధ్ర జాతీయ కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని అభివృద్ధి చేయనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఆ కళాశాలను పరిరక్షిస్తామని ప్రకటించారు. ఆ కళాశాలకు ఉన్న 300 ఎకరాలను ప్రభుత్వం ఏ విధంగా సద్వినియోగించుకోవాలో పరిశీలిస్తామన్నారు. ఆంధ్ర జాతీయ కళాశాలను, దాని అనుబంధ సంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరుతూ ముఖ్యమంత్రికి ఆంధ్ర జాతీయ విద్యా పరిషత్ పరిరక్షణ సమితి తొలుత వినతిపత్రం ఇచ్చింది.

## మీకోసం

ఒక చిన్న పాత్రలో నీళ్లు పోసి అందులో నారింజ తొక్కలు వేసి అయిదు నిమిషాలు మరిగించాలి. వేడి చల్లారక ఆ తొక్కలతో శరీరంపై రాసుకుంటే చర్మం నిగనిగలాడుతుంది.

## జీవన సౌరభం

నేర్చుకోవడం ఎప్పుడైతే ఆపేస్తామో..
అప్పుడే మన ఎదుగుదల ఆగిపోయినట్లు..!

# మంత్రి తెలివి



ఓ గ్రామంలో శీనయ్య, శేషయ్య ఉన్నారు. శీనయ్య చిల్లర వర్తకుడు. శేషయ్య వడ్డీ వ్యాపారి. చాలా మొండివాడు. ఒకసారి శీనయ్యకు డబ్బు అవసరం అయ్యి శేషయ్య దగ్గర వెయ్యి వరహాలు అప్పు తీసుకున్నాడు. ఆ తరువాత ఏడాది వ్యాపారం బాగా జరిగి వడ్డీతో సహా అప్పు తీర్చేశాడు. అయితే శేషయ్యకు డబ్బు దాహం ఎక్కువైంది. వ్యాపారంలో బాగా లాభాలు వచ్చిన శీనయ్య దగ్గర ఎలాగైనా ఇంకా ఎక్కువ డబ్బులు రాబట్టాలని అనుకున్నాడు. తనకు శీనయ్య ఇంకా బకాయి ఉన్నాడని పెద్ద మనుషుల దగ్గర పెట్టాడు. ఆ ఊరి పెద్ద వద్ద శీనయ్య 'తాను శేషయ్య దగ్గర తీసుకున్న అప్పు ఇచ్చేశాను' అని చెప్పాడు. అయినా శేషయ్య ఊరుకోలేదు. ఈసారి రాజు గారి వద్దకు తమ వ్యవహారాన్ని తీసుకువెళ్లాడు.

రాజుగారి సభలో 'శీనయ్య తన వద్ద పదివేల వరహాలు అప్పు తీసుకున్నాడని, ఆ బాకీ ఇంకా తీర్చలేద'ని శేషయ్య ఫిర్యాదు చేశాడు. రాజుగారు వారి తగవుకు తీర్పు ఇమ్మని మంత్రిని ఆదేశించారు. వెంటనే మంత్రి, 'ఏమయ్యా శేషయ్యా! శీనయ్యకి అప్పు ఇచ్చేటప్పుడు అతని దగ్గర కుదువకి తీసుకున్న పదివేల వరహాల విలువైన ఆస్తిపత్రాలు నీ దగ్గరే ఉన్నాయంట గదా! మర్యాదగా వాటిని ఇవ్వు' అని గద్దించాడు. ఊహించని ఈ పరిణామానికి శేషయ్య అవాక్కయ్యాడు. వెయ్యి వరహాలతో పోయేదానికి పదిరెట్లు నష్టం వచ్చేలా వుందని భయపడి ఉన్న విషయం చెప్పేశాడు. 'మహాప్రభో నన్ను క్షమించండి. ఈ శీనయ్య నాకు ఏ పత్రాలు ఇవ్వలేదు. నేను ఇతనికి ఇచ్చింది కేవలం వెయ్యి వరహాలు మాత్రమే. వాటిని ఎప్పుడో తీర్చేశాడు కూడా. నేనే అత్యాశకి పోయి ఇక్కడికి దాకా తెచ్చుకున్నాను' అని లబోదిబో అన్నాడు. వెంటనే మంత్రి 'ప్రభువులు మన్నించాలి. ఈ శేషయ్య నోటి నుండి అసలు నిజం రాబట్టడానికే నేను ఈ పత్రాల గురించి అన్నాను. వాస్తవానికి శీనయ్య నాతో ఏ విషయం చెప్పలేదు' అన్నారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి, నిజం తేల్చిన మంత్రిని రాజు గారు అభినందించారు. శేషయ్యని మందలించి పంపారు.

– గొట్టాపు శ్రీనివాస రావు, సాలూరు.

## అవి ఏవీ?

పిల్లలూ, ఇక్కడ ఉన్న పడవల్లో రెండు ఒకే విధంగా ఉన్నాయి. అవి ఏంటో కనిపెట్టండి చూద్దాం!




జవాబు : 3-7

## నేను గీసిన బొమ్మ

ఎం, ధనుష్,
8వ తరగతి, తేజ హైస్కూల్,
ఈపురుపాలెం పోస్ట్,
చీరాల మండలం,
బాపట్ల.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

# ట్రాన్స్ టీచరమ్మ

పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది. చదువు చెప్పడం వరకే సరిపెట్టరు చాలామంది టీచర్లు. సమాజంలో జరిగే మంచి, చెడుల గురించి విశ్లేషించడం, ముఖ్యంగా సామాజిక న్యాయం గురించి చెప్పడం చాలా తక్కువ మంది టీచర్లే చెబుతారు. అలాంటి వారిలో ఒకరే మరఖా. తమిళనాడుకు చెందిన ఈ టీచరమ్మ తరగతి గదిలో అడుగు పెట్టడంతోనే అంటరానితనం నిర్మూలన నినాదంతో ప్రారంభిస్తారు. ఆ తరువాత 'కుల వివక్ష మాదిరే లింగ వివక్షపై కూడా పోరాడాలి' అని ప్రమాణం చేయిస్తారు. ఆమె అభిరుచికి తగ్గట్లుగానే ఆ క్లాసు రూం గోడలపై అంబేద్కర్, పెరియార్, కార్ల్‌మార్క్స్ చిత్రపటాలు అలంకరించి ఉంటాయి. ఇంతటి అభ్యుదయ భావాలున్న ఈ టీచరమ్మని ఒకప్పుడు పాఠాలు చెప్పడానికి పనికిరావని బయటికి పంపించేశారు. 'నువ్వు, స్త్రీవి కావు.. పురుషుడివి కావు.. ఇలాంటివాడివి పిల్లలకు ఏం నేర్పిస్తావు? ఎలా తయారుచేస్తావు' అని హేళన చేశారు. అయినా మరఖా నిరుత్సాహపడలేదు. టీచర్‌గా, రచయితగా, కళాకారిణిగా ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకొని ముందుకే వెళుతున్నారు.

కళారూప ప్రదర్శనలో..

31 ఏళ్ల మరఖా, పదో తరగతి చదివేటప్పటికి తనలో వస్తున్న మార్పులను గమనించింది. 'ఆ వయసులో నేను అబ్బాయిలాగా ఉండటానికి చాలా ప్రయత్నించాను. కానీ సాధ్యం కాలేదు. నాన్న ఇంట్లో నుండి పంపించేశాడు. అమ్మమ్మ దగ్గరే పెరిగాను. చాలా అవమానాలు, హేళనలు ఎదుర్కొన్నాను' అని తన చిన్నప్పటి చేదు అనుభవాలను పంచుకుంది.

పాఠశాల విద్య పూర్తిచేసిన మరఖా, డిగ్రీకి వచ్చేసరికి తమిళభాషపై మక్కువ పెంచుకుంది. ఆ అభిమానం తనలో దాగున్న కవయిత్రిని వెలుగులోకి తెచ్చింది. విద్యార్థిగా ఉన్నప్పుడే కవితలు రాసింది. రెండు పుస్తకాలు కూడా ముద్రించింది. ఇంత ప్రతిభ దాగున్నా, ఆమెపై వివక్ష తగ్గలేదు. చదువు పూర్తయ్యాక ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు బోధించేందుకు టీచర్‌గా తన కెరీర్ మొదలుపెట్టింది. అయితే లింగం ఆధారంగా ఆమెని ఉద్యోగం నుండి తొలగించారు. 'ఈ ఉద్వాసన నాలో పట్టుదలని పెంచింది. అప్పటికి నేను పురుషుడి వస్త్రధారణలోనే ఉండేదాన్ని. అయితే అప్పటి నుండే నాలో మార్పు రావాలని నిర్ణయం తీసుకున్నాను. ట్రాన్స్‌జెండర్‌గా మారాను. ఆ మార్పు నాలో ఏదో ఆత్మస్థైర్యాన్ని నింపింది. ఆ ధైర్యంతోనే మరో సంస్థలో ఉద్యోగం సాధించాను' అని చెబుతున్న మరఖా ప్రస్తుతం స్పెషల్ బిఇడి చదువుతోంది. ఎంతోమంది ట్రాన్స్‌జెండర్లు ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించినా, ఈ విద్యార్హత సాధిస్తున్న మొట్టమొదటి ట్రాన్స్ ఉమెన్ మరఖానే.

రచయిత్రిగా, టీచర్‌గా అందరికీ సుపరిచితురాలైన మరఖాలో మరో కోణం కూడా దాగుంది. తన ప్రయాణం, అనుభవాలపై స్వయంగా రాసిన 'ఉంగలిన్ మరఖా' నాటకాన్ని తానే దర్శకత్వం వహించి, నటించింది కూడా. 'ఈ అనుభవం నాకు చాలా ఉపయోగపడింది. విద్యార్థుల్లో ఉన్న కళలను వెలికితీయడంలో ఎంతగానో సహాయపడుతోంది. నా విద్యార్థులకు భాషపై పట్టు సాధించడమే కాక, కళారూపాల ప్రదర్శన ద్వారా, సామాజిక న్యాయం గురించి కూడా బోధిస్తాను. సమాజంలో కుల వివక్ష మాదిరే లింగ వివక్ష కూడా రూపుమాపాలని చైతన్య పరుస్తాను' అంటోంది.

ఈ ప్రతిభావంతురాలు, తన కమ్యూనిటీ వ్యక్తుల కోసం కూడా పాటుపడుతోంది. ఎల్‌జిబిటిక్యూ వ్యక్తులు రాసిన కథనాలు ప్రచురించేందుకు ఓ వేదిక ఉండాలన్న లక్ష్యంతో పబ్లిషింగ్ హౌస్‌ని ఏర్పాటుచేసింది. ఆ సాహిత్యం లభించే పుస్తకాల కోసం లైబ్రరీని కూడా ప్రారంభించింది. 'ఈ కమ్యూనిటీలో ఎక్కువ మంది విజేతలు ఉండాలి. అప్పుడే పిల్లలు మమ్మల్ని రోల్‌మోడల్‌గా తీసుకుంటారు. ఆ స్థాయి వరకు మేం ఎదగాలి. అదే నా లక్ష్యం' అంటోంది.

# డ్రైఫ్రూట్స్ నానబెట్టాలా!

ఆరోగ్యంపై శ్రద్ధ ఉన్న వాళ్లు తమ ఆహారంలో ఎండుఫలాలను తప్పక చేర్చుకుంటారు. వీటిల్లో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. వీటిని తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు సమకూరుతాయి. అయితే, కొన్ని డ్రైఫ్రూట్స్‌ను తినడానికి ముందు నీళ్లలో నానబెట్టడం మంచిది. ఇలా చేయడం వల్ల వాటిలో పోషక విలువ పెరుగుతుంది. తేలిగ్గా అరిగిపోతాయి. మరికొన్నిటినేమో నానబెట్టకుండానే తినేయాలి.

**ఎండుద్రాక్ష :** ఎండుద్రాక్షలను నీళ్లలో నానబెట్టి తింటే జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి ఎంతో మంచిది. నీళ్లలో నానబెట్టడం వల్ల ఎండుద్రాక్షలు మళ్లీ హైడ్రేట్ అవుతాయి. దీంతో తేలిగ్గా అరిగిపోతాయి. మలబద్ధకం నివారణలో సాయపడతాయి. పైగా నానబెట్టిన ఎండుద్రాక్షలో ట్యగ్లైసిమిక్ ఇండెక్స్ కూడా తక్కువగా ఉంటుంది. కాబట్టి, రక్తంలో చక్కెర స్థాయులు కొంచెం అదుపులో ఉంటాయి.

**బాదం :** ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు, అత్యవసర మైన విటమిన్లకు బాదం ప్రసిద్ధి. రాత్రిళ్లు బాదం పప్పును నీళ్లలో నానబెట్టి, ఉదయం పరగడుపునే తింటే మన శరీరంలో అరుగుదలకు దోహదపడే ఎంజైమ్‌లు చురుకుదనం పొందు తాయి. ఇంకా విటమిన్ ఇ, మెగ్నీషియంలాంటి పోషకాలు శరీరానికి అందే పరిమాణం పెరుగుతుంది. నీళ్లలో నానబెట్టడం వల్ల వాటిల్లో ఫైటిక్ ఆమ్లం మోతాదు తగ్గుతుంది. ఇది ఎక్కువగా ఉంటే మన శరీరం విటమిన్లను అరిగించుకునే సామర్థ్యం తగ్గుతుంది. కాబట్టి నానబెట్టిన బాదం తినాలి. ముఖ్యంగా జీర్ణ సమస్యలు ఉన్నవాళ్లు ఇలాచేస్తే మంచిది.

**వాల్‌నట్స్ :** వీటిలో ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, యాంటి ఆక్సిడెంట్లు, అత్యవసరమైన విటమిన్లు ఎక్కువగా ఉంటాయి. వాల్‌నట్స్‌ను నానబెడితే వాటిలో టానిన్ మోతాదు తగ్గుతుంది. టానిన్ అలానే ఉంటే వాల్‌నట్స్ చేదుగా ఉంటాయి. వాటిని అరిగించుకోవడం కష్టంగా ఉంటుంది. అందుకే వీటిని నానబెట్టడం వల్ల ఫైటిక్ ఆమ్లం తటస్థం కావడానికి దోహదపడుతుంది. మన శరీరానికి జింక్, ఐరన్, కాల్షియం లాంటి పోషకాలు అందే గుణం పెరుగుతుంది.

**పిస్తా :** వీటిని నానబెట్టకుండా తినడమే మంచిది. వీటిలో ఫైటిక్ ఆమ్లం తక్కువగా ఉంటుంది. పిస్తాలో ప్రొటీన్లు, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. నానబెడితే పిస్తా మెత్తగా అయిపోతాయి. దీంతో వాటి రుచి మారిపోతుంది. కాబట్టి, మామూలుగా తినడం మంచిది.

**కాజు :** ఇవి మృదువుగా ఉండి మామూలుగా తిన్నప్పటికీ తేలిగ్గానే అరిగిపోతాయి. వీటిలో కూడా ఫైటిక్ ఆమ్లం తక్కువగానే ఉంటుంది. కాబట్టి నానబెట్టడం వల్ల పోషకాల విలువ మీద పెద్దగా ప్రభావం ఏమీ పడదు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68